జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 197 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , భాద్రపద మాసము , దక్షిణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:07 AM , సూర్యాస్తమయం : 06:17 PM. దిన ఆనందాది యోగము : చత్ర యోగము, ఫలితము: స్త్రీ లాభము, మర్యాద మన్ననలు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

### ఎక్స్ వేదికగా ప్రకటించిన కేంద్ర సమాచార శాఖ

న్యూఢిల్లీ,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను అత్యంత ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు వరించింది. సినీ రంగానికి ఆయన చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఈ అవార్డును ప్రకటించింది. శనివారం కేంద్ర సమాచార, ప్రసారశాఖ ఈ విషయాన్ని

మిగతా1 2లో..

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

హైదరాబాద్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): భూ పంపిణీలో భాగంగా గత ప్రభుత్వాలు పేద చెంచు రైతులకు పంచిన భూములపై పట్టాలు మంజూరు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. రంగారెడ్డి జిల్లా కడ్తాల్ కు చెందిన చెంచు రైతులు శనివారం ప్రజా భవన్ భవన్‌లో మంత్రి సీతక్కను కలిసి తమ ఆవేదన

మిగతా 2లో..

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు




- హెచ్-1బి వీసాల రుసుము భారీగా పెంపు
- ఏటా లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ ఉత్తర్వులు
- వీసా కావాలన్నా.. రెన్యువల్ చేసుకోవాలన్నా చెల్లించాల్సిందే
- నేటినుంచే అమల్లోకి వీసా పెంపు నిబంధనలు
- ట్రంప్ నిర్ణయాన్ని సమర్థించిన అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్

వాషింగ్టన్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సిఉంటుంది. మిగతా 2లో..

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

### అయినా అధ్యయనం చేస్తున్నాం: విదేశాంగశాఖ

న్యూఢిల్లీ,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): హెచ్-1బీ వీసాకు సంబంధించి అమెరికా కొత్త నిబంధనలపై భారత్ స్పందించింది. ఇది ఇరు దేశాల్లో సంస్థలను ప్రభావితం చేయడంతోపాటు- ఎన్నో కుటుంబాలకు మిగతా 2లో..

## వీసా ధరలు విపరీతంగా పెంపు

- మోడీకి ట్రంప్ రిటర్న్ గిఫ్ట్
- కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ఎద్దేవా
- వీసా ధరల పెంపు మోడీదే పాపం
- కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్



న్యూఢిల్లీ,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): హెచ్ -1 బి వీసా దరఖాస్తుల వార్షిక రుసుము లక్ష డాలర్లకు విధించాలనే అమెరికా నిర్ణయాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా విమర్శించారు. ఇది మోడీ ఇటీవల జరుపుకున్న పుట్టినరోజు

మిగతా 12లో..

## ట్రంప్ వీసా పిడుగులతో టెక్ కంపెనీలు అప్రమత్తం

### ఉద్యోగులు అమెరికా వీడి వెళ్లరాదటూ ఆర్డర్లు

### విదేశాల్లో ఉంటు వెంటనే అమెరికా చేరుకోవాలని ఆదేశం

### మైక్రోసాఫ్ట్, మెటా, జెపి మోర్గాన్ వంటి సంస్థల హెచ్చరిక

వాషింగ్టన్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): హెచ్-1బీ వీసాదారుల వార్షిక రుసుము లక్ష డాలర్లు విధిస్తూ అధ్యక్షుడు ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేసిన నేపథ్యంలో టెక్ కంపెనీలు అప్రమత్తమయ్యాయి. నూతన నిబంధనల నేపథ్యంలో అమెరికా వెలుపల ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు సెప్టెంబరు 21లోపు తిరిగిరావాలని కోరుతూ మైక్రోసాఫ్ట్ తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు అంతర్గత ఈమెయిల్ పంపించినట్లు రాయిటర్స్ కథనం వెల్లడించింది. అమెరికాలోనే విధులు నిర్వర్తిస్తున్న మిగతా 2లో..

# విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు

### అదే మనకు అతిపెద్ద శత్రువు

#### విదేశాలపై ఎంతగా ఆధారపడితే అంతగా విఫలం అవుతాం

#### ట్రంప్ వీసా ఛార్జీలపై ప్రధాని మోడీ పరోక్ష హెచ్చరిక



గాంధీనగర్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): హెచ్ 1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు లక్ష డాలర్ల దరఖాస్తు రుసుము విధించటంపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ మేరకు శనివారం ట్రంప్ నిర్ణయంపై కీలక వ్యాఖ్యలు చేశారు. విదేశాలపై ఆధారపడటమే మిగతా 2లో..

## చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ

### కోర్టు భవనాలు, మౌలిక వసతులపై చర్చ

హైదరాబాద్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి):



తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయ మూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ- అయ్యారు. ఎసిఆర్ హెచ్‌ఆర్‌డిలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామ కృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభిన ద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మిగతా 2లో..

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

- తెలంగాణ పల్లెల్లో సందడేసందడి
- రేపటి నుంచి దసరా శరన్నవరాత్రులు

నిజామాబాద్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి): మానవుడి జీవితంతో ముడిపడి ఉన్న ప్రతి వస్తువును ఆరాధనగా చూసి ప్రేమించి పూజించడం మన వారసత్వానికి నిదర్శనం. అందుకే ఆకాశం,నీరు,గాలి, నిప్పు, భూమిలనుపంచభూతాలుగా పూజిస్తున్నాం. మనజీవన విధానం అంతా కూడా ప్రకృతితో మమేకమై ఉంది. ప్రకృతి ఆరాధన అన్నది భారతీయ మిగతా 2లో..






శ్రీ మణిద్వీప త్రిపుర మహాశక్తి పీఠం
దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు-2025

8885949495

Subscribe YouTube
Follow Instagram
@smtmpeetham

దసరా ఉత్సవముల సందర్భముగా ఈ క్రింద తెలిపిన తేదీలలో వివిధ అలంకారములలో భక్తులకు శ్రీ అమ్మవారి దర్శనం కల్పించబడును

| | | | |
|---|---|---|---|
| 22.09.2025 | సోమవారం | ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి | శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి |
| 23.09.2025 | మంగళవారం | ఆశ్వయుజ శుద్ధ విదియ | శ్రీ గాయత్రీ దేవి |
| 24.09.2025 | బుధవారం | ఆశ్వయుజ శుద్ధ తదియ | శ్రీ అన్నపూర్ణ దేవి |
| 25.09.2025 | గురువారం | ఆశ్వయుజ శుద్ధ చవితి | శ్రీ కాత్యాయని దేవి |
| 26.09.2025 | శుక్రవారం | ఆశ్వయుజ శుద్ధ చవితి | శ్రీ మహాలక్ష్మీ దేవి |
| 27.09.2025 | శనివారం | ఆశ్వయుజ శుద్ధ పంచమి | శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి |
| 28.09.2025 | ఆదివారం | ఆశ్వయుజ శుద్ధ షష్టి | శ్రీ మహా చండీ దేవి |
| 29.09.2025 | సోమవారం | ఆశ్వయుజ శుద్ధ సప్తమి | శ్రీ సరస్వతీ దేవి (మూల నక్షత్రం) |
| 30.09.2025 | మంగళవారం | ఆశ్వయుజ శుద్ధ అష్టమి | శ్రీ దుర్గా దేవి (దుర్గాష్టమి) |
| 01.10.2025 | బుధవారం | ఆశ్వయుజ శుద్ధ నవమి | శ్రీ మహిషాసురమర్ధినీ దేవి (మహర్నవమి) |
| 02.10.2025 | గురువారం | ఆశ్వయుజ శుద్ధ దశమి | శ్రీ రాజరాజేశ్వరీ దేవి (విజయదశమి) |

# సంపాదకీయం

## పిచ్చోడి చేతిలో రాయిలా.. ట్రంప్ నిర్ణయాలు !

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేతిలో అధికారం..పిచ్చోడి చేతిలో రాయిలా మారింది. ఎప్పుడు ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో అని అమెరికన్‌లే ఆందోళన చెందుతున్నారు. ఎందుకు ఓటేశామా..అని అమెరికన్ల తో పాటు ఎన్నారైలు కూడా నెత్తీనోరు బాదుకుంటున్నారు. ఎందుకటే ట్రంప్ ఎప్పుడు ఎలాంటి నిర్ణయం ప్రకటిస్తారో తెలియడం లేదు. ఇలాంటి నిర్ణయాలతో విదేశీయులతో పాటు, అమెరికన్లు కూడా తీవ్ర ప్రభావానికి లోనవుతున్నారు. ప్రధానంగా ఉద్యోగాలు కుంచించుకు పోతున్నాయి. ఉపాధి దక్కడం లేదు. విదేశీయులపై ఆంక్షల వల్ల, ట్రంప్ సుంకాల వల్ల అమెరికా ఆర్థిక పరిస్థితి దిగజారిపోతోంది. ఎప్పుడు మాంద్యం ముంచుకొస్తుందో అన్న భయం వెన్నాడుతోంది. తాజాగా హెచ్1 బి వీసాలపై ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై టె÷- కంపెనీలు సైతం ఆందోళనచెందుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా డోనాల్డ్ ట్రంప్ ఎన్నికైన నాటి నుంచి భారత్‌కు షాక్‌ల మీద షాక్‌లు తగులుతూనే ఉన్నాయి. ఇప్పటికే భారీ పన్నులతో భారత ఎగుమతులను దెబ్బకొట్టిన ట్రంప్.. తాజాగా అమెరికాలో ఉద్యోగం చేయాలనుకునే భారతీయులకు గట్టి షాకిచ్చారు. హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును భారీగా పెంచేశారు. హెచ్1బీ వీసా వార్షిక రుసుమును లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై శుక్రవారం సంతకం చేశారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయం భారత్, చైనాలపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఈ ఉత్తర్వు ప్రకారం ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకోవాలంటే ఇకపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలి. ఇది అమలు సాధ్యమా కాదా అన్నది ఓ నాలుగైదు రోజుల్లో తేలనుంది. అయితే ట్రంప్ టారిఫ్ యుద్ధం కారణంగా అమెరికాలో ఉద్యోగావకాశాలు కూడా సన్నగిల్లుతున్నాయి. అమెరికా కార్మిక శాఖ గణాంకాల ప్రకారం ... గత నెలలో వ్యవసాయేతర ఉద్యోగ నియామకాలు అంచనాల కంటే తగ్గి 22 వేలకు పరిమితమయ్యాయి. అదే సమయంలో నిరుద్యోగిత రేటు- 4.2 శాతం నుంచి 4.3 శాతానికి పెరిగింది. అంతేకాదు, మే, జూన్ నెలలకు విడుదల చేసిన ఉద్యోగ గణాంక అంచనాలను కూడా భారీగా తగ్గించింది. అమెరికా ఆర్థిక వ్యవస్థ ఒత్తిడిలో ఉందనడానికి ఇది సంకేతమని విశ్లేషకులు అంటున్నారు. ట్రంప్ సుంకాలు అమెరికన్ కార్పొరేట్ కంపెనీల లాభాలపైనా ప్రభావం చూపనున్నాయని, దాంతో కంపెనీలు వ్యయ నియం త్రణపై దృష్టి సారిస్తాయని, పర్యవసానంగా అక్కడి జాబ్ మార్కెట్ మరింత బలహీనపడే అవకాశాలు న్నాయని జాండీ వివరించారు. అమెరికాకు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందని ప్రముఖ ఆర్థిక రేటింగ్ కంపెనీ మూడీస్ చీఫ్ మార్క్ జాండీ హెచ్చరించారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న విధాన నిర్ణయాలే ఇందుకు కారణమని ఆరోపించారు. ఇటీవల ట్రంప్ పలు దేశాలపై టారిఫ్‌లు విధించిన విషయాన్ని ప్రస్తావించారు. టారిఫ్‌లు ఆయా దేశాలతో పాటు- అమెరికాపైనా ప్రభావం చూపిస్తాయని, దీనికితోడు ట్రంప్ అనుసరిస్తున్న వలస విధానం ఉద్యోగ నియామకాలను నెమ్మదించేలా చేసిందని చెప్పారు. ఫెడరల్ రిజర్వ్ విషయంలో ట్రంప్ నిర్ణయాల ప్రభావం వ్యాపార రంగంపై భారీగా ఉందని, పెట్టు-బడులు మందగించాయని వివరించారు. వీటన్నింటి ఫలితంగా అమెరికా ఆర్థికవృద్ధి నెమ్మదించడంతో పాటు- ద్రవ్యోల్బణం పెరుగుతోందని జాడీ ఆందోళన వ్యక్తం చేశారు. అయితే, ఆర్థిక మందగమనం లక్షణాలు ఇంకా బయటపడనప్పటికీ నిర్మాణ రంగంతోపాటు- ఉత్పాదక రంగంలో సూచనలు కనిపిస్తు న్నాయని అన్నారు. వివిధ దేశాలపై ట్రంప్ విధించిన టారిఫ్‌ల ప్రభావం అమెరికాలోని వినియోగదారుడిపై ఇంకా పూర్తిస్థాయిలో కనిపించడంలేదని జాడీ తెలిపారు. ఈ సందర్భంగా మదుపరులను జాడీ హెచ్చరిస్తూ ఆర్థిక మాంద్యంలో ఏ స్టాక్ కూడా సురక్షితం కాదని సూచించారు. యూఎస్ జీడీపీలో మూడోవంతు అంటే 33.33 శాతం ఇప్పటికే తిరోగమనంలోకి జారుకుందని జాండీ తెలిపారు. రాష్ట్రాలవారీగా చూస్తే, వ్యోమింగ్, మోంటానా, మిన్నెసోటా, మిస్సిస్సిప్పీ, కాన్సాస్, మసాచుసెట్స్‌కు ఆర్థిక మాంద్యం ముప్పు పొంచి ఉందన్నారు. ట్రంప్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రభుత్వ ఉద్యోగాలకు భారీగా కోతపెట్టడంతో వాషింగ్టన్ డీసీ కూడా ఆర్థిక ఇబ్బందులెదుర్కొంటోందని అన్నారు. 2008లో అమెరికా ఆర్థిక సంక్షోభాన్ని ముందే అంచనావేసిన ఆర్థికవేత్తల్లో జాండీ ఒకరు. ఆ సంక్షోభం అమెరికాతో పాటు మొత్తం ప్రపంచాన్ని కుదిపేసిన సంగతి విదితమే. అమెరికాలో ధరలు, ముఖ్యంగా నిత్యావసరాల రేట్లు- మళ్లీ పెరుగుతున్నా యని.. త్వరలోనే అందుకోలేని స్థాయికి ధరలు ఎగబాకవచ్చని జాండీ అన్నారు. తాజా ద్రవ్యోల్బణ గణాంకాలు కూడా ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నా యన్నారు. ధరాభారం కారణంగా అమెరికన్ల కొనుగోలు శక్తి కూడా తగ్గిందని, వినియోగదారుల వ్యయ వృద్ధి 2008-09 ఆర్థిక సంక్షోభ కాలం నాటి కనిష్ఠ స్థాయికి జారుకుందన్నారు. ఈ జూలై లో అమెరికాలో వినియోగదారు ధరల ఆధారిత ద్రవ్యోల్బణం మరో 0.2 శాతం పెరిగి 2.7 శాతానికి చేరుకుంది. వచ్చే ఏడాదికాలంలో సూచీ 4 శాతానికి ఎగబాకవచ్చని జాండీ అంచనా వేశారు. తత్ఫలితంగా అమెరికన్ల కొనుగోలు శక్తి మరింత తగ్గిపోవచ్చని జాండీ వివరించారు. వరుసగా రెండు త్రైమాసికాల పాటు జీడీపీ వృద్ధి రేటు క్షీణిస్తే ఆ దేశం ఆర్థిక మాంద్యంలోకి జారుకున్నట్లు గా పరిగణిస్తారు. ట్రంప్ సుంకాల యుద్ధం ఫలితంగా ... ఈ ఏడాది తొలి త్రైమాసికం జనవరి-మార్చి లో అమెరికా జీడీపీ 0.50 శాతం క్షీణించగా.. రెండో త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో మాత్రం 3.3 శాతం వృద్ధిని నమోదు చేయగలిగింది. ప్రస్తుతం అమెరికా పరిస్థితి చావుతప్పి కన్ను లొట్టబోయినట్లుగా ఉంది. పెరుగు తున్న ధరలు, సుంకాలతో పెరిగిన వాణిజ్య అనిశ్చితి, తగ్గుతున్న కొనుగోళ్లు మున్ముందు త్రైమాసికాల్లో ఆ దేశ జీడీపీని మాంద్యంలోకి నెట్టవచ్చునని తెలుస్తుంది. తాజా నిర్ణయాలు మరింత సంక్షోభానికి కారణం అవుతాయని అంటున్నారు. విదేశ నిపుణులు ముఖ్యంగా భారతీయులు వెళితే అమెరికాలో పనిచేసే వారు కరువవుతారని ఆందోళన చెందుతున్నారు. అయితే ట్రంప్ నిర్ణయాలను అక్కడి చట్టాలు అడ్డుకుంటాయా లేదా అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

## ట్రంప్ వీసా పిడుగులతో టెక్ కంపెనీలు అప్రమత్తం

మొదటిపేజీ తరువాయి..

ఉద్యోగులు మంచి భవిష్యత్తు కోసం కొంతకాలం పాటు- అక్కడే పనిని కొనసాగించాలని సంస్థ సూచించినట్లు సమాచారం. హెచ్-1బీ వీసాపై ట్రంప్ ప్రకటన నేపథ్యంలో జుకర్‌బర్గ్ నేతృత్వంలోని టెక్ సంస్థ మెటా సైతం తమ ఉద్యోగులకు అడ్వైజరీ జారీ చేసింది. ట్రంప్ తీసుకున్న నిర్ణయంపై పూర్తి స్పష్టత వచ్చేవరకు కనీసం రెండు వారాల పాటు అమెరికాలోని ఉద్యోగులు ఎక్కడికీ వెళ్లొద్దని సూచించింది. ఇతర దేశాల్లో ఉన్న హెచ్-1బీ, హెచ్-4 వీసాదారులు 24 గంటల్లోపు తిరిగి యూఎస్‌కు వచ్చేలా ఏర్పాట్లు- చేసుకోవాలని కోరింది. అమెజాన్, జేపీ మోర్గాన్ వంటి సంస్థలు కూడా ఇదే విధమైన అడ్వైజరీలు జారీ చేశాయి. ట్రంప్ తీసుకొచ్చిన ఈ నూతన నిబంధన సెప్టెంబరు 21 నుంచి వర్తించనుంది. ఈ నిబంధన అమల్లోకి వచ్చిన తర్వాత




నుంచి హెచ్-1బీ వీసాదారులు ఎవరైనా అమెరికాలోకి ప్రవేశించాలన్నా.. లేదా ప్రవేశించే ప్రయత్నాల్లో భాగంగా ఈ వీసాకు దరఖాస్తు చేసుకున్నా లక్ష డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే టెక్ కంపెనీలు తమ ఉద్యోగులను అప్రమత్తం చేస్తున్నాయి. ప్రఖ్యాత టెక్ కంపెనీలైన ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ వంటి సంస్థలు నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను అమెరికా ప్రాజెక్టులలో ఉంచడానికి చాలాకాలంగా హెచ్-1బీ వీసాలను వినియోగిస్తున్నాయి. ప్రస్తుతం హెచ్-1బీ వీసా దరఖాస్తుదారులకు లాటరీ విధానం ఉంది. తొలుత లాటరీ దరఖాస్తుకు సాధారణ ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. చాలా సందర్భాల్లో కంపెనీలే వీసా ఛార్జీలను భరిస్తాయి. తాజాగా తీసుకున్న నిర్ణయం కంపెనీలకు పెను భారంగా మారనుంది. ఇకపై అమెరికా వేదికగా పనిచేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కో వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాల్సి వస్తుంది.

# భారతీయుల నెత్తిన ట్రంప్ మరో పిడుగు

మొదటిపేజీ తరువాయి..

అమెరికాలో హెచ్1బీ వీసాపై పని చేస్తున్న విదేశీ ఉద్యోగుల్లో దాదాపు 71 శాతం మంది భారతీయులే ఉంటారు. చైనీయులు 11.7 శాతం మంది ఉంటారు. అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణులను నియమించుకునే వీలు కల్పిస్తూ 1990లో హెచ్1బీ వీసాను తీసుకొచ్చారు. ఈ వీసాను ఉపయోగించుకుని ఎంతోమంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించారు. హెచ్1బీ వీసాదారులకు లాటరీ విధానం ఉంది. ఈ వీసా కోసం దరఖాస్తు చేసేందుకు ముందుగా సాధారణ ఛార్జీలు చెల్లించాలి. లాటరీలో ఎంపికైతే అదనపు ఛార్జీలు చెల్లించాలి. ఏడాదికి 85 వేల వీసాలను అమెరికా లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. సాధారణంగా కంపెనీలే ఉద్యోగుల హెచ్1బీ వీసా ఛార్జీలను చెల్లిస్తుంటాయి. అయితే ప్రస్తుతం ఆ ఫీజును భారీగా పెంచేయడంతో కంపెనీలు పెను భారాన్ని ఎదుర్కోక తప్పదు. అమెరికాలో ఉద్యోగం చేద్దామని కలలు కంటున్న భారతీయులకు నిజంగానే ఇది పిడుగులాంటి వార్త. దీంతో కొత్త హెచ్1బీ వీసా విధానం భారత్‌తో పాటు-, చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది. ప్రతి హెచ్-1బీ వీసాపై ఏటా లక్ష డాలర్లు రుసుం విధించినట్లు- యూఎస్ కామర్స్ సెక్రటరీ హోవార్డ్ లుట్నిక్ ప్రకటనలో పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఇప్పటికే అన్ని పెద్ద కంపెనీలకు వివరించినట్లు- తెలిపారు. మీరు ఎవరికైనా శిక్షణ ఇవ్వదలుచుకుంటే ఇటీవల మన దేశంలోని గొప్ప యూనివర్సిటీల నుంచి పట్టభద్రులైన మన వారికి ఇవ్వండి. అమెరికన్లకు ట్రైనింగ్ ఇవ్వండి. మన ఉద్యోగాలను కొల్లగొడుతున్న వారిని ఇతర దేశాల నుంచి తీసుకురావడం ఆపండని లుట్నిక్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ నిర్ణయానికి టెక్నాలజీ రంగం మద్దతు ఇస్తుందని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో వారు చాలా సంతోషిస్తారని తెలిపారు. ట్రంప్ నిర్ణయంపై దిగ్గజ టెక్ కంపెనీలు అయిన యాపిల్, గూగుల్, మెటా ఇంతవరకు స్పందించలేదు. 1990లో అత్యంత నైపుణ్యం కలిగిన విదేశీ నిపుణుల కోసం హెచ్-1బీ వీసా తీసుకొచ్చారు. హెచ్-1 బి వీసాలను మూడు నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేస్తారు. దీంతో ఈ వీసాను ఉపయోగించుకొని ఎంతో మంది విదేశీ నిపుణులు అమెరికాలోకి ప్రవేశించి ఉన్నతోద్యోగాల్లో స్థిరపడ్డారు. మరోవైపు గోల్డ్‌కార్డును సైతం ట్రంప్ ప్రకటించారు. దీనికి 10 లక్షల డాలర్లుగా నిర్ణయించారు. దీని ద్వారా అమెరికాకు 100 బిలియన్ డాలర్లు సమకూరే అవకాశం ఉంది. పన్నుల తగ్గింపు, అభివృద్ధి ప్రాజెక్టులకు, రుణాల చెల్లింపులకు గోల్డ్‌కార్డు నిధులు వినియోగించనున్నట్లు ట్రంప్ తెలిపారు. ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హోవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు- విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హోవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హోవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.




## విదేశాలపై ఆధారపడడమే పెద్ద తప్పు




మొదటిపేజీ తరువాయి..

అన్నింటికన్నా పెద్ద శత్రువని మోదీ పేర్కొన్నారు. విదేశాలపై ఆధారపడొద్దని తాను ఎప్పటినుంచో చెబుతున్నానన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'మనమంతా కలిసి ఆ శత్రువును జయించాల్సిన అవసరం ఉంది. విదేశాలపై మనం ఎంతగా ఆధారపడితే మన దేశం అంతలా విఫలం అవుతుంది.

మనమంతా కలిసి భారత్‌ను ప్రపంచంలోనే బలమైన ఆర్థిక వ్యవస్థలా మార్చాలి. ఇతరులతో కలిసి నడుద్దాం కానీ, ఆత్మాభిమానంతో బతుకుదాం. 140 కోట్ల మంది భవిష్యత్తును ఇతర దేశాల మీద వదిలేయబోం అని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ శనివారం గుజరాత్‌లో పర్యటించారు. ఈసందర్భంగా అక్కడ నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరని, కానీ.. విదేశాలపై ఆధారపడటమే మన ప్రధాన శత్రువు అని వ్యాఖ్యానించారు. హెచ్-1బీ వీసాల దరఖాస్తు రుసుమును అమెరికా లక్ష డాలర్లకు పెంచుతున్నట్లు- ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మోదీ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించు కున్నాయి. నేడు భారత్ విశ్వబంధు స్ఫూర్తితో ముందుకుసాగుతోంది. ప్రపంచంలో మనకు ప్రధాన శత్రువులు ఎవరూ లేరు. మన అతిపెద్ద శత్రువు ఇతరదేశాలపై ఆధారపడటమే. దీన్ని మనం ఓడించాలి. విదేశాలపై ఎక్కువగా ఆధారపడితే.. దేశ అభివృద్ధి విఫలమవుతుంది. ప్రపంచ శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం అత్యధిక జనాభా కలిగిన దేశం ఆత్మనిర్భర్‌గా మారాలి. ఇతరులపై ఆధారపడితే మన ఆత్మగౌరవం దెబ్బతింటుంది. భారతదేశ అభివృద్ధిని, భావితరాలను పణంగా పెట్టలేం' అని మోదీ పేర్కొన్నారు. ఈసందర్భంగా దేశం భరించాల్సిన నష్టాల్లో షిప్పింగ్ రంగం ఒకటని మోదీ పేర్కొన్నారు. 50 ఏళ్ల క్రితం మన దేశంలో తయారుచేసిన నౌకలనే మనం ఉపయోగించుకొనేవాళ్లమన్నారు. కానీ, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తరువాత ఆ రంగం పూర్తిగా నాశనమైందని ఆరోపించారు. వారి ప్రభుత్వ హయాంలో స్వదేశం లో నౌకల తయారీపై దృష్టిపెట్టకుండా విదేశీ నౌకలకు అద్దెలు చెల్లించేందుకే ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. అందువల్లే ఇప్పటికీ మన వాణిజ్యంలో 90 శాతం విదేశీ నౌకల పైనే ఆధారపడుతున్నా మన్నారు. ఇందుకుగాను మనం ఏటా రూ.6 లక్షల కోట్లు చెల్లిస్తున్నామని వెల్లడించారు. ఇది దేశ రక్షణ బడ్జెట్ కంటే ఎక్కువన్నారు. దీనికి ముందు భావ్‌నగర్‌లో రూ.34,200 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను మోదీ ప్రారంభించారు.

## నేటినుంచి బతుకమ్మ సంబరాలు

మొదటిపేజీ తరువాయి..

సంస్కృతితో పెనవేసుకుని ఉంది. పుట్టలను,చెట్లను, పూలను పూజించే గొప్పతనం మనది. దేవీ నవరాత్రులు, బతుకమ్మ పండగలు ఈ కోవలోకే వస్తాయి. ప్రకృతిని పూజించే మహత్తరమైన వేడుకలు ఇవి. ఆదివారం నుంచి బతుకమ్మ ఉత్సవాలు, సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ రెండూ కూడా అమ్మవారిని పూజించే పండుగలే. తెలంగాణలో బతుకమ్మకు ఉన్న ప్రత్యేకతే వేరు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం...ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. తెలంగాణ లోగిళ్లలో కులాలకు అతీతంగా బతుకమ్మను పెద్ద ఎత్తున ఆడుతారు. తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకలు, నవరాతుల దేవీ పూజలతో అంతటా సందడి కనిపించనుంది. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించు కొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు. ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. బతుకమ్మగా పిలిచే గౌరమ్మ అయినా, దేవీరూపాలలోని పదుగురు అమ్మలయిన లలితాదేవి, అన్నపూర్ణ, రాజరాజేశ్వరి, పార్వతి, మహాలక్ష్మి, గాయత్రి, సరస్వతి, దుర్గ, మహిషాసురమర్దని, అపరాజితాదేవి అందరూ పరాశక్తికి చెందిన ప్రధాన, ఉపప్రధాన, అంశాత్మక స్వరూపాలేనని మన పురాణాలు చెబుతు న్నాయి. భూమిమీది మట్టి, చెట్టు, నీరు, నిప్పులలోనే కాదు, గ్రామగ్రామాన వెలసిన ఎల్లమ్మ, బాలమ్మ, పోలేరమ్మ, పెద్దమ్మలు.. వంటి అమ్మలంతా ఆమెకు ప్రతీకలు, ప్రతిరూపాలే. ఇంతేనా, సమస్త సృష్టికే ఆమెనే మూలం.మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది.అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. జాతి చరిత్రకు, సంస్కృతికి, సంప్రదాయ వైభవానికి ఈ ఉత్సవాలు ఉపకరిస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. సంఘంలో క్రమశిక్షణకు, వ్యక్తుల ఆధ్యాత్మిక సరళికి ఇవి దోహదం చేస్తున్నాయి. ఈ పరంపర లోకే ఆశ్వయుజ మాసంలో నిర్వహించే శరన్నవరాత్రులు కూడా వస్తాయి. ఆటపాటల నేపథ్యంగా, నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగిస్తారు. ప్రాణశక్తి, ప్రాణధాత్రి, ప్రాణేశ్వరి అనే ఆదిశక్తి నామాలకు ప్రతిబింబం. బతుకమ్మ అంటే బతుకునివ్వడంతో పాటు, సకల ప్రాణులకూ జీవశక్తిని అందజేసే ప్రకృతి, ఆకృతి- బతుకమ్మ. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ సందడి విలసిల్లుతుంది. పూర్ణత్వానికి సంకేతం- తొమ్మిది. నవ విధ భక్తి మార్గాలకు, నవ నిధులకు ప్రతిబింబంగా బతుకమ్మను తొమ్మిది రకాల పుష్పాలతో తొమ్మిది వరసల్లో అమరుస్తారు. ఈ తొమ్మిది రోజుల్లో- మొదటి, రెండో రోజుల్లో



బొడ్డెమ్మగా, మూడో రోజు లక్ష్మీదేవిగా, నాలుగో రోజు గౌరమ్మగా ఆరాధిస్తారు. అయిదో రోజు అట్ల బతుకమ్మగా, ఆరో రోజు అలిగిన బతుకమ్మగా, ఏడో రోజు చకినాల బతుకమ్మగా, ఎనిమిదో రోజు దుర్గమ్మగా, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మగా ఆరాధించడం సంప్రదాయం. తొమ్మిది రోజులూ గౌరీదేవి 'పూలమ్మ'గా పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహిస్తారు. గౌరమ్మను అత్తవారింటికి- అంటే, శివుడి వద్దకు పంపుతూ, సకల సౌభాగ్యాలూ అనుగ్రహించడానికి మళ్లీ తరలిరమ్మని వేడుకుంటారు. ప్రకృతి నుంచి ఆవిష్కృతమైన పూల పుంత బతుకమ్మ. జలాల్లో సమ్మిళితమై, చివరికి ఆ ప్రకృతిలోనే మమేకమవుతుంది. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. నవరాత్రుల్లో చేసే చక్రార్చనకు మరో రూపమే బతుకమ్మ ఆరాధన. ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తుల సమ్మేళన రూపం ఆమె. 'ప్రకృతిని పూజించండి, పరిరక్షించండి. ఆ ప్రకృతే మిమ్మల్ని రక్షిస్తుంది' అనే సామాజిక ఆత్మీయ సందేశాన్ని బతుకమ్మ అందిస్తుంది.

## మోహన్‌లాల్‌కు అత్యున్నత దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు

మొదటిపేజీ తరువాయి..

తెలియజేస్తూ ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టింది. 2023 సంవత్సరానికి గానూ మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు అందుకోనున్నారు. నటుడు, దర్శకుడు, నిర్మాతగా భారతీయ చలన చిత్రరంగానికి ఆదర్శవంతమైన సేవలను అందించారని పేర్కొంది. మోహన్‌లాల్ అద్భుత ప్రతిభ, వైవిధ్యం, కృషి, పట్టుదల భారతీయ సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ అధ్యాయమని కొనిడియాడింది. ఈనెల 23న జరిగే 71వ నేషనల్ ఫిల్మ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో మోహన్‌లాల్ ఈ అవార్డును అందుకోనున్నారు. సినిమా నరంగంలో దాదాసాహెబ్ అవార్డు అత్యుత్తమైనదిగా గుర్తిస్తారు. మోహన్‌లాల్ ఇప్పటివరకూ మొత్తం 6 జాతీయ అవార్డులు గెలుచుకున్నారు. ఉత్తమ నటు-డిగా రెండు, స్పెషల్ జ్యూరీ అవార్డులు విభాగాల్లో నాలుగు విభాగాల్లో అవార్డు కైవసం కాగా, నిర్మాతగా 'వానప్రస్థానం' చిత్రానికి మరో అవార్డు వచ్చింది. కేరళ రాష్ట్ర అవార్డులు, ఫిలిం ఫేర్ అవార్డులు ఆయన కొత్తేమీ కాదు. సినిమాకు చేసిన సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం పద్మశ్రీ, పద్మ భూషణ్ అవార్డులతో సత్కరించింది. ఇప్పుడు దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుతో ఆయన గౌరవాన్ని మరింత పెంచింది.మలయాళం సహా 5 భాషల సినిమాల్లో మోహన్‌లాల్ నటించి మెప్పించారు. భారతీయ సినీ పరిశ్రమకు మోహన్ లాల్ చేసిన సేవలు, ఆయన సినీ ప్రస్థానం ఆదర్శనీయం అని.. నటు-డిగా, దర్శకుడిగా, నిర్మాతగా భారతీయ సినీ పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు గానూ 'దాదా సాహెబ్ ఫాల్కే' అవార్డు ప్రకటించినట్లు- భారత సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ తెలిపింది. మోహన్ లాల్ ప్రస్తుతం హీరోగా నటిస్తున్న చిత్రాల్లో ఒకటి 'వృషభ'. హిస్టారికల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోన్న ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ నుంచే అంచనాలు ఏర్పడ్డాయి. నంద కిషోర్ దర్శకత్వంలో కనెక్ట్ మీడియా, బాలాజీ - టెలిఫిలిమ్స్‌తో కలిసి అభిషేక్ వ్యాస్ స్టూడియోస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ మూవీ టీజర్ ఇప్పటికే విడుదలైంది. 'యుద్ధాలు, భావోద్వేగాలు, గర్జన'.. ఈ సినిమా కథ ఇదే. మైథాలజీతో పాటు- యాక్షన్, డ్రామా, సస్పెన్స్ ఇలా అన్నికమర్షియల్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కుతోన్న ఈ చిత్రంలో మోహన్ లాల్ నట విశ్వరూపాన్ని చూస్తారని మేకర్స్ చెప్పారు. తెలుగు, మలయాళం భాషల్లో ఏకకాలంలో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. హిందీ, కన్నడ భాషల్లోనూ సినిమా రిలీజ్ కానుంది. తెలుగులో ఆయన నటించిన జనతా గ్యారేజ్ మంచి పేరు సంపాదించింది. మోహన్‌లాల్ దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ ఆయనకు శుభాకాంక్షలు చెప్పారు. ఆయనతో కలిసి దిగిన ఫొటోను పంచుకుంటూ మోహన్‌లాల్ నట వైవిధ్యాన్ని ప్రధాని ప్రశంసించారు. మలయాళ సినిమాకు దివిటీలా నిలిచారని కొనియాడారు. కేవలం మలయాళమే కాకుండా, తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాల్లోనూ అద్భుతమైన పాత్రలు పోషించారని, ఎంతో స్ఫూర్తిని నింపారని అన్నారు. మరో మలయాళ స్టార్ మమ్ముటి కూడా మోహన్‌లాల్‌కు అభినందనలు తెలిపారు.
తనకు మోహన్‌లాల్ సోదరుడివంటివారని, ఆయన అద్భుత సినీ ప్రయాణినికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు.

## చెంచు రైతులకు పట్టాలు మంజూరు చేయండి: సీతక్క

మొదటిపేజీ తరువాయి..

తెలియజేశారు. 27 మంది రైతులకు 1988లో కడ్తాల్ మండలంలోని అనుమాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలో 54 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించిందని మంత్రి దృష్టికి తెచ్చారు. అయితే ధరణి వల్ల ఆ భూములపై తాము పట్టాలు కోల్పోయామని ఆవేదన వెలిబుచ్చిన చెంచు రైతులు 30 ఏళ్లుగా సేద్యం చేసుకుంటు-న్న భూములపై తమకు పట్టాలు ఇప్పించాలని మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తికి స్పందించిన మంత్రి వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి ఫోన్ చేసి వీరందరికి న్యాయం చేయాలని ఆదేశించారు.

## చీఫ్ జస్టిస్‌తో సిఎం రేవంత్ భేటీ


మొదటిపేజీ తరువాయి..

మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చించారు. వివిధ జిల్లాల్లో కోర్టు భవనాల నిర్మాణం తదితర అంశాలు చర్చకు వచ్చాయి. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు- సిబ్బంది నియామకం చేపట్టాలని హైకోర్టు సీజే ప్రభుత్వానికి సూచించారు.

## కొత్త వీసా నిబంధనలతో ఇబ్బందులే

మొదటిపేజీ తరువాయి..

ఇబ్బందికర అంశమని పేర్కొంది. కొత్త వీసా నిబంధనలతో తలెత్తే ఇబ్బందిని అమెరికా గుర్తిస్తుందని భారత్ ఆశాభావం వ్యక్తం చేసింది.వీటి పరిణామాలను సంబంధిత భారత సంస్థలు సహా భాగస్వామ్య పక్షాలన్నీ అధ్యయనం చేస్తున్నాయని తెలిపింది. ఇప్పటికే ప్రాథమిక విశ్లేషణల ఆధారంగా కొన్ని ఊహాగానాలపై స్పష్టతనిచ్చే ప్రయత్నం చేశాయని భారత




విదేశాంగశాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. ఆవిష్కరణలు, సృజనాత్మకత వంటి అంశాల్లో రెండు దేశాల్లోని సంస్థలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని భారత్ పేర్కొంది. నిపుణుల రాకపోకల వల్ల సాంకేతిక, ఆవిష్కరణలు, పోటీతత్వం, ఆర్థిక వృద్ధితోపాటు- సంపద సృష్టితో ఇరు దేశాలు పరస్పర లబ్ధి పొందాయని తెలిపింది. అయితే, ప్రస్తుతం అమెరికా నిర్ణయంతో ఎన్నో కుటుంబాలకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఇరుదేశాల ప్రజలతో ముడిపడిన అంశంపై జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని, సున్నిత అంశాలపై విధాన నిర్ణేతలు ఆచితూచి అడుగులు వేయాలని సూచించింది.

## బాసర శరన్నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత

- మహిళా భక్తుల భద్రత కోసం శివంగి దళాలు
- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల




**నిర్మల్, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞానసరస్వతి ఆలయం లో సోమవారం నుండి ప్రారంభం కానున్న శరన్నవరాత్రి ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ ఆదేశానుసారం పోలీసు అధికారులు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉత్సవాల కాలంలో భక్తులు అధిక సంఖ్యలో రానున్న కారణంగా ట్రాఫిక్ రద్దీ లేకుండా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించారు. బాసర ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు, షీ టీమ్స్, క్యూఆర్టీ టీమ్స్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది, డాగ్ స్క్వాడ్ తదితరులను క్రమబద్ధంగా నియమించారు. మహిళా భక్తుల భద్రత కోసం నిర్మల్ జిల్లా మహిళా ప్రత్యేక బృందం అయిన శివంగి దళాలు పనిచేస్తాయని తెలియజేశారు. భక్తులు శాంతి, భద్రత వాతావరణంలో అమ్మవారి దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే భక్తులు పోలీస్ శాఖ సూచనలు పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## విద్యార్థులకు చిత్రలేఖన పోటీ



**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలో శనివారం సేవ పక్వాడ కార్యక్రమంలో భాగంగా బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఆదర్శ విద్యాలయంలో చిత్రలేఖనం పోటీలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అంకం మహేందర్, మహిళా మోర్చా అధ్యక్షురాలు బొప్పరపు సత్యవతి, మండల పట్టణ అధ్యక్షులు పుప్పాల ఉపేందర్ కీర్తి మనోజ్,జిల్లా నాయకులు మాదరి శ్రీను, అనిల్ రావు,పిట్టల బుమన్న, ఇనుముల స్వామి, కొండెవేని రమేష్,సందుపట్ల శ్రావణ్, దానిపెల్లి సుధాకర్, పిసర చందు,మేకల నరసయ్య,రాపెల్లి రాజుకుమార్,బత్తుల నారాయణ, ఎనగందుల కుమార్, పాఠశాల యాజమాన్యం,తదితరులు పాల్గొన్నారు అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను బీజేపీ శ్రేణులు అందజేశారు

## విగ్రహం ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** మామడ మండల కేంద్రంలో22సెప్టెంబర్ సోమవారం నూతన అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం జరగనుంది ఈ మేరకు అవిష్కరణ ప్రరంభత్సవానికి రావలసిందిగా మాల మహానాడు సంఘం తో పాటు బహుజన సంఘాల నాయకులు ఎమ్మెల్యే బొజ్జు పటేల్ను శనివారం ఖానాపూర్ క్యాంపు కార్యాలయంలో కలిసి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో మేదరి రాజేశ్వర్ ద్యావతి రాజేశ్వర్ నేత శ్యామ్ తో పాటు మామాడ నాయకులు ఉన్నారు ఖానాపూర్ మండల పార్టీ అధ్యక్షులు దొనికని దయాకర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మజీద్ జంగిల్ శంకర్ స్వప్నల్ రెడ్డి మధిర సత్యనారాయణ శేషాద్రి దోస శంకర్ శెట్టి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్వచ్ఛత హి సేవ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




**ఖానాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రజలు పరిసరాలతో పాటు తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి ఇంటింటా చెట్లు నాటాలని స్థానిక ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు శనివారం ఖానాపూర్ మున్సిపాలిటీ కార్యాలయ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛత హి సేవ ర్యాలీ కార్యక్రమంలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ప్రతి చెత్త చెదారంను రోడ్ల పైన మురికి కాలువలలో వేయకుండా ఇండ్లలోకి వచ్చే మున్సిపాలిటీ చెత్త సేకరించే వాహనాలలో చెత్తను వేయాలనిఅలాగే పారిశుద్ధ్య కార్మికులకు ప్రజలు సహకరించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు మోడీ మున్సిపల్ చైర్మన్ రాజుల సత్యం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీ ద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడల గంగా నర్సయ్య పట్టణ పార్టీ అధ్యక్షులు నిమ్మల రమేష్ జన్నారపు శంకర్ తొంటి శ్రీనివాస్ శెట్టి శ్యామ్ మొహేన్ రావు శేషాద్రి షౌకత్ పాషా మున్సిపాలిటీ కమిషనర్ సుందర్ సింగ్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, మెప్మా అంగన్వాడి సిబ్బంది, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు



**జన్నారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ఆదివారం నుండి దసరా సెలవులు ప్రారంభం అవుతున్నందున తెలంగాణ సాంప్రదాయ, సాంస్కృతికకు ప్రతీకగా నిలిచిన బతుమ్మ పండగను మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలో శనివారం రోజున నిర్వహించిన ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి.పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినులు తీరొక్క పూలతో అందంగా బతుకమ్మ ను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు.మండల కేంద్రంలోని స్లేట్ హై స్కూల్, లిటిల్ హార్ట్స్ హై స్కూల్,కవ్వాల్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల,కలమడుగు వివేకానంద ఆంగ్లమ పాఠశాలలతో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

# చాణక్య హైస్కూల్‌లో ముందస్తు బతుకమ్మ సంబరాలు







**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని స్థానిక చాణక్య హైస్కూల్లో ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు జరిగాయి ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు రకరకాల పుష్పాలతో బతుకమ్మలను అందంగా తయారు చేసి సంప్రదాయబద్ధంగా చప్పట్లతో కేరింతలతో బతుకమ్మలను ఆడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ చిన్నాడి వెంకట్ రెడ్డి, హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ బతుకమ్మలు తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిక అనీ, ఈ బతుకమ్మ ద్వారా గాలి, నీరు, నింగి ,చెట్లు ,పుష్పాలు వీటన్నింటిని ఆరాధించి ప్రకృతిని కాపాడే బాధ్యత చూపుతోందని తెలిపారు. అంతేకాకుండా ఈ బతుకమ్మల ద్వారా ఆరోగ్యానికి సంబంధించిన ఎన్నో విషయాలు వీటిలో ఉన్నాయని, ఆయన సూచించారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ కుమార్ మాట్లాడుతూ ఈ బతుకమ్మ తెలంగాణ ఆడపడుచులకు ఆరాధ్యమని, ఈ బతుకమ్మ తెలంగాణ ఉద్యమంలో విశిష్ట పాత్రను పోషించిందని, ఆయన తెలిపారు. ఈ సంబరాలలో పాఠశాల విద్యార్థులు ఆడిన ఆటలు, సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని మంత్రముగ్ధులను చేశాయి.

ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చెన్నాడి వెంకట్ రెడ్డి, తిరుపతి ప్రమోద్ రావు, ప్రధానోపాధ్యాయులు ఆసూరి హరీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం ,అలాగే విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా బతుకమ్మ సంబరాలు

**మహిళలకు బంగారు నాణేల బహుమతులు**



**మంచిర్యాల, 20, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మహా బతుకమ్మ సంబరాలు నిర్వహిస్తున్నట్లు మంచిర్యాల హిందూ ఉత్సవ సమిఅధ్యక్షులు చుంచు రాజు కిరణ్, ప్రధాన కార్యదర్శి కే .రవీందర్,కోశాధికారి ముత్యాల కృష్ణ, ఉపాధ్యక్షులు బోయిని హరి కృష్ణ, దబ్బేట తిరుపతి,జూపక సుదీర్ లు శనివారం తెలిపారు. మహా బతుకమ్మ సంబరాలు గోడ ప్రతులను ఈ సందర్భంగా ఆవిష్కరించారు .ఈనెల 24న జిల్లా పరిషత్ బాలుర పాఠశాల మైదానంలో బతుకమ్మ ఆటపాట ఉంటుందని, మహిళలకు ప్రోత్సాహంగా లక్కీ డ్రా ద్వారా బంగారు నాణేలు, ప్రోత్సాహక బహుమతులు ఉంటాయని తెలిపారు. ఆసక్తి గల మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. బతుకమ్మ సంస్కృతిని చాటేందుకు ఈ సంబరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు . జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంఛి మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ నేటి తరాలకు వాటి ప్రాముఖ్యతను తెలిపేందుకు హిందూ ఉత్సవ సమితి కృషి చేస్తున్నట్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో పట్టణ పురోహితులు విశ్వేశ్వర శర్మ, నరహరి శర్మ, వేదం రాధాకృష్ణ, బాలకృష్ణ శర్మ, దామోదర్ శర్మ, పాల్గొన్నారు. సద్దుల బతుకమ్మ ను ఈ నెల 29 సోమవారం రోజున నిర్వహించుకోవాలని అర్చక పురోహిత సంఘం నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్, రామగిరి శ్రీనివాస్, కండె బద్రి నారాయణ, వెంకట్ రెడ్డి, మల్క ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుంది

**- కన్వెన్షన్ శాతం పెంచాలి - రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**





**మంచిర్యాల, 20, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** నేరస్థులకు శిక్ష పడితేనే నేరాల సంఖ్య తగ్గుతుందని, బాధితులకు న్యాయం జరిగే విధంగా కోర్టు కానిస్టేబుళ్లు కృషి చేయాలని రామగుండం పోలిస్ కమీషనర్ అంబర్ కిశోరే ఝా అన్నారు.రామగుండము కమిషనరేట్ కార్యాలయంలో మంచిర్యాల ,పెద్దపల్లి జోన్ లలో పనిచేస్తున్న కోర్టు డ్యూటీ అధికారులు, లైజనింగ్ అధికారులతో సీపీ శనివారం సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈసందర్భంగా సిపి మాట్లాడుతూ, నేరస్థులకు శిక్షపడే విధంగా సాక్షులను ప్రవేశపెట్టి ట్రయల్ సజావుగా జరిగేలా చూడాలని సీపీ సూచించారు. కోర్టులో బాధితులకు న్యాయం జరిగే విధంగా మానవత్వం తో మెదలాలని, దోషులకు శిక్ష పడడంతో కోర్టు కానిస్టేబుళ్ల బాధ్యత చాలా కీలకమైదని, నేరస్థులకు వారెంట్స్, సమన్లు సత్వరమే ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. కోర్టు ప్రాసిక్యూషన్‌కు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్‌కు తెలియజేయాలని, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సలహాలు, సూచనలు పాటించాలని, కోర్టులో పెండింగ్‌లో ఉన్న ట్రయల్ కేసులు, వారెంట్లు, సమన్లు సీసీటీఎన్ఎస్‌లో డాటా ఎంట్రీ చేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే బాధితులపై మనపై నమ్మకం పెరుగుతుందని, ఏదైనా నేరం చేసిన వారికీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులకు తప్పకుండా శిక్షపడేలా కృషి చేయాలన్నారు . .26.04.2022 న భీమారానికి చెందిన ఒక మూగ , చెవిటి అయిన మైనర్ అమ్మాయిని మానభంగం చేసిన పాస్కో కేసు విషయం లో, శ్రీరాంపూర్ కి చెందిన, అనువాదకుడు కే. యోసేపు కోర్ట్ లో సదరు బాధితురాలు తెలియపరచిన సైగలను అనువాదం చేసి కోర్ట్ లో సాక్ష్యం చెప్పారని, ఈ కేసులో గౌరవ న్యాయమూర్తి నిందితునికి 20 సంవత్సరాల జైలు శిక్ష, 12 వేల 500 జరిమానా అలాగే బాధితురాలికి 7 లక్షల రూపాయల పరిహారాన్ని ఇవ్వవలసిందిగా తీర్పునిచ్చారని అన్నారు . ఈ సందర్భంగా కేసు లో నిందితునికి శిక్ష పడడంలో కీలకమైన బాధితురాలి సాక్ష్యాన్ని అనువదించిన కే. యోసేపు ను సీపీ సన్మానించారు .ఈ సమీక్ష సమావేశంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, లీగల్ సెల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ, ఐటి సెల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, సిసి ఆర్ బి ఎస్ఐ చంద్ర కుమార్, సిసి హరీష్ తో పాటు మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌ల కోర్టు డ్యూటీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఈనెల 23న కార్మికులకు దసరా అడ్వాన్స్ చెల్లింపులు



**సర్క్యులర్ జారీ చేసిన సింగరేణి యాజమాన్యం**

**మంచిర్యాల, 20, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** దసరా పండుగ సందర్భంగా ప్రతి ఏడాది సింగరేణి ఉద్యోగులకు చెల్లించే దసరా పండుగ అడ్వాన్స్‌ను ఈనెల 23న కార్మికులకు చెల్లించడానికి చేయడానికి సింగరేణి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసింది. 2025-రిజిస్ట్రేషన్ సంవత్సరానికి దసరా కోసం హిందూ ఉద్యోగులకు (ఎన్సిడబ్ల్యుఎ) తిరిగి పొందగలిగే పండుగ అడ్వాన్స్‌ను చెల్లిస్తున్నట్లు యాజమాన్యం తెలిపింది. అక్టోబర్, 2న వచ్చే దసరా పండుగ కోసం హిందూ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ చెల్లించాలని నిర్ణయించ బడిందని, గనుల చట్టం కింద సెలవు పొందేందుకు అర్హులైన బదిలీ కార్మికులతో పాటు ట్రైనీలతో సహా అన్ని సిబ్బంది, రెగ్యులర్ ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్‌ను వారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తున్నట్లు తెలిపింది. అన్ని సిబ్బంది, రెగ్యులర్ ఉద్యోగులకు 25 వేలు, గనుల చట్టం కింద సెలవులకు అరత లేని బదిలీ, ట్రైనీలు (స్థిర స్టైపెండ్‌పై అప్రెంటిస్‌లు కాకుండా) సహా ఇతర తాత్కాలిక కార్మికులకు 12 వేల 500 లను రికవరీ చేయదగిన పండుగ అడ్వాన్స్‌ను ఈ నెల 23న వారి సంబంధిత బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారు. ఈ అడ్వాన్స్‌ని 2025 నవంబర్‌లో చెల్లించాల్సిన అక్టోబర్, 2025 నెల వేతనాల నుంఛి ప్రారంభించి 10 సమాన వాయిదాలలో రికవరీ చేస్తారు. అంతేకాకుండా, పదవీ విరమణ చేసిన, వైద్యపరంగా చెల్లని ఉద్యోగులకు సంబంధించి కాంపిటెంట్ అథారిటీ ఆమోదించిన ప్రకారం 10 నెలల కంటే తక్కువ సర్వీస్ మిగిలి ఉన్న ఉద్యోగుల విషయంలో, ఉద్యోగి పదవీ విరమణ గడువు తేదీకి ముందు 10 సమానమైన నెలవారీ వాయిదాలలోపు మొత్తం బకాయి మొత్తాన్ని తిరిగి పొందేలా చూసుకోవాలని యాజమాన్యం వివరించింది.

# ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



**తాండూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు అద్దం పట్టే పండుగ బతుకమ్మ పండుగ అని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తాండూర్ మండల్ చంద్రపల్లి గ్రామంలో ని ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో బతుకమ్మలను ఒకచోట పేర్చి పాఠశాలలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు బతుకమ్మ ఆటలు ఆడారు. బతుకమ్మ ఆటలతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మా మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలని ఉద్దేశంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. మానసిక ఉల్లాసంతో పాటు బతుకమ్మ విశిష్టతను తెలియజేయాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఆటలు ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు సమాజం పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశం అన్నారు. అనంతరం విద్యార్థులు బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పెంద్యాల చంద్రకళ, అంగన్వాడీ టీచర్ శారదా, పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులకు పాల్గొన్నారు.

## కురుమ కుల ఆరాధ్య దైవం బీరప్ప విగ్రహాలను ధ్వంసం చేసిన దుండగులను అరెస్ట్ చేయాలి



**సారంగాపూర్ సెప్టెంబర్, 20 (ప్రజాజోతి) :** లోకేశ్వరం మండలం లోని రాయపూర్ కండ్లి గ్రామం లో శుక్రవారం రోజున కురుమ సంఘల ఆరాధ్య దైవం బీరప్ప దేవుని విగ్రహాలను, శిఖరన్ని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం సేశారని కురుమ సంఘం నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సంఘటనపై అడెల్లి పోచమ్మ కురుమ సంఘం నాయకులు సారంగాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దుండగులను తక్షణమే గుర్తించి అదుపులోకి తీసుకొని కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఏకిలేరి పోతన్న, జింక పెద్ద పోతన్న, బజారు చిన్నయ్య, పేదోళ్ల మల్లేష్, బింగి రంజిత్ కుమార్, ఏకిలేరి పోతన్న,దుబ్బ భోజన్న, కండెల పెద్ద పోతన్న, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పరామర్శ



**లోకేశ్వరం సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** అధైర్య పడవద్దు ఆదుకుంటామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్తు మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ అన్నారు మండలంలోని పుస్పూర్ గ్రామానికి చెందిన లింగారెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండగా శనివారం రోజున ఆయన ఇంటికి వెళ్లి ఓదార్చారు ఈయన వెంట పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు సుధీర్ రెడ్డి మాజీ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల కన్వీనర్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విజేత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు






**ఖానాపూర్ రూరల్ సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి) :** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా విజేత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం నుండి దసరా సెలవులు ప్రారంభం అవడంతో ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్‌లో గల విజేత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, పూజలు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో గౌరమ్మను కొలిచారు. విద్యార్థులు అందరూ అంత ఒక్క చోట చేరి బతుకమ్మ సంబరాలు చేసుకున్నారు. చిన్నారులు సైతం బతుకమ్మలను అందంగా పేర్చి, బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. ఇందులో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు స్టేజ్ పోడియం బహుకరణ




**జన్నారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండలంలోని ధర్మారం ప్రభుత్వ పాఠశాలకు మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుడు, లయన్ అనుముల రాజన్న స్టేజ్ పోడియంను విరాళంగా అందజేశారు. 2005 నుండి 2009 వరకు ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేసిన అనుముల రాజన్న పదోన్నతి పై బాలుర ఉన్నత పాఠశాలకు వెళ్లారు. గత సంవత్సరం ధర్మారం ప్రభుత్వ పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ సందర్భంగా స్టేజి పోడియం విరాళంగా ఇస్తానని మాట ఇచ్చిన ఉపాధ్యాయుడు అనుముల రాజన్న నేడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంబడి సత్తన్న మరియు ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మండల అధ్యక్షుడు తోట లచ్చన్న, జోన్ చైర్ పర్సన్ కస్తూరి సతీష్, సభ్యులు సైన్లా మల్లేష్, ఎలగందుల సురేష్, గుండ పవన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ



**జన్నారం, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** జన్నారం మండల కేంద్రానికి చెందిన జెంటిల్మెన్ డ్రెస్సెస్ యజమాని అప్పల అంజన్న, కల్కి ట్రావెల్స్ యజమాని అప్పల జలపతిల ఆధ్వర్యంలో శనివారం రోజున మండలంలోని లోతొర్రె గిరిజన గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన అప్పాల జలపతి, అప్పాల అంజన్నలను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు సామాజిక కార్యకర్తలు శాకపురం రవి,కుమురం రాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష ఫలితాలలో ఎంబిబిఎస్ సీటు సాధించిన
# మేకల సోంపల్లి గ్రామ విద్యార్థిని కె ఉదయ్ కుమార్



**గద్వాల సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం మేకల సోంపల్లి గ్రామానికి చెందిన కె.ఆంజనేయులు సుజాత దంపతుల తనయుడు కె.ఉదయ్ కుమార్ ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మహబూబాద్ జిల్లా మెడికల్ కాలేూజీలో సీటు సాధించాడు.ఈ సందర్భంగా విద్యార్థిని కె.ఉదయ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ, తల్లిదండ్రుల కష్టాన్ని అర్థం చేసుకొని కష్టపడి చదివి ఈ విధంగా మెడిసిన్ లో సీటు రావడం పట్ల ఆనందంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో పేద ప్రజలకు సేవ చేయడం నా లక్ష్యమని అన్నారు. అదేవిధంగా గ్రామం నుండి విద్యార్థి కె.ఉదయ్ కుమార్ మొట్టమొదటి సారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## గోశాల నిర్మాణానికి సహకరించండి

**దేవరకద్ర సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో గోశాల నిర్మాణం కోసము అందరు కూడా సహకరించాలని ఈశ్వరవీ ర ప్పయ్య స్వామి దేవస్థానం చైర్మన్ నరసింహారెడ్డి కోరారు.శనివారము ఆలయ ప్రాంగణంలో గోశాలకు సంబంధించి గ్రామ ప్రజలతో సమావేశం నిర్వహించారు. దేవస్థానం సంబంధించి 11 లక్షలు ఉన్నాయని దానికి అదనంగా దాతలు సహకరిస్తే గోశాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. దసరా పండుగ రోజు గోసాల నిర్మాణం కోసం భూమి పూజ చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధతో ఆంజనేయ స్వామికి పూజలు

**దేవరకద్ర సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో స్థానిక ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అర్చకులు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు సంజీవచారి స్వామివారికి అభిషేకాలు నిర్వహించి తమలపాకులతో పూజలు చేశారు. భక్తులు కూడా స్వామివారికి పూజలు చేశారు.



## నీట్ పరీక్ష ఫలితాలలో ఎంబిబిఎస్
## సీటు సాధించినశేషంపల్లి గ్రామ విద్యార్థిని ఎస్ అనన్య



**మల్దకల్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన నీట్ పరీక్ష ఫలితాలలో మల్దకల్ మండలం శేషంపల్లి గ్రామానికి చెందిన హనుమంతు రెడ్డి మనువరాలు సంజీవరెడ్డి,రాధ దంపతుల కుమార్తె ఎస్ అనన్య ప్రభుత్వ కోటాలో మంచి ర్యాంకు సాధించి మహబూబ్ నగర్ జిల్లా మెడికల్ కాలేజీలో సీటు సాధించింది. అదేవిధంగా శేషంపల్లి గ్రామం నుండి విద్యార్థినీ అనన్య మొట్టమొదటి సారిగా మెడిసిన్ లో ఎంబిబీఎస్ సీట్ సాధించడం పట్ల కుర్తి రావులచెరువు గ్రామానికి చెందిన అనన్య తాత గారైన పటేల్ బ్రదర్స్,గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి
# దేవాలయంలో భక్తుల సందడి




**మల్దకల్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి దివ్యజన్):**ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులకు దేవాలయ ఈవో సత్య చంద్రారెడ్డి దేవాలయ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందించారు. ఈ సందర్భంగా దేవాలయానికి వచ్చిన భక్తులకు ఐజ నాగేంద్రం షాపు యజమాని సుధాకర్ రావు దంపతులు అన్నదానం ఏర్పాటు చేయగా అర్చకులు మధుసూదనాచారి రవి పూజలు నిర్వహించి ప్రారంభించారు.ఈ సందర్భంగా అన్నదాతను పట్వారి అరవిందరావు స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు.ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు,భక్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులు
## విద్యార్థులపై శ్రద్ధ తీసుకోవాలి: మండల విద్యాధికారి సురేష్





**మల్దకల్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి డివిజన్):**స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ నందు శనివారం జరిగిన తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం (పిటిఎం) నిర్వహించడమైనది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి జి సురేష్ మాట్లాడుతూ, విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చినప్పుడే వారి నుంచి ఆశించిన ఫలితాలు వస్తాయని, కావున తల్లిదండ్రులు విద్యార్థి విద్యార్థినీ విద్యార్థులలో పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా చూసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఇంటిదగ్గర విద్యార్థులు చదువుపై శ్రద్ధ కనబరిచేలా చదివించాలని, పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. తల్లిదండ్రులు విద్యార్థులను పాఠశాలకు క్రమం తప్పకుండా పంపాలని కోరారు. అదేవిధంగా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. పిల్లలు బడికి-పెద్దలు పనికి అనే నానుడిని పాటించాలని సూచించారు. "స్టాప్ చైల్డ్ లేబర్"అనే నినాదం గల బ్యానర్ను ప్రదర్శించి తల్లిదండ్రులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, రాజేశ్వర్ రెడ్డి, భాస్కర్, జాకీర్ హుస్సేన్, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు భాగస్వాములు కావాలి

– స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య









**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచగలిగినపుడే జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్య భారతదేశాన్ని నిర్మించగలమని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవా - 2025 లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జిల్లాలో పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. శనివారం లీడ్ బ్యాంక్ కార్యాలయం, వనపర్తి జిల్లా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఉదయం స్థానిక అమ్మ చెరువు ట్యాంక్ బండ్ పరిసరాల్లో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన అధికారులు, ప్రజలు, అగ్ని వీర్ శిక్షణ అభ్యర్థులు తదితరులు ప్లాస్టిక్, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు స్వచ్ఛతను పాటిస్తూ, తోటి వారికి సైతం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ముందుకు వెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఉన్న చెత్త ను శుభ్రం చేసి ప్లాస్టిక్ కవర్లు, చెత్తను ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డును తరలించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉంచగలిగినపుడే జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న స్వచ్ఛమైన, ఆరోగ్య భారతదేశాన్ని నిర్మించగలమని అన్నారు. పరిసరాల పరిశుభ్రత వల్ల అనారోగ్యం బారిన పడకుండా కాపాడుకోవచ్చు అని చెప్పారు. ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని స్వచ్ఛందంగా తగ్గించుకోవాలని, ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమిలో ప్లాస్టిక్ జరుగకుండా భూమిలో నీటిని ఇంకనివ్వకుండా పర్యావరణాన్ని నాశనం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ రహిత, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు భాగస్వాములు కావాలన్నారు. అంతేకాకుండా, ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను రోడ్ల పైన, కాలువల్లో కాకుండా తడి పొడి చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ వాహనాల్లోనే వేయాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకంపై దృష్టి సారించాలన్నారు. పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల దోమలు ఈగలు పెరిగి అనేక అనారోగ్య సమస్యలకు కారణాలు అవుతాయని అన్నారు. అనారోగ్యాల వల్ల సంపాదించిన డబ్బులు ఆసుపత్రికి వెచ్చించాల్సి వస్తుందని, అందువల్ల పరిసరాల శుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవడమే కాకుండా ఆర్థికంగా ఎదగడానికి దోహదపడుతుందన్నారు. స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో పి డి ఆర్ డి ఓ ఉమాదేవి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అఫ్జల్, లీడ్ బ్యాంకు మేనేజర్ శివకుమార్, సహాయ లీడ్ అధికారి సాయి కుమార్, పురపాలక సిబ్బంది, మెప్మా సిబ్బంది, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్, చెత్త రహిత సమాజాన్ని నిర్మించేందుకు భాగస్వాములు కావాలి

## "పెద్ద మారూర్ గ్రామానికి చెందిన ఇటీవల మరణించిన
# దేవరపోగ, మధు కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సాయం అందజేత

– జోహార్ మిత్రమా..కన్నీటి వీడ్కోలు బాల్యమిత్రుల ఆర్థిక అండతో మధు కుటుంబానికి ధైర్యం

– మృతుని భార్యకు రూ: 32,500 రూపాయలు ఇచ్చి అండగా నిలిచిన బాల్య మిత్రులు – సహృదయంతో స్పందించిన మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు

**చిన్నంబావి మండలం సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని పెద్ద మారూర్ గ్రామంలో "స్నేహం అనేది కేవలం చదువు రోజుల జ్ఞాపకాలకే పరిమితం కాదు%Ô%మిత్రుడు కష్టాల్లో ఉన్నప్పుడు అండగా నిలబడటమే నిజమైన స్నేహం" అని మరోసారి నిరూపించారు పెద్ద మారూర్ గ్రామ పూర్వ విద్యార్థులు.పెద్ద మారూర్ గ్రామానికి చెందిన డి. మధు ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందడం గ్రామంలోనే కాదు, అతని బాల్యమిత్రుల హృదయాల్లోనూ తీవ్ర శోకాన్ని నింపింది.టెన్త్ 2004 - 2005 బ్యాచ్ క్లాస్మేట్స్ మిత్రులు పెద్ద మారూర్ గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదివిన మధు



స్నేహితులు ఈ విషాదకర వార్త విని ఒక్క క్షణం కూడా ఆగలేదు. వెంటనే వాట్సాప్ గ్రూప్‌లో చర్చించి, అకాల మరణం చెందిన మధు కుటుంబానికి కుటుంబం.ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై చలించి.స్పందించారు.అతి తక్కువ సమయంలోనే పూర్వపు విద్యార్థులు సహృదయంతో ముందుకు వచ్చి మొత్తం రూ. 32వేల ఐదు వందల రూపాయలు సేకరించి ఈ సహాయాన్ని శనివారం పెద్ద మారూర్ గ్రామంలో మధు భార్య సునీత కు అందజేశారు. మిత్రుల అండతో కన్నీటి పర్యంతమైపోయిన భార్య సునీత తల్లి నరసమ్మ , "నా కుమారుడు లేకపోయినా, మీరంతా మా బలంగా నిలుస్తున్నారు%Ô% మీ అందరికీ ఆశీర్వాదం" అంటూ హృదయాన్ని ముద్దాలిపేలా మాట్లాడారు.ఆ సందర్భంగా మిత్రులు మధు చిత్రపటానికి పూలమాల వేసి, కన్నీటి కళ్ళతో.నివాళులర్పించారు. ఒకే పాఠశాలలో చదివిన మిత్రుడు ఇక లేడన్న నిజాన్ని ఒప్పుకోలేకపోయిన వారు, "మధు లేని లోటు ఎప్పటికీ తీర్చలేం, కానీ అతని కుటుంబానికి అండగా నిలిచి మధు స్నేహాన్ని సజీవంగా ఉంచుతాం" అన్నారు.ఈ కార్యక్రమంలో స్నేహ బృందం బొల్లెద్దుల సురేష్, శరత్ కుమార్, లోకేష్ యాదవ్,ఎండి షాలు, కల్వకోలు రాఘవేంద్ర, కేతాపగ శివ, పెద్ద దగడ చెన్నకేశవులు, కెవికె ప్రాజెక్ట్ డైరెక్టర్ కె విజయ్ కుమార్, తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. సహృదయంతో సహాయం అందించిన మిత్రులందరికీ గ్రామ పెద్దలు, మధు కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలను
# ప్రతీ ఒక్క పాఠశాల పాటించాలి

- సెలవు రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక క్లాస్‌లు పెట్టడం సరైంది కాదు
- ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలకు ఒకే నిబంధన మాత్రమే ఉన్నది
- సెలవు రోజుల్లో పాఠశాలలను నడిపితే ఊరుకోం
- విద్యార్థులకు చదువుతోపాటు ఆట, పాట, సమాజం పట్ల, సాంప్రదాయాల పట్ల అవగాహన కల్పించాలి
- యువసేన నాగర్ కర్నూల్ అధ్యక్షులు గంజాయి వెంకటేష్



**నాగర్ కర్నూల్ నవంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రభుత్వ పాఠశాల నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని సెలవు రోజుల్లో విద్యార్థులకు ప్రత్యేక క్లాసులు ఏర్పాటు చేయడం జరిగింది కాదని నాగర్ కర్నూల్ జిల్లా యువసేన అధ్యక్షుడు గంజాయి వెంకటేష్ అన్నారు. యువసేన నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు గంజాయి వెంకటేష్ శనివారం మాట్లాడుతూ సెలవు రోజుల్లో పాఠశాలలను పూర్తిగా బంద్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలి ప్రభుత్వ నిబంధనలను తూచా తప్పకుండా ప్రతి ఒక్క ప్రైవేటు పాఠశాల పాటించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు పాఠశాలలకు నిబంధనలు ఒక్కటే అని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన సెలవు దినాలలో ఎలాంటి క్లాసులు జరగకుండా చూసే బాధ్యత జిల్లా మరియు మండల విద్యా అధికారులదని గుర్తు చేశారు. విద్యార్థులను గంటలకొద్దీ చదువుల పేరిట మానసికంగా ఇబ్బందులు పెట్టడం సరైనది కాదని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు ఆట పాట సమాజం పట్ల అవగాహన పండుగల పట్ల సాంప్రదాయాల పట్ల అవగాహన ఉండాల ని ఆయన పేర్కొన్నారు. చదువులు మాత్రమే జీవితంలో ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరి పట్ల కుటుంబ సభ్యుల పట్ల ప్రేమానురాగాలు తెలియాలంటే కచ్చితంగా ప్రశాంతమైనటువంటి వాతావరణం పిల్లలకు కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నేటి సమాజంలో పసి పిల్లలను పాఠశాలలనే జైల్లోకి నెట్టేసి కుటుంబ సభ్యుల మధ్య బంధువుల మధ్య సమాజం పట్ల అవగాహన లేకుండా పెంచడం జరుగుతుందని ఇది ముమ్మాటికి సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా విద్య అధికారులు ఇక్కడ కూడా స్పెషల్ క్లాసుల పేరిట పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలు నడిపితే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థులకు పుస్తకాలు బ్యాగులు పంపిణీ



**దేవరకద్ర సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో శనివారము ప్రాథమిక పాఠశాలలో గుంజు సంస్థ ద్వారా పాఠశాల పరిశుభ్రతకై శుభ్రం చేయడం అదేవిధంగా విద్యార్థులకు 46 మందికి పుస్తకాల బ్యాగులు పంపిణీ చేశారు. తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామంలోని యువకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సంస్థ ద్వారా అశోక్ సాగర్, సుదర్శన్ గౌడ్ అమీర్ భాష మల్లేష్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో
# ఘనంగా ముందస్తు బతుకమ్మ సంబరాలు!

– పూల సింగిడి.. ఆటపాటల సందడి..

– కొప్పునూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు ఉపాధ్యాయ బృందం

**చిన్నంబావి మండలం సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూర్ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అనుకలి శివరాముడు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అ%శీ%టాయి ఉపాధ్యాయులు మరియు విద్యార్థినిలు తెలుగు.సాంప్రదాయాలు ఉట్టిపడేలా చీరలు పూలు ధరించి ఆకర్షణీయంగా నిలిచారు తెలుగు సాంప్రదాయాలను మైమరిపించే విధంగా రంగురంగుల పువ్వులు కాగితాలతో. బతుకమ్మలను పేరిచారు బతుకమ్మలకు సాంప్రదాయాన్ని అనుసరిస్తూ పూజలు నిర్వహించారు. బతుకమ్మను పాఠశాల ఆవరణలో ఉంచి రకరకాల బతుకమ్మ పాటలను పాడుతూ నృత్యాలు చేస్తూ అలరించారు తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు చిరునామాగా నిలిచే బతుకమ్మ ఉత్సవాలు కొప్పునూర్ ప్రాథమిక పాఠశాల లో అంబరాన్ని అంటాయి మన చుట్టూ ఉన్న పర్యావరణాన్ని కన్నతల్లిగా భావించి పూలతో ఆరాధించడం అనాదిగా వస్తున్న ఆచార సాంప్రదాయం. సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉపాధ్యాయులు, విద్యార్థినీలు బతుకమ్మ ఆడుతూ తెలుగు సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుకలి శివరాముడు, ఉపాధ్యాయులు జి. మధు, అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలిద్దాం.. ఆరోగ్యభారత్ నిర్మిద్దాం..

– బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు





**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా పక్షం 2025 లో భాగంగా శనివారం వనపర్తి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో సేవాపక్షం పట్టణ కో కన్వీనర్ కడమంచి శివ 8వ వార్డు మున్సిపల్ పార్కులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కొనసాగుతున్న సేవా పక్షంలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో స్వచ్ఛత పరిశుభ్రత అంశంపై స్వచ్ఛభారత్ పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛభారత్ ప్రేరణగా అనారోగ్య భారతం భారత్ నుండి ఆరోగ్య భారత్ నిర్మించాలని మోడీ లక్ష్యంతో పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రతి కుటుంబం కూడా తన వంతు బాధ్యతగా నూరు శాతం వాడకం తగ్గించాలని కోరారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల పర్యావరణానికి హాని కలిగితే ఓజోన్ పొర ప్రమాదంలో చిక్కుకొని భవిష్యత్తు తరాలకు ఆక్సిజన్ అందే అవకాశం కూడా లేదని ప్రతి ఒక్కరు కూడా తన ఇంటిని తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్య భారత్ కు సహకరించాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమం సందర్భంగా ఎనిమిదో వార్డ్ జంగాల గుట్టకు చెందిన బిజెపి సీనియర్ నాయకులు కడమంచి ముత్యాలును సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు జిల్లా ఉపాధ్యక్షులు భాషటి శ్రీనివాసులు పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ పట్టణ కోశాధికారి కూన శ్రీకాంత్ కార్యదర్శి బిజెపి సీనియర్ నాయకులు ముత్యాలు విజయ్ సాగర్ వార్డు ఇంచార్జ్ చిన్న రాయుడు శివ నరేష్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.ూా

## రాయపర్తిలో బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్

– బీజేపీ మండల అధ్యక్షులు నూనె అనిల్



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** ప్రధాని నరేం ద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బీజేపీ చేప ట్టిన సేవా పక్షోత్సవాలలో భాగంగా శనివారం రాయ పర్తి మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయం మరియు ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈసందర్భము గ బీజేపీ మండల అధ్యక్షులు నూనె అనిల్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బీజేపీ సేవా పక్షం పేరు మీద పక్షం రోజుల పాటు అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని,దీనిలో భాగంగానే రక్త దానం శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసి శనివారం స్వచ్ఛ భారత్ చేపట్టడం జరిగింది అని తెలిపారు.నరేంద్ర మోడీ మొదటి సారి ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన వెంటనే స్వచ్ఛ భారత్ పథకాన్ని ప్రారంభించారని,ఇప్పటి వరకు ఈ పథకం ద్వారా దేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం తో పాటు స్వచ్ఛ భారత్ క్రింద చేపట్టిన పారిశుద్య చర్యల కారణంగా దేశంలో అంటురోగాలు, విషజ్వరాలు వంటి అనేక సీజనల్ వ్యాధులు ప్రబల కుండా ప్రజలకు రక్షణ కవచం లాఉపయోగపడుతుంది అని తెలిపారు.మోడీ పిలుపుమేరకు ప్రజలు స్వచ్చందంగా ఈ స్వచ్ఛ భారత్ లో పాల్గొంటూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వివిధ అంటువ్యాధులు, మలేరియా, టైఫాయిడ్, వంటి డయేరియా రోగాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుంది అని, దీనికి స్వచ్ఛ భారత్ నాంది అని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ నెంబర్ వడ్లకొండ రవి బిజెపి జిల్లా నాయకులు గడ్డం నరేందర్ బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పెండ్యాల గణేష్ బిజెపి మండల ఉపాధ్యక్షులు గోరంట్ల ప్రభాకర్ యవ మోర్చ మండల అధ్యక్షుడు మంచాల సుమన్ యాదవ్ ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గారే అశోక్ కార్యకర్తలు రాకేష్ దినేష్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల లోపు

– వికలాంగుల, వృద్ధుల వితంతువుల చేయూత పింఛన్లను పెంచాలి.

– గ్రామ పంచాయతీ కార్యాలయాల ముట్టడి

– ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండలం ఇంచార్జ్ కల్ల పెల్లి ప్రణయ్ దీప్ మాదిగ వరంగల్ జిల్లారాయపర్తి మండలంలోని పలు గ్రామపంచాయతీ కార్యాలయాలను ముట్టడించిన ఎమ్మార్పీఎస్ మరియు వృద్ధులు వికలాంగులు చేయూత పింఛన్ దారులు రాయపర్తి గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడించిన వికలాంగులు వృద్ధులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వృద్ధులు వితంతువులు వికలాంగుల చేయూత పెన్షన్ దారుల తో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ముట్టడి చేసి కార్యదర్శి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దాని అనంతరం ఏం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు మరియు రాయపర్తి మండలం ఇంచార్జీ కళ్లపెల్లి ప్రణయదీప్ మాదిగ మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు వికలాంగులకు 4000 నుండి 6000 వరకు వృద్ధులు వితంతువులు మరియు చేయుత పింఛన్దారులకు 2000 నుండి 4000 వరకు మరియు వికలాంగుల కు 4000 నుండి 6000 వరకు నరాల బలహీనత మంచానికే పరిమితమైన పేషెంట్లకు 15000 ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి తానే ముఖ్యమంత్రి 20 నెలలు గడిచిన ఇంతవరకు పెన్షన్ దారుల ఊసే ఎత్తకపోవడం పెన్షన్ దారులను మోసం చేయడమే అవుతుంది. ఇకనైనా రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలోపే పెన్షన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నాం లేని పక్షంలో మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో అనేక ఉద్యమాలు చేపడతామని పిలుపునిస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడులు వశపాక కుమార్ మాదిగ ఐత వెంకన్న, ఐత దేవేందర్, ఐత నరసమ్మ, రజిత,కొమురయ్య, మల్లయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## సేవా దృక్పథమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్

– ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** నిరుపేద కుటుంబాలకు సేవ చేయడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రధాన లక్ష్యం నిరుపేద ప్రజలకు సేవ చేయడమే ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యం అని పౌండేషన్ అధినేత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకువరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో నిరుపేద కుటుంబనికి చెందిన గోక కుమారస్వామి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ మరియు 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందచేసిన. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి తాజా మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్ పార్టీ ముఖ్య నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, బైరు యాకన్న, గబ్బేట యాకయ్య, బాధ సారయ్య, పసునూరి శ్రీనివాస్, గుడెల్లి వెంకటయ్య,సంకినేనిఎల్లస్వామికోలా సంపత్, బాధ సుధాకర్, బిక్షపతి, మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కాంగ్రెస్ వారికేనా..!!

– ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం

– అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ముట్టడి



**ఆత్మకూర్, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ పథకాలన్నీ కేవలం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకే అమలు చేస్తూ నిరుపేదలైన అర్హులకు అన్యాయం చేస్తున్నారని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, భారతీయ జనతా పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం ఆరోపించారు. శనివారం మండలంలోని నాగయ్యపల్లికి చెందిన ఇందిరమ్మ ఇండ్లు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలతో పాటు రాజీవ్ యువ వికాసం, ఇతర సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు లబ్ధిదారుల ఎంపికలో తమకు అన్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకే సంక్షేమ పథకాలు కట్టబెడుతూ అర్హులకు అన్యాయం చేస్తున్నారని అఖిలపక్షం ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేసి అర్హులకు న్యాయం చేయాలని ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. విషయం తెలుసుకున్న ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి వచ్చి ఆందోళనకారులను శాంతింప చేశారు.

ఈ సందర్భంగా మాదాసి సురేష్, ఇర్సడ్ల సదానందం మాట్లాడుతూ.. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా, గ్రామసభల ద్వారా మాత్రమే జరగాలని, అవకతవకలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులందరిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. అవకతవకలపై సమగ్ర విచారణ జరుపుతామని అర్హులందరికీ న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ మండల అధ్యక్షుడు బాగాజీ రజనీకాంత్, గ్రామ అధ్యక్షుడు మాదాసి సుధాకర్, బిజెపి గ్రామ అధ్యక్షుడు పోగుల యాదగిరి, మాజీ సర్పంచ్ మాదాసి సాంబయ్య, నాయకులు గడ్డం స్వామి, మోరే ఐలయ్యలతో పాటు దరఖాస్తుదారులు మాదాసి బిక్షపతి, గిన్నారపు మైబు, మాదాసి కట్టమల్లు, మాదాసి సారయ్య, గిన్నారపు శ్రీలత, మాదాసి సుమలత, మాదాసి సునీత, మాదాసి ప్రేమ, మాదాసి సుకన్య, మాదాసి స్వప్న, మాదాసి సరిత, మాదాసి అనూష తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

విద్యార్థులకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య





**హన్మకొండ 20 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. కులం, మతం, బీద, గొప్ప అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్క మహిళ కలిసి మెలిసి ఆడుకునే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ పండుగ అని కొనియాడారు. దేవుడిని రోజు పూలతో పూజిస్తామని, దేవుడిని పూజించే పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. ఆడపిల్లల మనసుకు దగ్గరగా ఉండే పండగ బతుకమ్మ అని ఈ రోజు కళాశాలలో విద్యార్థునులతో కలిసి బతుకమ్మ వేడుకల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని ఎంపీ వెల్లడించారు.

విద్యార్థులు కన్న కలలు, సాధించాలనే పట్టుదలతో ముందుకు వెళితే అది మన భవిష్యత్తును నిర్ణయిస్తుందని తెలిపారు. మన ఓరుగల్లు మహిళల ధైర్య సాహసాలకు తెగువకు నిలయమని అన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క – సారక్క, చాకలి ఐలమ్మల వారసులుగా మహిళలు అన్ని రంగాల్లో ధైర్యంగా ముందడుగు వేయాలని అప్పుడే విజయం వారి సొంతం అవుతుందని అన్నారు. మన వరంగల్ జిల్లాలో ప్రజా ప్రతినిధులు, అధికారుల్లో మహిళలు ఎక్కువగా ఉంటారని తెలిపారు.

మీ భవిష్యత్ మీ చేతిల్లోనే ఉందని, కృషి పట్టుదలతో చదివి మీ కుటుంబానికి, సమాజానికి దేశానికి గర్వకరణం కావాలన్నారు.ఈ కార్యక్రమంలో రిజిస్టర్ రామచంద్రం, ప్రిన్సిపల్ జ్యోతి, ఉపాధ్యాయులు, పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే చర్చకు రండి? కబ్జాకారులు ఎవరో తేల్చుదాం

– నాపై ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటా,

– కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సవాల్,



**శాయంపేట సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** నాపై వస్తున్న ప్రజాదారణను చూసి ఓర్వలేని కొందరు 40 ఏళ్ల క్రితం మా తండ్రి కొని, కాస్తులో ఉన్న భూమిపై ఇప్పుడు కావాలనే రాద్ధాంతం చేస్తున్నారని నాపై ఆరోపణలు రుజువు చేస్తే రాజకీయాల నుండి తప్పుకుంటానని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి సవాల్ విసిరారు. గత కొద్దిరోజులుగా తనపై వస్తున్న ఆరోపణలపై శనివారం మైలారం చెరువు కట్టపై మండల నాయకులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అనుభవం, అవగాహన లేని వారు బురద జల్లే ప్రయత్నం చేశారని, తాను పట్టించుకోలేదని అన్నారు. కానీ ఎమ్మెల్యేగా సుదీర్ఘ అనుభవం ఉన్న మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన అనుచరుల మాటలు విని మాపై ఆరోపణలు చేయడం తన దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. మా తండ్రి 40 ఏళ్ల క్రితం కొన్న భూమిపై మాట్లాడే మీరు 2021 లో అధికార బలంతో మీ కుటుంబ సభ్యులు గోవిందాపూర్ శివారులోని 633 సర్వే నెంబర్లో అతి తక్కువ ధరకు 10-15 ఎకరాల భూమి ఆక్రమించింది వాస్తవం కాదా అనే ప్రశ్నించారు. మీరు చేస్తే సంసారం, ఎదుటివారు చేస్తే వ్యభిచారమా అని అన్నారు. నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేసిన మాజీ ఎమ్మెల్యే చర్చకు రావాలని కబ్జా కారులు ఎవరో తేల్చుదామని సవాల్ విసిరారు. చెరువు కట్ట రోడ్డు పనులు గత సంవత్సరం గా జరుగుతున్నాయి. కానీ తనపై హడావిడిగా ఓ ఆరోపణ ఎత్తుకున్నారని అన్నారు. రోడ్డు పనులు ఏ నక్ష ప్రకారం చేసిన, చెరువు, భూములు ఎలాంటి సర్వే చేసిన తనకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. దీని వెనక ఎవరు ఉన్నారో ఎందుకు ఇలాంటి పనులు చేస్తున్నారో మండల ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఎంత అణగదొక్కాలని చూస్తే అంతే ఎదుగుతామని ధీమా వ్యక్తం చేశారు. స్మశాన వాటిక స్థలం పై ఆరోపించబడిన భూమి తన తండ్రి గత 20 సంవత్సరాల క్రితం దళితుల వద్ద పట్టా భూమి కొనుగోలు చేశారని,ఆ కొనుగోలుకు సంబంధించిన అగ్రిమెంట్ పత్రాలు ఉన్నాయని అన్నారు. దీనిని కూడా కావాలని వివాదాస్పదం చేస్తున్నారని అన్నారు.తాను భూములు ఆక్రమించుకున్నారని ఆరోపించే మాజీ ఎమ్మెల్యే శాయంపేట పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, మరి కొంతమంది బీఆర్ఎస్ నాయకులు చలి వాగు ప్రాజెక్టు పరివాహక ప్రాంతంలో దళిత భూములను ఆక్రమించి కాస్తూ చేస్తున్నారని అన్నారు. తన భూమి, తన కుటుంబ సభ్యుల భూమి అలాగే మాజీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, అతని కుటుంబ సభ్యుల భూములపై సర్వే, విచారణ చేయిద్దమని, ఎవరు భూములు ఆక్రమిస్తే వారు తిరిగి ఇచ్చేయాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యేకి కుదరకపోతే బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే, విచారణ చేపట్టాలని నా ఈ సవాల్ కి మీరు సిద్ధమా అన్నారు.గత ఎన్నికలలో లబ్ది పొందాలని దురుద్దేశంతో 2023 సంవత్సరంలో కేవలం ప్రొసీడింగ్స్ తో హడావిడిగా వంతెన శంకుస్థాపన చేశారు. ఓడిపోయి ఇంట్లో ఉంటే నిధులు లేక ఇప్పుడు ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నిధులు తెచ్చింది గండ్ర సత్యనారాయణ రావు అని అప్పటి, ఇప్పటి జీవో లు చూపించారు. బీ టీ రోడ్డు పనులకు నిధులు అదనంగా తీసుకువచ్చింది తెలియక పోవడం అజ్ఞానం అన్నారు. ఓ ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలపై మాట్లాడు ప్రతి అంశాన్ని భూతద్దంలో పెట్టి చూస్తే తిరిగి మీలోపాలే బయటకు వస్తాయన్నారు. నియోజకవర్గంలో చిత్తుగా ఓడిపోవడానికి కారణాలను విశ్లేషించుకొని బాధ్యతాయుతంగా నడుచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు గ్రామ శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యూత్ నాయకులు పాల్గొన్నారు.

# భద్రకాళి చెరువులో పడి మృతిచెందిన రెహాన్ మృతికి ప్రభుత్వ నిర్లక్షమే కారణం

– బాధిత కుటుంబానికి 20 లక్షల నష్ట పరిహారం,ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి – బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్





**హన్మకొండ 20 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్ రామన్నపేట కు చెందిన ఎండీ రెహాన్(18) ఇటీవల భద్రకాళి చెరువులోపడి చనిపోయాడు... కాగా బాధిత కుటుంబాన్ని దాస్యం వినయ్ భాస్కర్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి శనివారం రోజున పరామర్శించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... భద్రకాళి చెరువు పూడికతీత పనుల్లో అవినీతికి స్థానిక ఎమ్మెల్యే, స్థానిక మేయర్ పాల్పడుతూ ప్రజల ప్రాణాలను బలిగొంటున్నారని ఆరోపించారు. ఇప్పటికే భద్రకాళి చెరువు పూడికతీత పనులు మొదలైన దగ్గరి నుంచి ముగ్గురు చెరువులో పడి చనిపోయారని, పాలకులకు ధనార్జన మీద ఉన్న సోయి ప్రజల ప్రాణాలను కాపాడడంలో లేదని విమర్శించారు. రెహాన్ మృతికి కాంగ్రెస్ పాలకులే కారణం అని, వారి నిర్లక్ష్యం, అవినీతే రెహాన్ ప్రాణాలను బలితీసుకుందని అన్నారు. బాధిత కుటుంబాన్ని ఇంతవరకు పాలకులు, అధికారులు కలవకపోవడం దారుణం అని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా బీఆర్ఎస్ పార్టీ, పార్టీ శ్రేణులు ఉంటామని అన్నారు. న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సదాంత్, ఎండి షఫీ. తాళ్ల పెల్లి రమేష్, గట్టు చందు, రాచర్ల జగన్, ఎండి ఫైసిల్, బొమ్మ కంటి క్రాంతి, ఇజగిరి భీమరాజ్, మాల్వ రాజు, బుస శేఖర్, వాసు, మౌనిక., విద్య, మైదం కర్ణాకర్, గొర్రె అరుణ్, పూజారి సారంగం, సూరం గోపి, ముత్యాల మహేందర్, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహసిల్దార్‌ను మర్యాదపూర్వంగా కలిసిన రేషన్ డీలర్లు



**శాయంపేట సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** శాయంపేట మండల నూతన తాసిల్దారుగా పదవి బాధ్యతలు చేపట్టిన ప్రవీణ్ కుమార్ ని శనివారం రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించారు. ఈ కార్యక్రమంలో డీలర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు సామల మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి అమ్మ అశోక్, హైదర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పంతులుపల్లి పాఠశాలలో ముందస్తు బతుకమ్మ

- సంబరాలలో పాల్గొన్న మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి ఏఏపీసి చైర్మన్ వెంకటలక్ష్మి



**నల్లబెల్లి/ సెప్టెంబర్ 20(ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా, నల్లబెల్లి మండలం, నాగరాజుపల్లి గ్రామ పరిధిలోని పంతులుపల్లి ప్రాథమిక పాఠశాలలో శనివారం ముందస్తు బతుకమ్మ పండుగ సందడిగా జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కర్ణకంటి రాంమూర్తి, ఉపాధ్యాయుడు కూనమల్ల రాజన్‌బాబు ఆధ్వర్యంలో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొని పూలతో అల్లుకున్న బతుకమ్మలను అమర్చారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ గోనె శ్రీదేవి, ఏఏపిసి చైర్మన్ ఎరుకల వెంకటలక్ష్మి ప్రత్యేక ఆతిథులుగా హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడి, అనంతరం పిల్లలకు ప్రసాదం పంపిణీ చేశారు.అంగన్వాడీ టీచర్ ఆవునూరి సుజాతతో పాటు స్థానిక మహిళలు ఆసం హేమలత, ఊట్కూరి ఇందిర, ఎరుకల శైలజ, నేతునూరి సుమలత, బైరి రమ, అనుముల కవిత, ఊట్కూరి సరోజన, ఎరుకల నర్సక్క, అంబాల సరోజన, ఏములపెల్లి రజిత, రాధారపు విజయ పాల్గొని వేడుకకు మరింత అందాన్ని తెచ్చారు.పిల్లలు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆనందంగా ఆడుతూ బతుకమ్మ సంబరాలు అందరిని ఆకట్టుకున్నాయి.

## లహరి పబ్లిక్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

కరస్పాండెంట్ రవిచంద్ర



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి స్కూల్లో శనివారం నాడు విద్యార్థులకు బతుకమ్మ ముందస్తు వేడుకలను నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా పాఠశాల కరస్పాండెంట్ టి రవిచంద్ర మాట్లాడుతూ బతుకమ్మ వేడుకలను పురస్కరించుకొని బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించామన్నారు అలాగే విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అభినందించారు. బతుకమ్మ వేడుకలో పాల్గొనిన విద్యార్థులు నవ్య శ్రీ, వర్షిత, సింధుజ, రిషిక, యశ్మితాదేవి, నందిని, త్రిపురేశ్వరి, ఐశ్వర్య, రిషిక, అమృత, రియాన్సిక, ఆద్య, యష్ణ, రాజేశ్వరి, ఆదియ, నీతిక, చరిత, మనుశ్రీ, దీక్షిత, నిత్యశ్రీ, వేదశ్రీ, యషిక, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉమారాణి ఉపాధ్యాయులు సబిత, భాగ్యలక్ష్మి, శ్వేత, జ్యోతి, స్వర్ణలత, అన్నపూర్ణ, రవళి, స్వాతి, స్రవంతి, మహేష్ పాల్గొన్నారు.

## కాట్రపల్లి అంగనవాడి కేంద్రంలో ముందస్తు బతుకమ్మ సంబరాలు

అంగన్వాడీ టీచర్ యా



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలము లోని కాట్రపల్లి అంగన్వాడి 2వ కేంద్రంలో శనివారం ముందస్తు బతకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణలో అతిపెద్ద మహిళల పండుగ బతుకమ్మ పండుగ అని బతుకు నిచ్చే పండుగ బతుకమ్మ అని మహిళలు ఎంతో భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పండుగను తొమ్మిది రోజులు ఆడి పాడి చెరువులలో నిమజ్జనం చేస్తారని, రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ రాష్ట్ర పండుగగా గుర్తించడం సంతోషకరమని అన్నారు. అనంతరం విద్యార్థులతో బతుకమ్మలను నేర్పించి పండగ విశిష్టతను వారికి తెలిపారు. విద్యార్థులకు గోరింటాకును పెట్టి గాజులు వేసి పండుగ నిర్వహించారు.కార్యక్రమంలో టీచర్ యాకూబీ, మండల స్రవంతి, ఎల్లమ్మ, ఉమా, భవాని, కవిత, అప్స అప్స స్వాతికా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జీవననైపుణ్యాలను పెంపొందించుకోవాలి

– ప్రధానోపాధ్యాయులు విటోభ



**రాయపర్తి సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొత్తూరు ఉన్నత పాఠశాలలో శనివారం జ్యోతి స్ఫూర్తి కార్యక్రమంలో భాగంగా డిస్టిక్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలు పెంపొందిం చడానికి జీవితంలో ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి మార్గాలు చూపెడుతూ సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విఠోబా రిటైర్డ్ ఎంఈఓ నోముల రంగయ్య, విద్యా కమిటీ చైర్ పర్సన్ మాద సరిత, ఉపాధ్యాయులు బాబురావు, రమాదేవి, అరవింద్ కుమార్, పూర్ణచందర్, కందగట్లరమేష్, సర్వేశ్వర్, పూసూరి రమేష్ రమేష్. అనురాధ, రాజేశ్వరి, రజిత, నరేష్, కుమార్ మొదలగువారు హాజరయ్యారు. అనంతరం పాఠశాలలో పేరెంట్ టీచర్స్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తరగతి వారీగా ప్రథమ ద్వితీయ తృతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు బ్యాడ్జిలను అందించారు.

## విత్తనోత్పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) : రైతులు నాణ్యమైన విత్తనాలను తయారు చేసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు దామోదర రాజు శ్రావణి లు కోరారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలం లోని మహమ్మదాబాద్ గ్రామంలో శాస్త్రవేత్తలు



సరఫరా చేసిన వరి పెసర నాణ్యమైన విత్తన పంటలను పరిశీలించారు. నాణ్యమైన వరి పెసర విత్తనాల ఉత్పత్తిని రైతులే ఉత్పత్తి చేసుకొని ఇతర రైతులకు సరఫరా చేసుకోవాలన్నారు. అందులో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు ప్రభుత్వం ద్వారా 1638 వరి విత్తనాలను సరఫరా చేశారు. ఆ పంటలను శనివారం వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. పంటలపై సూడిదోమ నల్లి ఉన్నట్టుగా గుర్తించారు. వీటికి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని మందులు పిసకారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్తలు దామోదర రాజు, శ్రావణి, స్థానిక వ్యవసాయాధికారి వర్షిత, ఏఈఓ లు జయ, సైదులు, బి శివకుమార్, ఎం శశిబిందు, రైతులు ముత్యాల అంజయ్య, వెంకటరెడ్డి, గుండెబోయిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బత్తిని నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్

ఆత్మకూర్ (ఎం), సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి): మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గౌడ సంఘం అధ్యక్షులు బత్తిని నరేష్ వారి తల్లి కనకమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూకొన్ని రోజుల కిందట మృతి చెందింది. ఆమె మృతి విషయం



తెలిసిన గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్ శనివారం గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబానికి ధైర్యం చెప్పి, "గౌడ సంఘం ఎల్లప్పుడూ మీ కుటుంబానికి అండగా నిలుస్తుంది" అని భరోసా ఇచ్చారు. కనకమ్మ మరణం గ్రామంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల గౌరవ అధ్యక్షులు గడ్డం దశరథ గౌడ్, బిక్షపతి, అజముద్దీన్, రామ్ రెడ్డి, బత్తిని రాజు,వెంకటరెడ్డి, శంకరయ్య,మహేష్, పరశురాములు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో ముందస్తు బతకమ్మ వేడుకలు

నడిగూడెం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి: నడిగూడెం శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. రంగురంగుల పువ్వులతో





పేర్చిన బతుకమ్మలతో చిన్నారులు సందడి చేశారు. మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలియపరిచేందుకు ముందస్తు వేడుకలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ బుస సులోచన కరస్పాండెంట్ బుస్సా మహేష్ అన్నారు. విద్యార్థులు ఆసక్తితో 100కు పైగా బతుకమ్మలను పేర్చి ప్రత్యేక పూజలు అనంతరం స్థానిక చౌదరి చెరువులో కోలాట ప్రదర్శనతో నిమజ్జనోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సైదులు, సిరాజ్, రాంబాబు రజియా, మల్లికా, త్రివేణి నాగమణి, స్వప్న, సాజిదా ,వీర కుమారి, జ్యోతి, వైదేహి, విజయ, సుమలత పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన దైద రవీందర్

రామన్నపేట, సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి: మండలంలోని నీర్నాముల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ నోముల మారయ్య ఇటీవల మరణించారు. వారి దశదినకర్మకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. వీరి వెంట సుదర్శన్,సత్య ప్రకాష్,కొండల్ రెడ్డి, పర్వతాలు,యాదయ్య, యాదయ్య, శివ, విజయ్, నరసింహ, రమేష్, నరేందర్, శ్రీకాంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.



# ఛీ.. ఛీ.. ఇంత ఘోరమా..!

### కుళ్ళిపోయిన మాసం.. బూజు పట్టిన కూరలు
### ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటళ్లు,రెస్టారెంట్ లు
### అధికారుల తనిఖీ లో వెలుగు చూసిన భయంకర నిజాలు

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20,( ప్రజాజ్యోతి ): ప్రజల ఆరోగ్యాలను ఫణంగా పెట్టి... నిబంధనలు తుంగలోతొక్కి... లక్షలు దండుకుంటున్న హోటళు,రెస్టారెంట్లు రోజుల తరబడి నిల్వ చేసిన కుళ్ళిపోయిన మాంసం, బూజు పట్టిన కూరలకు మసాలాలు దట్టించి... అందంగా అలంకరించి... వినియోగదారుల ఆరోగ్యాలకు కన్నం పెడుతూ... వారిని రోగాల బారిన పడేలా చేస్తూ... తమ జేబులు దండిగా నింపుకుంటున్నారు. శనివారం మున్సిపల్ అధికారులు జరిపిన ఆకస్మిక తనిఖీలలో విస్తుపోయే భయంకర నిజాలు వెలుగు చూశాయి. ఎలాంటి మున్సిపాలిటీ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న రెస్టారెంట్లు, షాపులపై





కమిషనర్ జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని చింతపల్లి చౌరస్తా వద్ద ఉన్న శ్రీకృష్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ లో అపరిశుభ్ర వాతావరణము చూసి వంట గదిలో తనిఖీలు చేయగా కుళ్లిపోయిన మాంసం, బూజు పట్టిన కూరలు, కొన్ని రోజులుగా నిలువ చేసిన సాంబారు దర్శనమిచ్చాయి. దీంతో అధికారులు ఒక్కసారిగా ఖంగుతిన్నారు. దీంతో వాటిని సీజ్ చేసి ఆహార భద్రత అధికారులకు పంపించనున్నట్లు కమిషనర్ శ్రీనివాస్ తెలిపారు. అసలు ఆ రెస్టారెంట్ కి మున్సిపాలిటీ అనుమతిలే లేవని, ఎలాంటి పన్ను చెల్లించటం లేదని



గుర్తించిన అధికారులు 50 వేల రూపాయల జరిమానాను విధించి, రెస్టారెంట్ ను సీజ్ చేశారు.అనంతరం ఖలీల్ దాబాలో తనిఖీలు చేయగా అక్కడ కూడా నిల్వచేసిన మాంసం ఆహార పదార్థాలు దర్శనమివ్వడంతో 30 వేల రూపాయల జరిమానా విధించారు. రాష్ట్ర రహదారి పక్కనున్న కృష్ణపట్నం రెస్టారెంట్లో తనిఖీ చేయగా, అక్కడ ఎలాంటి నాసిరకం ఆహార పదార్థాలు లభించలేదు. మున్సిపాలిటీ కి చెందిన ఓ వ్యక్తి సదరు రెస్టారెంట్ యజమానికి ముందస్తు సమాచారం ఇవ్వడంతో, నిలువచేసిన ఆహార పదార్థాలు, మాంసాన్ని మరో చోటికి దాటవేసి జాగ్రత్త పడ్డట్లు మిగిలిన సిబ్బంది గుసగుసలాడుకోవడం గమనార్హం. అందమైన పేర్లతో,అధినాతన సౌకర్యాలతో చేసే రెస్టారెంట్లు వినియోగదారుల నుండి వేలాది రూపాయలు వసూలు చేస్తూ ప్రాణాలు హరించి వేసేలా కుళ్లిపోయిన మాంసం, నాణ్యతలేని ఆహార పదార్థాలను వడ్డిస్తూ ప్రజల జేబులను, ప్రాణాలను దో చేస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. జిల్లా మొత్తానికి ఫుడ్



సేఫ్టీ అధికారులు ఒక్కరే ఉండటంతో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మిర్యాలగూడ పట్టణంలో తనిఖీలు చేసిన దాఖలాలు లేవని, నెలవారి మామూళ్ల మత్తులో జోగుతూ పట్టించుకోవటం లేదనే ఆరోపణలు పట్టణ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు నిరంతరం తనిఖీలు చేసి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని కోరుతున్నారు.

## ఆడపిల్లలు పుట్టారని భార్యను గెంటేసిన ప్రబుద్ధుడు

### ఇంటిముందే పిల్లలతో భార్య ధర్నా

**తుంగతుర్తి, సెప్టెంబర్ 20, (ప్రజా జ్యోతి):** రెండవ కాన్పులో కూడా మళ్లీ ఆడపిల్ల పుట్టడంతో ఆ మహిళకు కష్టాలు మొదలయ్యాయి.. కొడుకు పుట్టలేదని సాకుతో ఒకవైపు అత్త మామ మరోవైపు భర్త ఈసడింపులు తోడు కావడంతో ఆ మహిళకు వారు పెట్టే ఇబ్బందులు గుదిబండ లాగా మారాయి. దీంతో నాకు వద్దు అంటూ గెంటేశారు. ఈ సంఘటన




తుంగతుర్తి మండల కేంద్రంలో చోటు చేసుకుంది. తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పేర్ల కుశలవ సుజాత దంపతుల కూతురు అనురాధ కు తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన మట్టిపల్లి నరసయ్య వెంకటమ్మ దంపతుల కుమారుడు మధు తో 2012 లో వివాహం జరిగింది.వీరికి ఇద్దరు ఆడపిల్లలు పుట్టే వరకు కాపురం సజావుగానే సాగింది. అప్పటి నుండి అత్తింటి వారి వేధింపులు మొదలయ్యాయి.ఆడపిల్లలు పుట్టారనే నెపంతో అత్తింటి వారు తమ కొడుకును విడిచి వెళ్లి పోవాలని మానసికంగా శారీరకంగా హింసించ సాగారు. భార్య భర్తల పంచాయతీ పోలీస్ స్టేషన్ నుండి పెద్దమనుషుల వరకు చేరింది. కానీ సమస్య పరిష్కారం కాలేదు. అలాంటి



పరిస్థితిపై తన పుట్టింటికి వెళ్ళిన అనురాధ శుక్రవారం తన అత్తగారింటికి ఇద్దరు బిడ్డలతో కలిసి రాగా మధు అతని తల్లిదండ్రులు ఇంట్లోకి రానివ్వకపోవడంతో ఇంటి ఆరుబయట రాత్రి తన ఇద్దరు బిడ్డలతో కలిసి ఇంటి ముందు న్యాయం చేయాలంటూ కూర్చుంది. దీంతో మాజీ ఎంపీటీసీ సిపిఎం మహిళా నాయకురాలు తాటి విజయమ్మ చొరవ తీసుకొని ఇంట్లోకి ప్రవేశించింది. ఇలా ఉండగా బాధిత మహిళ భర్త మధు గుట్టు చప్పుడు కాకుండా రెండో వివాహం చేసుకున్నాడని తెలియడంతో మహిళలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని బాధిత మహిళలకు న్యాయం చేయాలని కోరుతున్నారు. మొదటి భార్య సమస్య పరిష్కారం కాకుండానే చట్ట వ్యతిరేకంగా రెండో వివాహం చేసుకున్న మధును చట్ట రీత్యా శిక్షించి బాధిత మహిళలకు న్యాయం చేయాలని మహిళలు పెద్ద ఎత్తున కోరుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. సమస్య పెద్ద దవుతుండడంతో పోలీసుల సమక్షంలో తన మామ మట్టిపల్లి వెంకటయ్య స్వయంగా ఇంటి తాళాలు తీసి తన కోడలను మనమరాలను ఇంట్లోకి అనుమతించడమే కాకుండా తిరు పెద్దమనుషుల సమక్షంలో సమస్యను పరిష్కరించుకుంటామని పోలీసులకు అక్కడికి వచ్చిన ప్రజలకు హామీ ఇవ్వడంతో అక్కడి నుండి ప్రజలు వెళ్లిపోయారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

### ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు

నాంపల్లి, సెప్టెంబర్,20(ప్రజా జ్యోతి): ముందస్తు బతుకమ్మ సంబరాలను నాంపల్లి మండల కేంద్రంలోని గాంధీజీ విద్యాసంస్థల్లో ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గౌరీ దేవికి పూలమాలలు వేసి, పూజలు చేసి బతుకమ్మ వేడుకలు ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పండుగను తెలంగాణ ఆడపడుచులు వారి పుట్టింటిలో ఘనంగా జరుపుకుంటారని అన్నారు. ప్రకృతిని



ఆరాధిస్తూ,బంధాలు మరియు అనుబంధాలను గుర్తు చేసుకుంటూ ఆడపడుచులు తొమ్మిది రోజులపాటు పూలతో గౌరీదేవిని పూజిస్తారని, మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మగా ప్రారంభమై చివరి రోజు సద్దుల బతుకమ్మగా ముగుస్తుందని తెలిపారు. విద్యార్థినులు మహిళా ఉపాధ్యాయులు సాంప్రదాయ వస్త్రధారణతో, పూలతో అలంకరించుకొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రంగురంగుల బతుకమ్మలతో పాటలు పాడుతూ, నృత్యాలు చేశారు. బతుకమ్మ పండుగ పర్యావరణాన్ని ఆదరించే ఆచారానికి ప్రతీక అని పేర్కొన్నారు. సత్యం చెడుపై గెలిచే విజయదశమి సందేశం చక్కగా వివరించారు. గౌరీ మాత వేషధారణలో ఉన్న చిన్నారులు ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్లు కర్నాటి నాగరాజు, సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సామల వెంకటేశ్వర్లు, చిలుకూరి రామేశ్వరి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విస్తృత తనిఖీలతో హడలెత్తించిన మున్సిపల్ అధికారులు

### అనుమతులులేని, నిబంధనలు పాటించని పలు రెస్టారెంట్లు సీజ్
### మరికొన్నింటికి జరిమానా.. షోకాజ్ నోటీసులు
### నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు : కమిషనర్ శ్రీనివాస్

మిర్యాలగూడ, సెప్టెంబర్ 20,( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడ పట్టణంలో శనివారం ఆకస్మిక తనిఖీలతో మునిసిపల్ అధికారులు హడలెత్తించారు. నిబంధనలు,నాణ్యత ప్రమాణాలు పాటించని, అనుమతులు లేని పలు హోటల్లు రెస్టారెంట్లపై మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తనిఖీలు చేపట్టారు. పరిశీలనలో హోటళ్ల అనుమతులు, పన్ను చెల్లింపు లు, పరిశుభ్రత, ఆహార నాణ్యత, వంటశాల పరిస్థితులు మరియు ప్రాంగణాల శుభ్రతను తనిఖీ చేశారు. కొన్ని హోటళ్లు ట్రేడ్




లైసెన్స్ లేకుండా చాలామ ణి అవుతున్నాయని, కొన్ని హోటళ్ళు ఆస్తి పన్ను లేకుండా ఉండగా, మరికొన్ని ఆస్తి పన్ను బకాయిలు ఉ న్నాయన్నారు.కొంతమంది రెసిడెన్షియల్ ప్రాపర్టీలుగా అనుమతి పొంది వాణిజ్య ప్రయోజనాలకు మున్సిపాలిటీ అనుమతి లేకుండావినియోగిస్తున్నారని,కొన్ని హోటళ్లలో అపరిశుభ్రతా వాతావరణంలో ఆహారం తయారు చేసి అందిస్తున్నారని,ఆహార తయారీకి వినియోగించే ఆహార పదార్ధాలు నాణ్యత లోపించి ఉన్నట్లు గుర్తించారు.దీంతో ఈ ఉల్లంఘనల కారణంగా మున్సిపల్ అనుమతులు లేకుండా నడుస్తున్న, అపరిశుభ్రతా ఆహారం సరఫరా చేస్తున్న కొన్ని హోటళ్లు సీజ్ చేశారు. అలాగే బకాయిలు ఉన్నవి మరియు లైసెన్స్ లేకుండా వ్యాపారం సాగిస్తున్న, పరిశుభ్రత పాటించని కొన్ని హోటళ్లపై జరిమానాలు విధించారు అధికారులు.ముందుగా మద్రాస్ ఫిల్టర్ కేఫ్ ను సీజ్ చేయగా,చిల్ కేఫ్ రెస్టారెంట్ కు, టీ వనం కేఫ్ లకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. శ్రీ కృష్ణ ఫ్యామిలీ రెస్టారెంట్ కు 50 వేల రూపాయలు,ఎస్ ఎస్ ఎస్ రెస్టారెంట్ కు -20వేల రూపాయలు, ఖలీల్ ధాబా కు 30 వేల రూపాయలు,కృష్ణ పట్నం రెస్టారెంట్ కు 30 వేల రూపాయలు, దావత్ బిర్యాని హోబ్ కు 25వేల రూపాయలు జరిమానా విధించడం జరిగింది. విట్రోస్ మల్టీప్లెక్స్ థియేటర్లో ప్రాపర్టీ టాక్స్, ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని



హెచ్చరించడం జరిగింది. ముందస్తు అనుమతి లేకుండా నిర్మాణం చేపట్టిన సాయిరాం మోటార్స్ యజమాన్యాన్ని హెచ్చరించిన అధికారులు తాళం వేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ హోటల్, రెస్టారెంట్ యాజమాన్యాలు తక్షణమే చెల్లించవలసిన పన్నులు చెల్లించాలని, సరైన లైసెన్సులు పొందాలని, పరిశుభ్రతా ప్రమాణాలనుతప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.స్వచ్ఛమైన ఆహారము మిర్యాలగూడ పట్టణ ప్రజలకు అందించే ఉద్దేశంతో మున్సిపాలిటీ కఠిన చర్యలు కొనసాగిస్తుందని హెచ్చరించారు. హోటల్ యజమానులు మరియు పట్టణ ప్రజలు ఈ విషయం లో మున్సిపాలిటీ అధికారులకు సహకరించాలని కోరారు. నాణ్యత ప్రమాణాలు పాటించని హోటళ్లు, రెస్టారెంట్లపై ఫిర్యాదులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమము లో శానిటరీ ఇన్స్పెక్టర్లు వెంకట రమణ ,రవి తేజ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాంబయ్య, మున్సిపల్ మేనేజర్ జి. జ్ఞానేశ్వరీ, టౌన్ ప్లానింగ్ అధికారులు కె.అంజయ్య, చరణ్ తేజ, శంకర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బషీరాబాద్ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి.** కమ్మర్ పల్లి మండలంలోని బషీరాబాద్ జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కనుక గంగాధర్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల చదువులో తల్లిదండ్రుల సహకారం ఎంతో ముఖ్యమని, పాఠశాల స్థాయిలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలకు వారు చురుకుగా పాలుపంచుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ప్రతిరోజూ పాఠశాలకు క్రమంగా హాజరుకావాలని, చదువులో వెనుకబడకుండ చూడలన్నారు. పాఠశాల అభివృద్ధికి సంబంధించిన అంశాలు, విద్యార్థుల ప్రగతి, మౌలిక సదుపాయాలపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎంసి వైస్ చైర్మన్ ప్రేమలత, సభ్యులు గిరిజ, రూపశ్రీ, విజయ, నాగమణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణహితంగా పండుగలు జరుపుకోవాలి

**కమ్మర్ పల్లి సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి.** రాబోవు దసరా, దీపావళి పండుగలు పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోనాపూర్ ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్ పాఠశాలలో జరిగిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెలవులలో బతుకమ్మ కోసం వివిధ రకాల పువ్వులు ,ఆకులు సేకరించినప్పుడు వాటి యొక్క శాస్త్రీయ నామాలు కూడా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకోవాలని , ఆల్బమ్ తయారు చేయాలని, వర్షాకాలం కావడంతో కుంటలు, చెరువులు వాగుల దగ్గరకు వెళ్ళినప్పుడు ఇతర పర్యవేక్షణలో మాత్రమే వెళ్లాలని, మైనర్ బాలురు వాహనాలు నడపవద్దని తెలిపారు. సెలవుల తర్వాత యస్ ఏ పరీక్షలు ఉండడంతో పదవతరగతి విద్యార్థులు కనీసం మూడు గంటలు, మిగతా తరగతుల విద్యార్థులు కనీసం ఒక గంట పాటు చదువుకునే విధంగా చూడాలని తల్లిదండ్రులకు తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయులుగా ఎంపికైనందున కోనాపూర్, వాసన గట్టు తండా, కొత్తచెరువు తండా తదితర గ్రామాల నుండి హాజరైన తల్లిదండ్రులు రాంప్రసాద్ ను సన్మానించారు

### దోమలకునిలయంగా
## కమ్మర్‌పల్లి సర్కార్ దవాఖాన
– లోపించిన పరిశుభ్రత

**కమ్మర్‌పల్లి సెప్టెంబర్ 20,ప్రజా జ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వం ఫ్రైడే డ్రై డే లాంటి పరిశుద్యం పై అనేక కార్యక్రమలు చేస్తున్నా కమ్మర్ పల్లి సర్కార్ దవాఖాన మాత్రం దోమలకు నిలయంగామారింది. దవాఖాన లోపాల వర్షపు నీరు కుంట ల మారింది. నీరు నిల్వ ఉండటం వలన దోమలు చేరి రోగాల బారిన పడే అవకాశాలు వున్నాయి. దవాఖాన బయట, లోపల ఆవరణలో చెత్త, పిచ్చి మొక్కలకు నిలయం గా మారింది. వైద్యఅధికారి, సిబ్బంది ఒక వైపు గ్రామలలో ఇంటిఇంటికి తిరుగుతూ పరిశుభ్రత, నీరు నిల్వ చేయవద్దు అని రోగాలు వస్తాయని చెపుతూనే మరో వైపు తాము పని చేసే దవాఖానే నీళు నిల్వ తో దోమల కు, రోగాలకు నిలయం గా వుంది.

### మోర్తాడ్ ప్రభుత్వ డిగ్రీ
## కళాశాలలో బతుకమ్మ సంబరాలు



**మోర్తాడ్ సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి)** మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను నిర్వహించమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి పెద్దన్న తెలిపారు. కళాశాలలోని అన్ని గ్రూపు విద్యార్థినులు బతుకమ్మను పేడ్చినారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పూలను పూజించే బతుకమ్మ పండుగఅని పర్యావరణ హితమైనదని సహజనుల కలిసి ఆనందోత్సవాలతో నిర్వహించుకునేదని బతుకమ్మ చిత్తుచిత్తుల బొమ్మ బతుకమ్మ ఉయ్యాలంటూ పాటలు పాడి సత్తుపిండి పులాహారం నైవేద్యం సమర్పించుకొని నృత్యాలు కేరింతలతో పూజ చేసి భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం భూపతి డాక్టర్ దశరథ్ కళాశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఘనంగా వేద సాయి చంద్ర మౌర్య 42 వ జయంతి



**మోర్తాడ్ సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి )** మోర్తాడ్ మండల కేంద్రంలో జ్యోతిబాపూలే విగ్రహం వద్ద టియుఎఫ్ మండల ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమకారుడు కవి రచయిత గాయకుడు వేద సాయి చంద్ర మౌర్య 42వ జయంతి సందర్భంగా శనివారం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎం గంగాధర్ ప్రధాన కార్యదర్శి డి బాబురావు కార్యవర్గ సభ్యులు ఎం రవి కవి రాజా తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయులు





**నిజామాబాదు రూరల్: సెప్టెంబర్, 20 (ప్రజా జ్యోతి)** ఉత్తమ అవార్డులు పొందిన ఉపాధ్యాయులు. నిజామాబాద్ రూరల్ సిరికొండ మండలం పెద్ద వాల్గోట్ గ్రామంలోని మ్యాక్స్‌ఫోర్డ్ స్కూల్ ఉపాధ్యాయులు తిరుమల, రజితలకు ఉత్తమ ఉపాధ్యాయురాలు (బెస్ట్ టీచర్) అవార్డులు లభించాయి. ఈ అవార్డులను ట్రస్మ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, రూరల్ ఎమ్మెల్యే డా. భూపతి రెడ్డి, అర్బన్ ఎమ్మెల్యే దన్పాల్ సూర్యనారాయణ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో కీలకమని, భవిష్యత్ తరాలకు మార్గదర్శకత్వం వహిస్తున్నారని అభినందించారు. విద్యారంగంలో విశేష కృషి చేసినందుకు తిరుమల, రజితలను పురస్కారంతో సత్కరించడం గర్వకారణమని పేర్కొన్నారు.

## ఆరోగ్య సేవలు సులభముగా అందేలా చేయడం

**బాల్కొండ ఆర్ సి సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** –నిజామాబాద్ జిల్లా భీంగల్ మండలం లో ముచ్కూర్ గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ జిల్లా జిల్లా వైద్యాధికారిని ఆదేశాల మేరకు సప్తనారి స శక్తి పరివార్ అభినయ్ 2025 కార్యక్రమంలో భాగంగా జాతీయ ఆరోగ్య ముఖచిత్రాన్ని మారుద్దాం. దేశవ్యాప్తంగా వైద్య ఆరోగ్య క్యాంపు నిర్వహించి ఎనిమిదవ జాతీయ పోషణ మనప్రారంభం ప్రధానమంత్రి మాతృ నందున పథకం కింద ప్రసూతి ప్రయోజనాలను పంపిణీ చేద్దాం మహిళలకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది మహిళలకు ప్రత్యేక ఆరోగ్య సేవలు అందించడం ఈ ఎన్ టి నేత్ర పరీక్ష రక్తపోటు రక్త లోపం చక్కెర దంత పరీక్ష నోటి రొమ్ము గర్భాశయం ముఖ్య ద్వారము క్యాన్సర్ పరీక్షలు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు రక్తహీనత పరీక్షలు టెలి మనస్ సేవలు టీవీ పరీక్ష ఆరోగ్య సేవలు సులభముగా అందేలా చేయడం మత శిశు సంరక్షణ ఎం సి పి కాడు ప్రధానమంత్రి మాత్రా వందన కార్యక్రమంలో పేరు నమోదు సికిల్ సెల్ కార్డ్ పోషణ ట్రాక్టర్ లో లబ్ధిదారుల రిజిస్ట్రేషన్ స్థానికంగా లభించే ఆహారం గురించి తెలపడం శిశు సంరక్షణ శిశువు బాలల ఆహార పద్ధతులు డాక్టర్ శివ శంకర్ డాక్టర్ శ్వేత డాక్టర్ శుభ కర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది ప్రత్యేక అధికారి డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ రమేష్ హెచ్ ఈ ఓ సాయన్న రవి ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది ఏ ఎన్.ఎం ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

### లింబాద్రిగుట్ట జాతరకు
## పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలి
– నిజామాబాద్ సిపి పి సాయి చైతన్య









**నిజామాబాదు రూరల్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, శనివారం భీంగల్‌లోని లింబాద్రి లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం రాబోయే లింబాద్రిగుట్ట బ్రహ్మోత్సవాలు శాంతియుతంగా, విజయవంతంగా జరగడానికి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ ప్రత్యేకంగా ఆజ్ఞలను జారీచేశారు. భక్తుల రాకపోకలు సాఫీగా సాగేందుకు ట్రాఫిక్ డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలి. పార్కింగ్ స్థలాలను సక్రమంగా ఏర్పాటు చేసి, భక్తులు సులభంగా గమ్యస్థానానికి చేరుకునేలా చూడాలి. తాగునీరు, వైద్య సహాయం, లైటింగ్ వంటి ప్రాథమిక సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. భక్తులకు స్నేహపూర్వకంగా మార్గదర్శనం చేయాలని, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా బలోపేతం చేయాలని పోలీస్ సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖ, స్థానిక సంస్థల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ సీఐ శ్రీ సత్యనారాయణ, ఎస్సై శ్రీ సందీప్, ఆలయ ప్రధాన అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

### మహేష్ కుమార్ గౌడును
## కలిసిన టిపిసిసి మాజీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్



**బీర్కూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** టీపీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్సి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని, టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యదర్శి అబ్దుల్ అహ్మద్ హైద్రాబాద్ లోని గాంధీభవన్ లో కలిసి వారికి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ సందర్భంగా అబ్దుల్ అహ్మద్ మాట్లాడుతూ... బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ అధ్యక్షులు అయ్యిన తరువాత ప్రతి రోజు ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలు తీర్చడం కొరకు గాంధీ భవన్ లో ఏర్పాటు చేసినటువంటి ప్రజా పాలన, ప్రజల సమస్యలు ప్రజలే స్వయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వివిధ సంస్థల కార్పొరేషన్ ల ఛైర్మెన్లు, అధికారులు, ఎప్పటికపుడు ప్రజల సమస్యల పరిష్కారం చేయడం, ప్రజలు గాంధీ భవన్ కు వెలితే మాకు న్యాయం, జరుగుతుంది, మా సమస్యలు పరిష్కారం అవుతాయనే విధంగా ప్రజా ప్రతినిధులను సమస్యలు వెంటనే పరిష్కరించాలానే కార్యాచరణతో ఒక వైపు పార్టీని, మరో వైపు ప్రభుత్వం నుండి ప్రజలకు సంక్షేమం ఫలాలు అందించడం లో సక్సెస్ అయ్యారని అబ్దుల్ అహ్మద్ అన్నారు. ప్రస్తుతం బాన్సువాడ నియోజకవర్గం వైపు ప్రత్యేక దృష్టి పెట్టి ఇప్పుడు జరుగుతున్న రాజకీయా పరిస్థితులను సమీక్షించాలని మహేష్ కుమార్ గౌడ్ ని కోరానని తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాలలో
## ముందస్తు బతుకమ్మ సంబరాలు



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)** మండలంలోని దేశాయిపేట గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. బతుకమ్మలను అందంగా పేర్చి మహిళలు, ఉపాధ్యాయినులు, విద్యార్థినులు కలిసి సంప్రదాయ బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలాడుతూ సంబరాల్లో పాల్గొన్నారు. స్థానికులు కూడా హాజరై వేడుకలను ఆనందించారు.

## పోచారంపై ఎలమంచలి ఘాటు విమర్శలు!



**బాన్సువాడ ఆర్ సి సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి)** పోచారం శ్రీనివాస్ రెడ్డి ఏ పార్టీలో ఉన్నాడో స్పష్టత ఇవ్వాలని రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఎలమంచిలి శ్రీనివాసరావు నిలదీశారు. శనివారం వర్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోచారం ఆయన కొడుకులు భారీ అవినీతికి పాల్పడ్డారని టిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంట్రాక్టులు పైరవీలు ఇతర దోపిడీలకు పాల్పడ్డారని ఆరోపించారు. టిఆర్ఎస్ లో ఉండి అన్ని పదవులు అనుభవించి పార్టీకి ద్రోహం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి చరిత్రహీనులుగా నిలిచిపోయారని శ్రీనివాసరావు ఆరోపించారు. ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి జీవన్ రెడ్డి బాజిరెడ్డి లపై భాస్కర్ రెడ్డి ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. సహకార బ్యాంకును అవినీతి రూపంలోకి నెట్టివేసిన ఘనత భాస్కర్ రెడ్డికే దక్కిందన్నారు. ఆధిపత్యం డైరెక్టర్లను చులకన భావంతో చూడడం వల్లనే డిసిసిబి అధ్యక్షుడి పై అవిశ్వాసం డైరెక్టర్లు పెట్టారని దానిలో ప్రశాంత్ రెడ్డి ప్రమేయం లేదని ఎలమంచిలి అన్నారు. అధికార దాహం అవినీతి కొరకే పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారని ఏ ఎండకు.. ఆ గొడుగు పట్టే ఊసరవెల్లి స్వభావం పోచారందని ఎలమంచిలి ఆరోపించారు. కామారెడ్డి జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు అంజిరెడ్డి కోటగిరి మాజీ ఎంపీపీ శ్రీనివాసరావు మోచి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాము కాటుతో మూడేళ్ల బాలుడు మృతి



**నిజాంసాగర్ ప్రజా జ్యోతి సెప్టెంబర్ 20** పాము కాటుతో మూడేళ్ల బాలుడు మృతి చెందిన ఘటన మహమ్మద్ నగర్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం... మాచారెడ్డి మండలానికి చెందిన రాజమణి తన తల్లిగారి ఇల్లు ఆయిన మహమ్మద్ నగర్ కు కొడుకుని తీసుకొని ఈనెల 12న వచ్చింది. ప్రతిరోజు మాదిరిగానే రాత్రి తిని పడుకున్నా తర్వాత ఈనెల 18న తెల్లవారు జామున కొడుకు భాస్కర్ (3)కు పాము కాటు వేసింది. వెంటనే కుటుంబ సభ్యులు భాస్కర్ ను బాన్సువాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 19న మధ్యాహ్నం మృతి చెందాడని బాలుడి తండ్రి గంగుల నర్సింలు నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు.

### ఆర్ఆర్ హైస్కూల్లో
## అంబరాన్ని అంటిన బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 20. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని ఆర్.ఆర్ హై స్కూల్లో బతుకమ్మ పండుగ ఉత్సవాలు శనివారం ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏట నిర్వహించే బతుకమ్మ పండుగ ఉత్సవాలలో భాగంగా విద్యార్థినిలు, ఉపాధ్యాయులు బతుకమ్మ సంబరాలు ఆటపాటలతో అందరినీ ఆకట్టుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏటా నిర్వహించే బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ ఉత్సవాలలో విద్యార్థులకు సెలవు దినాలు ప్రకటించడంతో పాఠశాలలో బతుకమ్మ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఆకర్షణీయమైన వస్త్రాలు ధరించి భక్తిశ్రద్ధలతో తీరొక్క రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. బతుకమ్మ, పాటలతో నాట్య నృత్యంలో అందర్నీ ఆకట్టుకున్నారు. మొత్తానికి విద్యార్థినిలు చదువులోనే కాకుండా బతుకమ్మ ఆటపాటలతో మొత్తానికి అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి. నరేందర్ రెడ్డి ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

### కామరెడ్డి మండలం
## పరిధిలోని పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు



**కామారెడ్డి రూరల్ సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండల కేంద్రంలోని ఇస్రోజీవాడి గర్గుల్ లింగాపూర్ లింగంపల్లి రాఘవపూర్ పాత రాజంపేట వివిధ పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆడి పాడారు పాఠశాల హెడ్మాస్టర్లు మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు టీచర్ రంజిత శ్రీశైలం జ్యోతి మమత ఈ వేడుకల్లో పాల్గొన్నారు బతుకమ్మ తెలంగాణ పూల జాతరని మహిళల ఆత్మగౌరవం ప్రతి పని ప్రకృతిని పూజించే పండగని అన్నారు

## మహిళా సంఘానికి కుర్చీల అందజేత



**సదాశివనగర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామ మహిళ పరస్పర సహాయక సహకార పొదుపు పరపతి గ్రామ సంఘంలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎం.ఏ సలీం ముఖ్యఅతిథిగా హాజరై మహిళలకు సమాచార హక్కు చట్టం 2005, వివిధ మహిళ హక్కులు, చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర సలహాదారు కేతు రమణారెడ్డి మహిళా సంఘానికి 15 కుర్చీలు తన సొంత ఖర్చుతో అందజేశారు. ఈ సందర్భంగా మహిళా సంఘ అధ్యక్షురాలు అనురాధ, వివోఏ గంగమని తదితర మహిళలు కేతు రమణారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ సభ్యులను మహిళలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్ట జిల్లా సలహాదారులు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ స్పోర్ట్స్ పర్సన్ ఇక శ్రీనివాసరావు, ఇతర ప్రతినిధులు, ఐ కె పి సి సి అంజగౌడ్, కార్యదర్శి ఎడ్ల సావిత్రి, కోశాధికారి అస లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కూచన్‌పల్లి పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలు




మెదక్ ( ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 20 : హవేలీ ఘనపూర్ మండల పరిధి లోని ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో విద్యార్థులచే ముందస్తుగా బతకమ్మ సంబరాలు. విద్యార్థులచే బతుకమ్మలు పేర్చి బతుకమ్మ ఆడడం జరిగింది తెలంగాణ సాంస్కృతిక పండుగ అయిన బతుకమ్మ పండుగను విద్యార్థులు జరుపుకోవడం అభినందనీయమని పాఠశాల ప్రధానో ంపాధ్యాయులు మధు మోహన్ అన్నారు. తెలంగాణలో కులమత బేధాలకు కావు లేకుండా అన్ని వర్గాల వారు జరుపుకునే పండుగ ని పాఠశాల ప్రధానోపాధ్యా యులు విద్యార్థులు ఉద్దేశించి అన్నారు. మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తర్వాత ప్రధానోపాధ్యా యులు బహుమతులు అందజేశారు. తర్వాత జరిగిన కార్యక్రమంలో బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించడం జరిగింది. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ యొక్క ప్రాముఖ్యత మరియు తెలంగాణలో బతుకమ్మ యొక్క ప్రాముఖ్యతను చాలా ఉందని ఆయన వివరించడం జరిగింది ముఖ్యంగా మహిళలకు అన్ని పండుగలు కంటే బతుకమ్మ పండుగ చాలా పెద్ద పండుగని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉపాధ్యాయులు సంతోష్ కుమారి, కృష్ణవేణి, గంగమని. సీనియర్ ఉపాధ్యాయులు శివరాజు మరియు ఉపాధ్యాయ బృందం. మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరం

– జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్



మెదక్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 20: దసరా పండగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు కీలక సూచనలు చేశారు. దసరా పండగ సందర్భంగా పాఠశాలలు, కళాశాలలకు సెలవులు రావడం వలన అనేక మంది తమ ఊర్లకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తున్నారు. ఈ సందర్భంలో ప్రజల భద్రత, ఆస్తి రక్షణ కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని జిల్లా ఎస్పీ సూచించారు. బంగారు నగలు, నగదు వంటి విలువైన వస్తువులను బ్యాంకు లాకర్‌లో భద్రపరచడం మంచిది. ఊర్లకు బయలుదేరే ముందు పక్కింటి వారు లేదా నమ్మదగిన వ్యక్తులకు సమాచారం ఇవ్వాలన్నారు. రాత్రి సమయంలో ఇంటి లోపల మరియు బయట లైట్లు వెలిగించి ఉంచడం భద్రతకు సహాయపడుతుందన్నారు. ఇంట్లో సెంట్రల్ లాకింగ్ సిస్టమ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం మంచిది. సీసీ కెమెరాలను ఇంటర్నెట్‌కు అనుసంధానం చేస్తే, మొబైల్ ద్వారా ఎక్కడినుండైనా ఇంటిని పర్యవేక్షించవచ్చున్నారు. ద్విచక్ర వాహనాలు, కార్లను రోడ్లపై కాకుండా ఇంటి ఆవరణలోనే పార్క్ చేయాలి. వాహనాలకు హ్యాండిల్ లాక్, వీల్ లాక్ తప్పనిసరిగా ఉపయోగించాలి. తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాల కదలికలు గమనించిన వెంటనే 100 డయల్ చేయాలి లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సుదూర ప్రాంతాలకు ప్రయాణించే వారు తమ ఫోన్ నంబర్లు, చిరునామా వివరాలు సమీప పోలీస్ స్టేషన్‌లో నమోదు చేయాలి. తమ ప్రాంతంలో గస్తీ ఏర్పాటులో ప్రజలు సహకరించాలి. పోలీసుల మరియు సంబంధిత అధికారుల ఫోన్ నంబర్లు మొబైల్‌లో సేవ్ చేసుకోవాలి. ప్రతి ఒక్కరు భద్రతా నియమాలు పాటించి, అప్రమత్తంగా ఉండి, సురక్షితంగా మరియు ఆనందంగా పండగను జరుపుకోవాలని కోరుకుంటు న్నాము అని అన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి

– జిల్లా అడిషనల్ ఎస్పీ ఎస్ మహేందర్



మెదక్ (ప్రజాజ్యోతి ) సెప్టెంబర్ 20 : పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం, యూనిఫాం డ్రస్ కోడ్, మరియు విధుల పట్ల చూపుతున్న చురుకుదనాన్ని జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ సమీక్షించారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు ప్రతి శనివారం జిల్లా పోలీస్ సిబ్బందికి పరేడ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన పరేడ్‌కు హాజరైన జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ పరేడ్ లో సిబ్బంది యొక్క ఫిట్‌నెస్, క్రమశిక్షణ, టీమ్ స్పిరిట్ పెంపొందించడంలో ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ మార్గదర్శకత్వంలో ప్రతి పోలీస్ సిబ్బంది పౌరులతో మర్యాద, వినయంతో వ్యవహరించి ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలని సూచించారు. నేర నివారణ, శాంతిభద్రతల పరిరక్షణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రజా సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పరేడ్ అనంతరం సిబ్బందితో సమావేశమై వారి సంక్షేమానికి సంబంధించిన అంశాలను కూడా ఆయన పరిశీలించారు. జిల్లా పోలీస్ విభాగం ఎల్లప్పుడూ ప్రజా భద్రత కోసం కట్టుబడి ఉందని అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ స్పష్టం చేశారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

– మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు



సిద్ధిపేట, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గ్రామంలో ప్రజలకు చేరేలా చూడాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సూచించారు. సిద్ధిపేట జిల్లా నంగునూర్ మండలం నర్మెట్టలో ప్రభుత్వం నిర్మిస్తున్న ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించిన సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావును సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా కాంగ్రెస్ స్థానిక ఎన్నికల్లో సిద్ధిపేటలో విజయాన్ని సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తప్పెట శంకర్, మార్గ సతీష్ గౌడ్, బొమ్మల యాదగిరి, కలిముద్దీన్, పూజల గోపికృష్ణ, గయాజుద్దీన్, వహాబ్, అజ్మత్, మైపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్, చెంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళశాలలో సీటు సాధించిన నిరుపేద విద్యార్థి



రాయికోడ్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి) ఎన్ని కష్టాలు చుట్టుముట్టినా సరే మనం అనుకున్నది ఎప్పటికైనా సాధించాలి అన్న సంకల్పం ఉంటే ఎంతటి కష్టాన్నైనా దాటి గమ్యాన్ని చేరగలం అని ఈ విద్యార్థిని నిరూపించింది. నిట్లో టాప్ ర్యాంకు సాధించిన ఈ విద్యార్థిని విజయం గురించి తెలుసుకుందాం. సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం పిపడ్ పల్లి గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన పన్నిగారి సిమోహన్ సంగీత దంపతులకు కూతురు నిహారిక, కొడుకు ఆకాష్ వంశీ లకు జన్మించారు. తండ్రి బహుజనల కొరకు పోరాటం కొనగిస్తూ తల్లి గృహిణి కాగా నిహారికను రామక్కపెట్ లోని గురుకుల విద్యాలయంలో 6వ తరగతి 10వతరగతి వరకు చదివించారు. ఇంటర్ వికారాబాద్ లోని కొత్తగాడి గురుకుల కళాశాలలో చదివించారు. అనంతరం %చీజుజు ఖ+% పరీక్ష క్రాక్ చేసి కుటుంబంలో అవధులు లేని ఆనందాన్ని నింపింది. నిహారిక నీట్ పరీక్షలో 720 మార్కులకు 419 స్కోర్తో విజయం సాధించింది. సెంట్రల్ ర్యాంక్ 1,79,700 రాగా స్టేట్ ర్యాంక్ 3,549 సాధించింది. ఈ విషయం తెలియగానే రాయికోడ్ మండలంలోని ప్రజలందరూ ఆమెను అభినందనలతో ముంచెత్తుతున్నారు. నిహారిక ఇంటి ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రమే. తండ్రి పన్నిగారి మోహన్ బహుజనుల ఏకం కొరకు నిరంతరం పోరాటం సాగిస్తున్నారు. ఒకవైపు ప్రజలకు సేవాలందిస్తూ కుటుంబ భారాన్ని మోస్తూన్నారు. తన ఇంటి పరిస్థితులు బాగులేకపోయిన తనకుమార్తె మొదటి ప్రయత్నం లోనే నీట్ పరీక్షలో ఉత్తీర్ణత సాదించిందన్నారు. ఇప్పుడు తన కుమార్తె ఎంబీబీఎస్ చేయాలనే కలను సాకారం చేసుకుంటున్నాదన్నారు. నీట్ పరీక్షలో తన కుమార్తె విజయం సాధించడంతో ఆ తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. పన్నిగారి నిహారిక మీడియాతో మాట్లాడుతూ... ఇంటిలోని పరిస్థితులు ఘోరంగా ఉన్నాయి. అయిన పగలనక రాత్రనక కష్టపడి చదివాను. ఓటమిని ఎప్పుడు ఒప్పుకోలేదు. ఎంబీబీఎస్ డాక్టర్ గా పేదలకు వైద్య సేవలు అందిస్తాను అని తెలిపింది.

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆయుధ పూజలు



పటాన్ చెరు/ప్రజాజ్యోతి అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలో పటేల్ గూడా, కిష్టారెడ్డిపేట్ గ్రామాల్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో విజయదశమి విజయోత్సవం, ఆయుధ పూజా కార్యక్రమం శనివారం నిర్వహించారు పటేల్ గూడా బిహెచ్ఎల్ మెట్రో కాలనీలోని పంచముఖి హనుమాన్ దేవాలయం ఆవరణలో, కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ కాలనీ ఎలైట్ అపార్ట్‌మెంట్ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్వయంసేవకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమీన్ పూర్ బిజెపి మండల అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ హాజరైయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయదశమి పండుగ సమాజానికి ఐక్యత, ధర్మపాలనకు ప్రతీక. ధర్మమే గెలుస్తుందనే సత్యాన్ని ఇది గుర్తు చేస్తుంది. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవడం అవసరం" అని అన్నారు.



## లయన్స్ క్లబ్ సేవలను విస్తృత పరచాలి

– డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్ నాథ్ రావు




పటాన్ చెరు/ప్రజాజ్యోతి సేవ చేయాలంటే లయన్స్ క్లబ్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని, సమాజానికి సేవలు విస్తృతం చేయడంలో అందరూ ముందుకు రావాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్ నాథ్ రావు అన్నారు. జిన్నారం, గడ్డపోతారం మున్సిపాలిటీల్లో నూతనంగా ఏర్పాటైన లయన్స్ క్లబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణం కలిగి ఉండాలని, లయన్స్ క్లబ్ ద్వారా అందించే సేవలు సమాజానికి ఎంతో ఉపయుక్తంగా నిలుస్తాయని పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటైన క్లబ్‌లు విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టి, జిల్లాలోనే ఆదర్శవంతమైన క్లబ్‌లుగా ఎదగాలని సూచించారు. సేవ చేయడం ద్వారా కలిగే ఆనందం, సంతృప్తి మరెక్కడా దొరకదని ఆయన అన్నారు. కార్యక్రమంలో నర్సాపూర్ లయన్స్ క్లబ్ స్నేహబందు ఛైర్మన్ రాఘవేంద్రరావు, జనరల్ సెక్రటరీ అశోక్, ఇతర లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. జిన్నారం లయన్స్ క్లబ్ నూతనంగా ఏర్పాటైన జిన్నారం మున్సిపల్ లయన్స్ క్లబ్ చైర్మన్‌గా సీనియర్ జర్నలిస్ట్ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. సెక్రటరీగా గంగు రమేష్, ట్రెజరర్‌గా ప్రభాకర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా కరుణసాగర్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గడ్డపోతారం లయన్స్ క్లబ్ గడ్డపోతారం మున్సిపల్ లయన్స్ క్లబ్ చైర్మన్‌గా ప్రకాష్ చారి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా పెంటేష్, సెక్రటరీగా బాశెట్టిగారి శ్రీధర్, ట్రెజరర్‌గా దండే శ్రవణ్ బాధ్యతలు చేపట్టారు.

## విద్యార్థిని చితకబాదిన ఉపాధ్యాయుడు

చిన్నకోడూరు సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి): విద్యార్థి పై కక్షసాదింపు చర్యలో భాగంగా ఉపాధ్యాయుడు చితకబాదిన ఘటన మండల పరిధి ఇబ్రహీం నగర్ మోడల్ పాఠశాలలో జరిగింది. రామంచ గ్రామానికి చెందిన విద్యార్థి తల్లిదండ్రులు పావని పరశురామ్ ల కుమారుడు హర్షవర్ధన్ మోడల్ పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. గురువారం నాడు సలీం అనే ఉపాధ్యాయుడు తమ కుమారుడిపై అకారణంగా చేసుకొని గాయపరించాడన్నారు. గతంలో కూడా సదరు ఉపాధ్యాయుడు తమ కుమారుడి పై చేయి చేసుకోగా గాయం జరిగిందని జరిగిన విషయంపై ప్రిన్సిపాల్ కి పిర్యాదు చేశామని అప్పటి నుంచి తమ కుమారుడిపై కక్ష సాధింపుకు దిగుతున్నాడన్నారు. పదే పదే హర్షవర్ధన్ పై చేయి చేసుకోవటంతో మండల విద్యాధికారి యాదవ రెడ్డి కి పిర్యాదు చేశామని తెలిపారు. ఈ విషయమై ఎంఈవో యాదవ రెడ్డి వివరణ కోరగా విద్యార్థి పై విచక్షణ రహితంగా చేయి చేసుకోవటం బాధాకరమన్నారు. గతంలో కూడా విద్యార్థి పై చేయి చేసుకుని గాయ పరిచినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ ఘటనపై జిల్లా విద్యాధికారి కి తెలిపి ఉపాధ్యాయుడి పై తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్




పటాన్‌చెరు/ప్రజాజ్యోతి పటాన్‌చెరు డివిజన్ పరిధిలో పలు కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ శనివారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజలతో మాట్లాడుతూ కాలనీల్లో జరుగుతున్న పనులను సమీక్షించారు. జెపి కాలనీలో ఇటీవల ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ స్తంభాలను విద్యుత్ శాఖ అధికారి డిఇ భాస్కరరావు, ఏఈ జగదీష్, ఎలక్ట్రికల్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. అనంతరం శిశు మందిర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న సిసి రోడ్డు పనులను పరిశీలించారు,పనుల నాణ్యతను కచ్చితంగా పాటిస్తూ, సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

## వేద పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



కొండపాక సెప్టెంబర్ 20 ...ప్రజా జ్యోతి ....మండల కేంద్రమైన కుక్కునూరు పెల్లి వేద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం నాడు ముందస్తు బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. రేపటినుండి బతుకమ్మ పండుగ సందర్భంగా పాఠశాలలకు సెలవులు ఇచ్చారు .పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రేపటి నుండి పాఠశాలకు 10 రోజుల వరకు రావడం కుదరదు పాఠశాలలో ఒకటి నుండి 10వ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థినిలు ఉపాధ్యాయులతో కలిసి ముందస్తుగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. సంబరాలలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బతుకమ్మ సంబరాలు



ప్రజాజ్యోతి,వర్గల్: మండలల్లోని గురుకులాలు, పాఠశాలల్లో శనివారం ముందస్తు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. వర్గల్ హై స్కూల్ లతో పాటు మండల పరిషత్ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకులు ఉత్సాహంతో పాల్గొన్నారు. అంతా కలిసి పూలతో బతుకమ్మలను తయారు చేశారు. బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. చిన్నారుల ఆటపాటలతో ప్రాంగణంలో పండగ వాతావరణం నెలకొంది.

## ఇందూరులో పైతాన్ ప్రోగ్రామింగ్ పై అవగాహన సదస్సు

సిద్ధిపేట అర్బన్ , సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి): ఇప్పటి ఆధునిక టెక్నాలజీ లో మిషన్ లర్నింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డాటా సైన్స్ వంటి రంగాలకు విశేషమైన ప్రాధాన్యం ఏర్పడిందని , వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచి, భవిష్యత్తులో ఉద్యోగావకాశాలను పొందడానికి ఎంతో ఉపయోగపడతాయని ఇందూర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వి .పి రాజు తెలిపారు. శనివారం ఇందూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ లో బీటెక్ విద్యార్థులకు భవిష్యత్తు అవకాశాలను పరిచయం చేస్తూ మిషన్ లర్నింగ్ యూజింగ్ పైతాన్ ప్రోగ్రామింగ్ అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ , అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాటా సైంటిస్ట్ సందీప్ విద్యార్థులకు పైతాన్ ప్రోగ్రామింగ్ ఆధారంగా మిషన్ లర్నింగ్ ప్రాథమిక అంశాలపై సమగ్ర అవగాహన కల్పించారు. అనంతరం రియల్ టైమ్ ప్రాజెక్టులలో పైతాన్ ఉపయోగం, అడ్వాన్స్ ప్రోగ్రామింగ్, డేటా ప్రాసెసింగ్ టెక్నిక్స్, అల్గోరిథమ్స్ వాడుక తదితర అంశాలను ఉదాహరణలతో వివరించారు. విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని అనేక ప్రశ్నలు అడగడం ద్వారా చర్చలు చురుగ్గా సాగాయి. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ పరశురాములు మాట్లాడుతూ, ఈ తరహా వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో కొత్త ఆలోచనలను, ఆవిష్కరణలను ప్రోత్సహిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రితీష్ ఠాకూర్, నూరుద్దీన్ బాబా, చైతన్య, శిరీష , ప్రోగ్రామ్ పబ్లిక్ రిలేషన్స్ బాధ్యతలను మిస్టర్ బొడ్డు రఘు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు

- తీరొక్క పూలతో దర్శనమిచ్చిన పూల బతుకమ్మలు
- విద్యార్థులకు శుభాకాంక్షలు చెప్పిన ప్రిన్సిపల్ డాక్టర్ ఎ.వసంత కుమారి




**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుచేసే పండగలో అత్యంత పవిత్రమైన పండుగగా దసరా ముందు నిర్వహించే నవరాత్రి ఉత్సవాలలో తీరొక్క పూలతో అందంగా తయారుచేసిన బతుకమ్మలతో ఉత్తేజ వంతంగా వేడుకలు జరుపుకుంటామని పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ వసంతకుమారి వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటుచేసిన బతుకమ్మలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం ఆమె మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఆడపడుచులు తెలంగాణ సాంప్రదాయాన్ని మైమరిపించేలా బతుకమ్మ సంబరాలు జరుపుకోవడం సంతోషకరమన్నారు. కళాశాల ప్రాంగణంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వసంత కుమారి విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆట పాటలతో అందర్నీ ఉత్తేజపరిచారు. ఈ కార్య క్రమంలో స్థానిక కలశాల అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రధాని మోదీ జన్మ దిన కార్యక్రమాల భాగంగా చిత్ర లేఖన పోటీలు...

- విజేతలకు బహుమతులు అందజేసిన నీరటి అనుసుయా శ్యామ్ సుందర్



**పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మ దినం సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలలో భాగంగా గురువారం నిర్వహించిన చిత్ర లేఖన పోటీలలో రూఫ్ ఖాన్ పెట్ గ్రామ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా శనివారం చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బిజెపి మండల అధ్యక్షురాలు నీరటి అనుసుయా శ్యామ్ సుందర్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా నీరటి అనుసుయా శ్యామ్ సుందర్ మాట్లాడుతూ ప్రపంచం మెచ్చిన మన ప్రియతమా నాయకుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం మన పాఠశాలలో ఈ కార్యక్రమం జరుపుకోవడం నాకు చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అదేవిధంగా ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు అందరికీ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలయ్య, రామ, ఆంజనేయులు అలాగే ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు.

# "గాంధీ నగర్ ఐలా" అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుంది

- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** 127 - రంగారెడ్డి నగర్ డివిజన్ "గాంధీ నగర్ ఐలా" నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకా నంద్ మాట్లాడుతూ... గాంధీ నగర్ పారిశ్రామికవాడ నూతన కార్యవర్గం సభ్యులకు నా అభినందనలు. పారిశ్రామిక వాడలోని మౌళిక వసతుల కల్పనకు, అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా ఛైర్మన్ పి. స్వామి గౌడ్, కార్యదర్శి వి. రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి టి.సుధాకర్, సభ్యులు వై.జగదీష్, ఎం.సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివార్జున్, భద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మన సంస్కృతిని మనం కాపాడుకుందాం

సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** తెలంగాణా కు మాత్రమే సొంతం అయ్యిన పూలతో పేర్చి పండుగలా జరుపుకునే బతుకమ్మ నాడు ప్రజల నోటితో,అనుభవంతో మంచి పాటలు పాడి బతుకమ్మ జరుపుకొని కుటుంబంలో, సమాజంలో జరిగిన సంఘటనలను నెమరువెసుకొని బతుకమ్మ ఆడేవారని కానీ నేడు పాశ్చాత్య, ఉత్తరధి సంస్కృతి పాటలు, దండియా ఆడుకుంటూ అసలు పండుగ ఉద్దేశ్యం మారుతుందని కావున ప్రజలు బతుకమ్మ పండుగ సందర్భంగా మన జానపదాలు పాడుకుంటు మన సంస్కృతిని కాపాడాలని పత్రిక ప్రకటన ద్వారా కోరడం జరిగింది.

# లబ్ధిదారులకు మూడు లక్షల యాభైవేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఈగ కిష్టయ్య, ఈగ రమ, మాదాస్ విజయ, పరుశ బాలమల్లేశ యాదవ్, రూపావతి సాసుపల్లి, యేశాల కృష్ణవేణి, సింగిరెడ్డి రమాదేవి గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి ఈరోజు తన నివాసం వద్ద మూడు లక్షల యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు. ప్రజాపాలనలో పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్య మంత్రి, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, పెద్ద అంజి యాదవ్, బాలకృష్ణారెడ్డి, ఆరిఫ్, మక్బుల్ బాయ్, సురేష్ రెడ్డి మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ విజయ దుర్గ నగర్ కాలనీ (జీపీర్ లేఔట్) సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా రూ. 38 లక్షల సీసీ రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షులు సురగాని వీరబాబు గౌడ్, కమిటీ అధ్యక్షులు అంబారెడ్డి వంగల,రాకేష్ రెడ్డి సంకెపల్లి, మురళి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, మెడ వెంకట్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, ఎ.విరెడ్డి, విజయ్ కుమార్,సందీప్ రెడ్డి, హరీష్, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సురేందర్ కుమార్, గూడూరు మురళి కృష్ణ, సుబ్రహ్మణ్యం (సుబ్బు), యుగంధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకువిద్యుత్ అందించడమే విద్యుత్ అధికారుల లక్ష్యము జగదీర్ గుట్టవిద్యుత్ సబ్స్టేషన్ ఏఈ సిహెచ్ రాధా కిషన్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** జగదీర్ గుట్ట మగ్దుమ్ నగర్ లో వినియోగదారుల ఇంటింటికి తన బృందంతో తిరిగి విద్యుత్తు సమస్య జగద్గిరి గుట్ట సబ్ స్టేషన్ బృందం విద్యుత్ సబ్స్టేషన్ ఏఈ సిహెచ్ రాధా కిషన్ రెడ్డి వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా కాంగ్రెస్ ఐ ఎన్ టి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అఖిల భారత రాష్ట్రీయ దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షులు గూడ ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం నిరుపేదలకు ఉచిత విద్యుత్తు అందిస్తున్న రూ ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలవద్దకే అధికారులు వచ్చి సమస్యలు పరిష్కరించడం సంతోషమని అన్నారు ఈసందర్భంగా జగద్గిరిగుట్ట విద్యుత్ సబ్స్టేషన్ ఏఈ సిహెచ్ రాధా కిషన్ రెడ్డి తన బృందం రాకేష్ శ్రీనివాసరావు నవీన్ రెడ్డి సమస్యలు అడిగి పరిష్కరించారు వినియోగదారులు సమస్యలు ఉంటే అధికారులు పరిష్కరిస్తారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం వినియోగదారులకు అందుబాటులో ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు జయమ్మ జ్యోతి తదితరులు పాల్గొన్నారు సిబ్బందితో వినియోగదారుల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు విద్యుత్ అధికారులు వినియోగదారుల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకోవాలని ప్రభుత్వ ఆదేశాలను సారం.

# పది రూపాయల కాయిన్ గొంతులోకి వెళ్లి బాలిక మృతి



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** పొరపాటున ఓ బాలిక అనుకోకుండా పది రూపాయల కాయిన్ గొంతులో వేసుకొని ప్రాణాలను కోల్పోయిన సంఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పోచంపల్లి మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన జ్యోతి, శేఖర్ దంపతులు వృత్తిరీత్యా కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.వారికి ఇద్దరు మగ పిల్లలు,ఒక ఆడపిల్ల సంతానం,ఈ క్రమంలో గురువారం తమ కూతురు నిహారిక(11) ఇంటి వద్ద ఆడుకుంటూ పొరపాటున పది రూపాయల కాయిన్ గొంతులో వేసుకుంది. విషయం తెలుసుకున్న బాలిక తల్లిదండ్రులు చికిత్స కోసం సదరు బాలికను పోచంపల్లి మండల కేంద్రంలోని ఒక ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తీసుకు వెళ్ళమని సూచించడం జరిగింది.దీంతో వెంటనే వారు బాలికను వనస్థలిపురం హుడా సాయి నగర్ కమాన్ వద్ద గల తన్వి హాస్పటల్లో బాలికను చేర్పించగా చికిత్స చేసి పది రూపాయల కాయిన్ ను బయటకు తీయడం జరిగింది. మనసుటి రోజు శుక్రవారం ఉదయం బాలికను డిశ్చార్జ్ చేయడంతో వారు తమ గ్రామానికి వెళ్ళిపోయారు. తమ ఇంట్లో పడుకున్న బాలికను ఉదయం నిద్ర లేపడానికి ప్రయత్నించగా లేవలేదు,దీంతో అమ్మాయి తల్లిదండ్రులు పోచంపల్లిలోని హాస్పటల్ కు తీసుకువెళ్లగా మీరు ఏ ఆస్పత్రిలో చికిత్స చేయించారో అక్కడికి వెళ్ళమని తెలుపగా తిరిగి వారు వనస్థలిపురం హాస్పిటల్ కు వస్తుండగా దారిలోనే బాలిక మృతి చెందినట్లుగా వారు తెలిపారు.తమ కూతురు మృతికి తన్వి హాస్పటల్ యాజమాన్యం కారణమంటూ వారు ఆరోపించారు.ఈ విషయంపై ప్రజాజ్యోతి రిపోర్టర్ హాస్పటల్ నిర్వాహకులు ఇంద్ర నాయక్ ను వివరణ కోరగా ఇందులో తమ నిర్లక్ష్యం ఏమీ లేదని, బాలిక తల్లిదండ్రులు తాము కూలి పని చేసుకుని జీవిస్తామని తొందరగా మా గ్రామానికి వెళ్లిపోవాలని తెలపడంతో డిశ్చార్జి చేయడం జరిగిందన్నారు.వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మహేష్ మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఆయన తెలిపారు.

# విద్యార్థులు క్రమ శిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరాలి..!

- విద్యార్థులు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలి - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ - మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి





**నందిగామ, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** విద్యార్థులు బాగా కష్టపడి క్రమ శిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.

శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఉన్న హిప్పో క్యాంపస్ హై స్కూల్లో నేషనల్ యూత్ పార్లమెంటరీ స్కీం కార్యక్రమానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమికి దశ నుండి క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, ఇష్టమైన ఆటల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ లలిత, ప్రిన్సిపాల్ జయశ్రీ, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంగ నరసింహ, రాజగోపాల్, రమేష్, మాజీ ఎంపీటీసీలు కుమార్ గౌడ్, కొమ్ము కృష్ణ, నవపేట రవీందర్, శ్రీను నాయక్, రూపసింగ్, జ్ఞానేశ్వర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 21 సెప్టెంబర్ పుట్టినరోజు సందర్భంగా, అనాధ పిల్లలకు భోజనము, బట్టల పంపిణీ



**మోమిన్ పెట్ సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా సర్వే లాండ్స్ రికార్డ్స్ మాజీ అధ్యక్షులు, ప్రస్తుతం సెంట్రోల్ యూనియన్ లో పనిచేస్తున్న అరిగే సుధాకర్ పుట్టినరోజు సందర్భంగా గత 20 సంవత్సరా లుగా బట్టల పంపిణీ, వృద్ధురాన్లకు దుప్పట్ల పంపిణీ, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, మెడికల్ క్యాంపులు, నిర్వహిస్తున్నారు 2015 వ సంవత్సరంలో చేస్తున్న సేవా కార్యక్రమాలకు స్పందించి ఆస్ట్రేలియా యూనివర్సిటీ వాళ్లు గౌరవ డాక్టరేట్ ఇచ్చినారు, 2023 వ సంవత్సరంలో అంబేద్కర్ సేవా పురస్కారం హైదరాబాదు నందు తీసుకున్నారు వృత్తిరీత్యా సర్వే పనుల ద్వారా రైతులకు ప్రభుత్వానికి పని చేస్తూ సమయం దొరికినప్పుడల్లా ప్రజలకు సేవ చేస్తూ ఎన్నో అవార్డులు %వివివి% వచ్చినప్పటికీ పొంగిపోయి వెనుకడుగు వేయలేదు రాబోవు తరం వారికి సమాజ సేవలో ప్రజల పట్ల ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని దృఢ సంకల్పంతో ముందుకు సాగుతూ మార్గదర్శిగా ఉండాలని పుట్టినరోజు నాడు కొంతమందికైనా సహాయం చేయాలని ఈరోజు హైదరాబాద్ లోని ప్రముఖ బేతేని సొసైటీ లో గల అనాధ పిల్లలకు మంచి విందు భోజనం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా అరిగే సుధాకర్ మాట్లాడుతూ నా వెనుక ఉండి నాకు సహకరిస్తున్న కుటుంబ సభ్యులు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు

- విద్యార్థులకు, టై బెల్టులు అందజేసిన ఉపాధ్యాయు రాలు



**తాండూర్ సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** తాండూర్ మండలం మల్కాపూర్ ప్రాథమిక పాఠశాలలో శనివారం రోజు నూతనంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన గని కార్మిక సంఘం చైర్మన్ పండరి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యనాథ్, స్థానిక ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్ తో కలిసి గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం అదే పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న పరమేశ్వరి అనే ఉపాధ్యాయురాలు విద్యార్థులకు టై,బెల్టు, బ్యాచ్ లను విరాళంగా అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాబ్యా నాయక్ తెలిపారు. తదుపరి పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లి దండ్రుల సమావేశం నిర్వహించారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనంగా ఉన్న బతుకమ్మ సంబరాలను స్థానిక ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో గని కార్మిక సంఘం డైరెక్టర్ మౌలానా, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ షాహిదా బేగం,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వైద్యనాథ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పరమేశ్వరి, అంజమ్మ, చంద్రకాంత్, యూసుఫ్, గంగాధర్, భరత్ కుమార్, రవి కుమార్, మనీషా, గ్రామస్తులు బందెప్ప, కిష్టప్ప, రాష్ట్రపతి, విద్యార్థుల తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూర్‌లో బతుకమ్మ పండుగ సంబరాలు

**పరిగి, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** విద్యార్థినీ విద్యార్థులలో అంతర్గతంగా దాగి ఉన్న సృజనాత్మకతను, కళలను వెలికి తీయడానికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారని పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ తెలియజేశారు. శనివారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బతుకమ్మ పండుగ సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు మన పండగ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. పాఠశాలలో రంగురంగుల పూలచే బతుకమ్మలను పేర్చి తయారు చేసే పోటీలను నిర్వహించారు చక్కగా రంగురంగుల పూలచే బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో చక్కగా నృత్యాలు చేసిన వారికి మంచి ప్రతిభను కనబరిచిన విద్యార్థినిలకు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ అనిత బహుమతులు అందజేశారు. విద్యార్థినీ విద్యార్థులు ఆటపాటలతో సాయంత్రం బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ కృష్ణయ్య, ఎన్ నర్సింలు, రాజు, కవిత, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

# అంత్యక్రియల కోసం ఐదు వేల ఆర్థిక సహాయం



**తాండూరు సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** తాండూరు మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన మంటి నాగమ్మ అనే మహిళా అనారోగ్యం కారణంగా మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న బీ.ఆర్.ఎస్ పార్టీ తాండూరు మండల బీసి సెల్ అధ్యక్షుడు ఆర్.సి గౌడ్ మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం నాగమ్మ అంత్యక్రియల కోసం తన వంతుగా ఆర్థిక సహాయం రూ 5000 వేల రూపాయలు అందజేశారు. అర్సీ గౌడ్ తో పాటు మల్కాపూర్ గ్రామస్తులు, యువ నాయకులు, ఆర్.సీ గౌడ్ యువసేన సభ్యులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో నేడు నమో యువరన్

-వాల్పోస్టర్ ఆవిష్కరించిన బిజెపి నాయకులు



**తాండూర్ సెప్టెంబర్ 20 ప్రజాజ్యోతి :** తాండూరు పట్టణంలో నేడు బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే నమో యువ రన్ కార్యక్రమానికి యువత, భారీగా తరలిరావాలని తాండూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం మాట్లాడుతూ పట్టణ శివారులోని విలియామున్ చౌరస్తా నుంచి ఖాజాపూర్ బైపాస్ రోడ్డు వరకు నమో యువ రన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. దాంట్లో భాగంగా శనివారం రోజు అన్ని వాకర్స్ అసోసియేషన్స్, వాకింగ్ గ్రూప్స్ సభ్యులకు తెలియజేయడం జరిగిందన్నారు. ఇట్టి కార్యక్రమానికి విద్యార్థులు, యువత అందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఎఎస్ఐ రాజేషుని శ్రీనివాస్ ని సత్కరించిన ధర్మపురి ఆలయ చైర్మన్

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి**

పట్టణంగిత్యాల పట్టణంలోని స్పెషల్ బ్రాంచ్ పోలీస్ శాఖలో ఎ ఎస్ ఐ గా పనిచేస్తున్న రాజేశుని శ్రీనివాస్ కి ఇండియన్ పోలీస్ మెడల్ వచ్చిన సందర్భంగా



ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ చైర్మన్ జక్కు రవీందర్, జక్కు పద్మ మాజీ కౌన్సిలర్, ధర్మపురి ఆర్య వైశ్య నిత్యాన్న సత్రం కోశాధికారి జక్కు దేవేందర్ జక్కు శ్రీదేవి వారు రాజేషుని శ్రీనివాస్ దంపతులకు స్వామివారి చిత్ర పటాన్ని ప్రసాదం ఇచ్చి సత్కరించారు.

## కూరగాయల మార్కెట్ను సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని టవర్ సర్కిల్ లోని కూరగాయల మార్కెట్ మాంసం



మార్కెట్ సందర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి.మార్కెట్ తై బజారు చిట్టి కేవలం జగిత్యాల మార్కెట్ లోనే లేదు అన్నారు.కూరగాయలు అమ్మే రైతులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు.వెంటనే ఫోన్ లో అధికారులతో మాట్లాడి మార్కెట్ లో కూరగాయలు అమ్మే వారికి ఫ్యాన్స్ , లైట్స్ పలు సౌకర్యాలు కల్పించడం మన బాధ్యత అని అన్నారు.వెంటనే లైట్స్ ,ఫ్యాన్స్ సౌకర్యం కల్పించాలని అధికారులకు సూచించారు

## శరన్నవరాత్రుల ఆహ్వాన పత్రిక అందజేత

జగిత్యాల టౌన్,సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి

జగిత్యాల పట్టణంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ కి శ్రీ



భ్రమరాంబికా దేవి సేవా సమితి జగిత్యాల పట్టణం పుల్లూరి నారాయణ దాసు ఆశ్రమం లో ఏర్పాటు చేయనున్న శ్రీ భ్రమరాంబికా దేవి సేవా సమితి ఆధ్వర్యంలో ద్వితీయ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వాన పత్రికను మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి శ్రీ భ్రమరాంబికా దేవి సేవ సమితి సభ్యులు అందజేశారు.

## పాఠశాలకి ఐడి కార్డులు అందజేసిన ఖమ్మం వాస్తవ్యులు

కోనరావుపేట:సెప్టెంబర్.20(ప్రజా జ్యోతి)

కోనరావుపేట మండలం నిజామాబాదు ఉన్నత పాఠశాలకి ఖమ్మం వాస్తవ్యులు



ఎల్లారెడ్డిపేట డిగ్రీ లెక్చరర్ మలేంపటి సాంబశివరావు తన నాన్న కీర్తిశేషులు మలేంపటి గాంధీ పేరు మీదుగా పాఠశాలకి పది వేల విలువగల ఐడికార్డ్స్ విద్యార్థులకు అందజేయడం జరిగింది. వీరిని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు షాబుద్దీన్ మరియు గ్రామ పెద్దలు యువత అభినందించారు.

## లంప్ స్కిన్ వ్యాదికి చికత్స చేసిన 1962 సిబ్బంది

రాజన్న సిరిసిల్ల సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి )

మేకల రాజయ్య సిరిసిల్ల సాయినగర్ కి చెందిన అవు దూడకు లంపీ స్కిన్ ద వ్యాధి(ముద్ద చర్మ వ్యాది )రావడం తో 1962 కి కాల్ చేయగా తక్షణమే స్పందించిన సిబ్బంది ట్రీట్మెంట్ చేశారు ఇందులో 1962 పశు వైద్యశాల సిబ్బంది డాక్టర్ క వంశ టవం , మనీషా , పారవేట్ (వెటర్నరీ అసిస్టెంట్): కట్కూరి ప్రవీణ్ , డ్రైవర్ ధ్యాగం నరేష్ ,హెల్పర్ ధనవేని ప్రశాంత్ పాల్గొన్నారు



# బ్యాంకులు, ఏటిఎంల వద్ద పటిష్టమైన భద్రతా ప్రమాణాలు పాటించాలి

**జగిత్యాల టౌన్, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి**

జగిత్యాల జిల్లా ఎస్పీఅశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు శుక్రవారం రోజున జరిగిన పట్టణం పోలీస్ స్టేషన్ లో వివిధ బ్యాంకుల్లో పని చేస్తున్న బ్యాంకు అధికారులతో బ్యాంకుల, ఏటీఎం ల వద్ద భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాలు ఏర్పాటు, ఆర్థిక నేరాలు,గతంలో జరిగిన బ్యాంకు ఏటీఎం సంబందించిన నేరాల గురించి, భవిష్యత్తు లో తీసుకోవలసిన భద్రత ఏర్పాట్లు, తీసుకోవలసిన జాగ్రత్తలపై, తదితర అంశాలపై సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ బ్యాంకులు, ఏటీఎం ల వద్ద పాటించాల్సిన భద్రతా ప్రమాణాలు బ్యాంకుల వద్ద భద్రతా ప్రమాణాలు తూ.చ.తప్పకుండా పాటించాలని, ఏటీఎం కేంద్రాల వద్ద కచ్చితంగా గార్డును నియమించాలని సూచించారు. ప్రతి బ్యాంకు ఏటీఎం ల వద్ద నిరంతరం సెక్యూరిటీ గార్డు, సీసీ కెమెరాలు, అలారం సిస్టం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.దాదాపు బ్యాంకులు, ఏటీఎంలలో అధిక నాణ్యత లేని సీసీ కెమెరాలు ఉన్నాయని, చాలా



బ్యాంకుల వద్ద సెక్యూరిటీ గార్డులు లేరని ఈ సమావేశం అనంతరం అన్ని ఏటీఎం లలో, బ్యాంకులలో అలారం సిస్టమ్లతో పాటు సీసీ టీవీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. బ్యాంక్ ఏటీఎం ల వద్ద ఏదైనా అనుకోని సంఘటన జరిగిన సమయంలో సిబ్బంది ఎలా ప్రతిస్పందించాలో దాని పై ఉద్యోగులకు శిక్షణ ఇవ్వాలని సూచించారు. లోపలికి వచ్చే వ్యక్తులను తనిఖీ చేయడానికి గార్డు ను బ్యాంకు ప్రవేశ ద్వారం నియమించాలని సూచించారు. సెక్యూరిటీ గార్డును బ్యాంక్ లేదా సెక్యూరిటీ ఏజెన్సీ నియమించినప్పటికీ,అతని వ్యక్తిగత సమాచారం యొక్క పూర్తి రికార్డు, అతని ఫోటోతో పాటు, బ్యాంక్ వద్ద ఉంచాలని సూచించారు.కొత్తగా నియమితులైన వారు లేదా తాత్కాలిక ప్రాతిపదికన నియమించబడిన వారి పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
చాలా నేరాలలో నిందితులు సీసీటీవీ లపై స్ప్రే చేసి సీసీ టీవీలు పని చేకుండా చేసి దొంగాతలకు పాల్పడుతారు అదేవిధంగా డివిఆర్ లను దొంగిలించి నాశనం చేయడం చేస్తారు. కావున డివిఆర్ లను కనిపించేలాగా కాకుండా సీక్రెట్ ప్రాంతాలలో ఉంచాలని సూచించారు. ఏటీఎం లలో డబ్బులు ఫీల్లింగ్ సమయంలో స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే ఆ ప్రాంతంలోని బ్లూ క్లోట్స్, పెట్రో కార్ సిబ్బందిని అప్రమత్తం చేయడం జరుగుతుందన్నారు.ప్రతి బ్యాంకు అధికారులకు, సిబ్బందికి బ్యాంకు ఉన్న ప్రాంత పోలీస్ స్టేషన్ అధికారుల నెంబర్ లు తెలిసి ఉండాలి. హెల్ప్లైన్ పోలీస్ స్టేషన్ల సంప్రదింపు నంబర్లను బోల్డ్ అక్షరాలతో వ్రాసి బ్యాంకు లోపల తగిన ప్రదేశాలలో ఏర్పాటు చేయాలన్నారు.ఇప్పటివరకు, దొంగలు ఎక్కువగా బ్యాంకులు రోజు తెరిచినప్పుడు లేదా మూసివేయబడిన సమయంలో వారి భోజన విరామ సమయంలో కూడా లక్ష్యంగా చేసుకున్నారు. కాబట్టి ఈ సమయంలో సెక్యూరిటీ గార్డుతో పాటు బ్యాంకు ఉద్యోగులు మరింత అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా ప్రమాదకరమైన సంఘటన జరిగినప్పుడు డయల్ 100 కు ,స్థానిక పోలీస్ కి సమాచారం అందించాలని అన్నారు.బ్యాంకుల నుండి బంగారం ,డబ్బులు డ్రా చేసుకొని వెళ్ళే వాళ్ళను లక్ష్యంగా చేసుకుని, వారిని అనుసరించి దొంగతనలు చేస్తున్నారని వీటిని నివారించడానికి బ్యాంకు బయట వాహనాలు నిలిపే ప్రాంతాలలో కూడా సిసి కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. రాత్రి సమయం లో కూడా సెక్యూరిటీ గార్డ్స్ లను ఆకస్మికంగా వారి పనితీరు ను తనిఖీ చేయాలని బ్యాంకు మేనేజర్లకు సూచించారు.

## ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామానికి వైకుంఠ రథం బహుకరన

కోనరావుపేట:సెప్టెంబర్20.(ప్రజా జ్యోతి)

కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ వారు దాతల విరళాలతో వైకుంఠ రథం తాయారు చేయించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎవరు చనిపోయిన వైకుంఠ రథం ను వినియోగించు కోవచ్చు అన్నారు వైకుంఠ రథం తయారీకి మూడు లక్షల ఇరువై వేల రూపాయలు (320.000) ఖర్చు అయిందన్నారు
రథం కొరకు విరాళాలు గ్రామంలోని అన్ని కులసంఘాలు ప్రముఖులు ఇచ్చారన్నారు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు గ్రామస్తుల ఆధ్వర్యంలో వైకుంఠ రథం ను గ్రామపంచాయితీకి అప్పజెప్పారు.
ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి అభిలాష్ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు నీరటి సంజీవ్ ఉపాధ్యక్షులు సుంకరి లక్ష్మణ్ కార్యదర్శి చిట్యాల బాబు , అంభోజ లక్ష్మీనారాయణ , ఉప్పుల సారా దేవయ్య ససాల రాజు లక్ష్మయ్య కాకరకాయల మంజుల వంగాల ఎర్ర శ్రీనివాస్ కుంటెల్లి రాజయ్య ఉప్పుల ఆంజనేయులు , కాషవేణి మహేష్ బాధవేణి కనుకయ్య కచ్చకాయల మహేష్ , సోమిశెట్టి నాగరాజు దండు శ్రీనివాస్ కాదాసు ఆంజయ్య , దొబ్బల దేవయ్య , ఉప్పుల నర్సయ్య , దొబ్బల నరేష్ ఎరవెల్లి రాజయ్య , ఎగదండి మహిపాల్ మాసం దిలీప్ , ఎరవెల్లి సురేష్ ,కోరవేణి సుదర్శన్ , బంగారి ఎరవెల్లి దిలీప్ తదితరులు పాల్గొన్నారు

# సి ఎస్ ఆర్ నిధులతో మోడీ గిఫ్ట్

ముస్తాబాద్ సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి)

ప్రభుత్వ బడిలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా 20,000 సైకిళ్లు పంపిణీ లో భాగంగా నేడు రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం కేంద్రంలోని ఆవునూర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దూడం మనోహర్ చేతుల మీదుగా 62 సైకిల్ పంపిణీ చేశారు భారతీయ జనతా పార్టీ ముస్తాబాద్ మండల అధ్యక్షులు సౌల్ల క్రాంతి కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఎక్కువగా వుంటారు తమ ఇంటినుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారని. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుందని దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూళ్లోనే ఉండాల్సి వస్తుందని. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేసారని చెప్పారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఎంపీడీవో లాచ్చులు మరియు , ఏ ఏ పి చైర్మన్ ప్యారం అనితగారు మరియు ఉపాధ్యాయ బృందం సీనియర్ అధ్యాపకులు శారద పర్శారాములు,గణేష్ ,లక్ష్మీనారాయణ , మనోహర్ అనిల్ కుమార్ తల్లిదండ్రులు,జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి , జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్, మల్లారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా పొన్నాల సత్యం రెడ్డి,



మీసా శంకర్,మండల జిలేళ్ల మల్లేశం, మండల ఉపాధ్యక్షులు బెధుర ప్రశాంత్,చిట్నేని శ్రీనివాస్ రావు, బాధ నరేష్,బూత్ అధ్యక్షులు ప్రశాంతిరెడ్డి ,కాసరపు రవి , శక్తి కేంద్రం ఇంచార్జ్ నక్కల రాజు ,ఇర్రి బాలరెడ్డి , బద్దీ చెంద్రారెడ్డి, గణేష్ , మహేందర్ ,బుచ్చిరెడ్డి , లక్ష్మ రెడ్డి,రాకేష్,ఆంద్రపు శివ, ప్రవీణ్, మహేష్,విశ్వనాథ్ ,కాసరపు రజినీకాంత్, గంగడి శ్రీకాంత్, సాయి భాస్కర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

చొప్పదండి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):

చొప్పదండిలోని శ్రీ కృష్ణవేణి ఉన్నత పాఠశాలలో



శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పూలు సేకరించి బతుకమ్మను పేర్చారు. సాంప్రదాయ వస్త్రాలు ధరించి బతుకమ్మల చుట్టూ పాటలు పాడుతూ నృత్యాలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ 9 రోజుల బతుకమ్మ ఉత్సవాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ సాంబరాజు, ఇన్చార్జి మేడిశంబయ్య,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మ్యారేజ్ బ్యూరో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా దాసరి ధర్మేందర్

మంథని, సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):

తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా దాసరి ధర్మేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ ఆల్ మ్యారేజ్ బ్యూరోస్ అసోసియేషన్ రాష్ట్ర సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మంథని మండలం ఖానాపూర్ కు చెందిన దాసరి ధర్మేందర్ ను సభ్యులు ఐదోసారి రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధర్మేందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐదోసారి సారి అధ్యక్షునిగా అవకాశం కల్పించిన మ్యారేజ్ బ్యూరోస్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. మ్యారేజ్ బ్యూరోస్ సభ్యుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వపరంగా గుర్తింపు తీసుకువచ్చేందుకు తనవంతుగా కృషి చేస్తానని ధర్మేందర్ తెలిపారు.




## 12 కోట్ల విలువైన గంజాయి పట్టివేత

హైదరాబాద్,సెప్టెంబర్20(ప్రజాజ్యోతి):

రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో భారీగా ఖరీదైన హైడ్రోపోనిక్ గంజాయి పట్టుబడింది. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటలిజెన్స్ అధికారులు నిర్వహించిన సోదాల్లో మొత్తం 12 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దుబాయ్ నుండి భారత్కు వచ్చిన ఒక మహిళా ప్రయాణికురాలుపై అధికారులు అనుమానం వ్యక్తం చేసి తనిఖీలు నిర్వహించారు. చెక్ఇన్ లగేజీని పరిశీలించగా 6 కిలోల హైడ్రోపోనిక్ గంజాయి ఉన్నట్లు- గుర్తించారు. ఆ మహిళకు సంబంధించిన మిస్సింగ్ లగేజీలో కూడా మరో 6 కిలోల గంజాయి బయటపడింది.

## జై గౌడ జిల్లా అధ్యక్షుని కి కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సన్మానం

ఎల్లారెడ్డిపేట సెప్టెంబర్ 20( ప్రజా జ్యోతి)

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో శనివారం నూతనంగా ఎన్నికైన జై గౌడ జిల్లా అధ్యక్షులు పదేళ్ల లింగం గౌడ్ జిల్లా జై గౌడ ప్రధాన కార్యదర్శి గంటా వెంకటేష్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్



అధ్యక్షులు దొమ్మాట నరసయ్య మాట్లాడుతూ గీతా కార్మికుల వ్యక్తిగత సమస్యలను సామాజిక ,ఆర్థిక పరిస్థితులను ,అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని జై గౌడ అధ్యక్షులు లను కోరారు .ఎల్లారెడ్డిపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ,సిరిసిల్ల ఏజిపి కృష్ణ మాట్లాడుతూ ప్రజలను న్యాయపరంగా, సాంఘిక ,సామాజిక సమస్యల పట్ల చైతన్యులు చేయాలని కోరారు. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి వంగా గిరిధర్ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మండే శ్రీను ,నాయకులు బండారు బాల్రెడ్డి, చెట్నీ బాబు, పందిర్ల శ్రీనివాస్ గౌడ్, ఎడ్ల రాజ్ కుమార్ ,గంట బుచ్చయ్య గౌడ్, చిట్కూరు తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెల్లవారే దాకా ఆడబిడ్డల సంబరాలు

### – ముగిసిన బొడ్డెమ్మ పండగ వేడుకలు

మంథని సెప్టెంబర్ 20 (ప్రజాజ్యోతి):

మంథని పట్టణంలో బొడ్డెమ్మ పండగ సంబరాలు అంబరాన్ని అంటాయి. శుక్రవారం రాత్రి మొదలైన బొడ్డెమ్మ వేడుకలు



శనివారం తెల్లవారు జాము దాకా జరుపుకున్నారు. ఆడబిడ్డలు అంగరంగ వైభవంగా బొడ్డెమ్మ వేడుకలు నిర్వహించుకున్నారు. చిన్న పిల్లలతో మహిళలు సైతం బొడ్డెమ్మ సంబరాల పాల్గొని తెలంగాణ సాంస్కృతిని చాటి చెప్పారు.

## వెదురుగట్టలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

చొప్పదండి, సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి):

బతుకమ్మ అనగానేతెలంగాణ ప్రజలకు ప్రత్యేక మైన పెద్ద పండుగ. ప్రతి యెడు ఈ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా తొమ్మిది రోజుల పాటు



మహిళలు పెద్ద ఎత్తున జరుపుకుంటారు. ఇందులో భాగంగా చొప్పదండి మండలం వెదురుగట్ట ప్రభుత్వ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆదివారం నుండి ప్రభుత్వ విద్య సంస్థ లకు ప్రభుత్వం అధికారికంగా బతుకమ్మ పండుగ సెలవులు ప్రకటించిన విషయం తెలిసిందే. పాఠశాల విద్యార్థులు గునుగు, తంగేడు, బంతి చామంతి గుమ్మడి ఇలా తీరొక్క పూలతో బతుకమ్మ ను అందంగా పేర్చి అందులో గౌరమ్మ ను పెట్టి పాఠశాల ప్రాంగణం లో కులమత బేధాలు లేకుండా అందరు కలసి బతుకమ్మ వేడుకను ఆటపాటలతోజరుపుకున్నారుఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతి, ఉపాధ్యాయులు లక్ష్మణ చారి, ఎల్లయ్య, కల్పనదేవి, మధుసూదన్, వెంకటస్వామి, శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రెడ్డి, అనిత, మహేష్, భాగ్యలక్ష్మి లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్య తోనే ప్రభుత్వ కొలువులు మిస్ట్ ప్రిన్సిపాల్ చలసాని

సత్తుపల్లి సెప్టెంబర్20(ప్రజా జ్యోతి)

ప్రభుత్వ కొలువులు సాధించిన మిస్టు కళాశాల విద్యార్థులు.
స్థానిక మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2019-2023 కాలవ్యవధిలో బీటెక్ ఈ సీ ఈ విభాగంలో విద్యను అభ్యసించిన ఇద్దరు విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం కొలువలు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చలసాని.హరికృష్ణ శనివారం తెలిపారు.
వి.యం. బంజర గ్రామంలోని సోమ్లా నాయక్ తండాకు చెందిన కేలోతు. ఫనీల్ రైల్వే జూనియర్ ఇంజనీర్ గా చెన్నైలో ఉద్యోగం పొందినారు.
ఇతని తల్లిదండ్రులు కేలోతు బాలాజీ,భద్రమ్మ.
అదే విధంగా కల్లూరు మండలం బత్తులపల్లి గ్రామానికి చెందిన బానోతు.సాయిరాం కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బెల్ (భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ )లో ప్రోబి షనరీ ఇంజనీర్ బెంగళూరులో ఉద్యోగం పొందినారు.
ఇతని తల్లిదండ్రులు బానోతు బాలాజీ, ద్వాలి ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగాలు పొందిన



ఇద్దరు విద్యార్థులను కళాశాల యాజమాన్యం సన్మానించడం జరిగింది.
ఈ సందర్భంలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులు మాట్లాడుతూ మదర్ తెరిసా అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్రమశిక్షణతో కూడిన విద్యా బోధనతో పాటు అర్థమెటిక్, రీజనింగ్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ ను నేర్పించడం మరియు కళాశాల యాజమాన్యం, ప్రిన్సిపల్ గారు వెన్నంటియుండి అందించిన ప్రోత్సాహం ద్వారా మాకు ఈ విజయం సాధ్యమైనదని అన్నారు.
ఈ సందర్భంలో కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుతం కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులు పడే కష్టాన్ని గుర్తించి ఒక నిర్దిష్టమైన ప్రణాళికతో, క్రమశిక్షణతో నాలుగు సంవత్సరాల ఇంజనీరింగ్ విద్యను పూర్తి చేసుకుని ఉన్నత కొలువులను సాధించి కళాశాలకు, తల్లి,దండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తేవాలని ఆకాంక్షించారు.
ఈ కొలువులను సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చలసాని సాంబశివరావు, చైర్మన్ కంచర్ల సత్యనారాయణ , ఐ క్యు ఏ సి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. వి. రామచంద్ర రావు, ఈ సీ ఈ విభాగం అధిపతి డాక్టర్ ఉదయ్ కిరణ్ భార్గవ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు మరియు బోధనేతర సిబ్బంది అభినందించారు.

# అన్నం ఫౌండషన్ లో ఘనంగా బారసాల కార్యక్రమం

## ముఖ్య అతిథి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం మధ్యాహ్నం 12.30 గంటలకు అన్నం ఫౌండషన్ శ్రీనివాసరావు, సిబ్బంది ఆధ్వర్యంలో పండంటి బాబుకు పుట్టిన 21 రోజుల బారసాల హిందూ సాంప్రదాయం ప్రకారం జిల్లా మహిళా అధికారులు,స్వచ్ఛంద సంస్థల సమక్షంలో 'బారసాలా కార్యక్రమం' నిర్వహించగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.బి.కళావతి బాయి ముఖ్య అతిథిగా పాల్గొని ఆనందోత్సాహలను రెట్టింపు చేశారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో తేది ఆగస్టు 30 నాడు ఆదివాసీ మానసిక దివ్యాంగురాలు సాధారణ ప్రసవం ద్వారా పండంటి బాబుకు జన్మ నిచ్చిందని, బాబు 3 కిలోల బరువుతో పుట్టి ఆరోగ్యంగా వున్నాడని, హాస్పటల్ సూపరిండెంట్ డా.నరేందర్ మరియు సిబ్బంది దగ్గరగా వుండి ప్రత్యేక సేవలు అందించారని, నేను కూడా ప్రత్యేకంగా వెళ్లి చూసి సేవల్ని పర్యవేక్షణ చేశానని, పుట్టిన వెంటనే తల్లి పాలను పట్టించామని,పుట్టిన వెంటనే వేసే టీకాలు కూడా వేయించామని, అమ్మాయి తండ్రి,అన్నం ఫౌండషన్ శ్రీనివాసరావు మరియు సిబ్బంది ప్రసవం అయిన తల్లి, బాబుల పర్యవేక్షణ సరిగ్గా చేశారని, ఒక కుటుంబంగా అన్నం ఫౌండషన్ వాళ్లు నిలబడి తల్లీ చిన్నబాబు ల బాగోగులు చూస్తున్నారని, ఆమె కోసం ప్రత్యేకంగా ఒక రూంను ఏర్పాటుచేసి,ఆయాతో సేవలు చేయిస్తున్నారని, ఈ మానవతా కార్యంలో పాలు పంచుకున్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని, ప్రసవం అయిన తల్లీ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ, అలాగే బాబుకు టైం ప్రకారం పాలు తాగించి, అన్ని బాగోగులు చూసుకోవాలని, ఈ మానవతా కార్యంలో నా వంతు ఆర్థిక



సహాయాన్ని కూడా అందిస్తున్నానని, నాకు ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కల్పించిన అన్నం ఫౌండషన్ వారికి, స్వచ్ఛంద సేవా సంస్థల కి అభినందనలు తెలియజేస్తున్నానని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.

# దమ్మపేట యస్.బి.ఐ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం

## ప్రధాన మంత్రి భీమా పథకాలు,బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యత పై అవగాహన పెంపు

దమ్మపేట, సెప్టెంబర్ 20, (ప్రజాజ్యోతి):

దమ్మపేట యస్.బి.ఐ మేనేజర్ సైదులు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన కార్యక్రమం దమ్మపేట రైతు వేదిక వద్ద ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఆర్.బి.ఓ యఫ్.ఐ



మేనేజర్ భాను పద్మ శ్రీ హాజరయ్యారు.ఈ అవగాహన కార్యక్రమం లో యఫ్.ఐ మేనేజర్ భాను పద్మ శ్రీ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యత యొక్క ప్రాముఖ్యతను తెలియ జేసినారు.
ముఖ్యంగా ప్రధాన మంత్రి పథకాలు మరియు వాటి ప్రయోజనాలు గురించి వివరణ ఇవ్వడం జరిగింది. ఆర్థిక అవగాహన పెంచడంలో ఈ పథకాలు ఎంత ముఖ్యమో తెలియజేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు.
ఆర్థిక అక్షరాస్యత అవగాహన - ముఖ్య పథకాలు:
1. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన: ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోడీ 2014 ఆగస్టు 15న ప్రకటించిన "జన్ ధన్ యోజన" పథకాన్ని సమాజంలోని బలహీన వర్గాల వారికి బ్యాంకింగ్ సేవలను అందించడమే లక్ష్యంగా ప్రారంభించారు. ఈ పథకంతో, ప్రత్యేకంగా పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల మహిళలు, సన్నకారు, చిన్నకారు రైతులు, కూలీలు వంటి వర్గాలకు బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆర్థిక స్వావలంబనను పెంపొందించడం ముఖ్య ఉద్దేశం. ప్రతి కుటుంబానికి బ్యాంకు ఖాతా కల్పించడమే ఈ పథకంలో ప్రధాన లక్ష్యం.ఈ పథకంలో, ప్రతి కుటుంబానికి మగవారికి మరియు మహిళలకు రెండువిధాలుగా బ్యాంకు ఖాతాలు అందించడం జరుగుతుంది. బ్యాంకు శాఖల ద్వారా లేదా బ్యాంకుమిత్ర (బ్యాంకు వెలుపలగల వ్యాపార ప్రతినిధి) ద్వారా ఈ ఖాతాలు తెరవడం జరుగుతుంది.
2. ప్రధాన మంత్రి సురక్ష భీమ యోజన:ఈ పథకం ద్వారా కేవలం రూ. 20/- వార్షిక ప్రీమియం చెల్లించి, రెండు లక్షల రూపాయల ప్రమాద భీమా పొందవచ్చు. ఈ పథకం 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు వర్తిస్తుంది. భీమా సొమ్ము దుర్ఘటన, మరణం లేదా వైకల్యం సందర్భంలో వారిని ఆర్థికంగా సురక్షితంగా ఉంచుతుంది.ఈ పథకంలో ప్రీమియం ఆటో డెబిట్ ద్వారా సులభంగా చెల్లించబడుతుంది, ఇది ఖాతాదారులకు మరింత సౌకర్యాన్ని కల్పిస్తుంది.
3. ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమ





యోజన:ఈ పథకంలో, కేవలం రూ. 436/- వార్షిక ప్రీమియం చెల్లించి, రెండు లక్షల జీవిత భీమా పొందవచ్చు. 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గల బ్యాంకు ఖాతాదారులకు ఈ పథకం వర్తిస్తుంది.ఈ భీమా వారు మరణించిన తర్వాత వారి కుటుంబ సభ్యులకు లభిస్తుంది. ప్రీమియం మొత్తం కూడా ఆటో డెబిట్ ద్వారా చెల్లించబడుతుంది.
4. అటల్ పెన్షన్ యోజన: ఈ పథకంలో, వృద్ధాప్యంలో ఉండగల వ్యక్తులు మహిళలు, పురుషులు నెలసరి పెన్షన్ పొందగలుగుతారు.రూ.1000/- నుండి రూ.5000/- వరకు నిర్ణీత నెలవారీ పెన్షన్ అందించబడుతుంది. ఈ పథకం యొక్క ముఖ్య ప్రయోజనం తక్కువ పెట్టుబడిలో, అధిక ప్రయోజనాలు పొందడం.అటల్ పెన్షన్ యోజనలో పాల్గొనే వ్యక్తుల శ్రేయస్సు కోసం, వారి ఖాతా నుండి సులభంగా ఆటో డెబిట్ ద్వారా ప్రీమియం తీసుకోబడుతుంది.
ఈ అవగాహన కార్యక్రమం ద్వారా గ్రామీణ ప్రజలకు బ్యాంకింగ్ సేవల ప్రాముఖ్యత, భీమా పథకాల లాభాలు మరియు ఆర్థిక సాఫల్యం సాధనలో ఈ పథకాలు ఎంతగానో సహాయపడతాయో వివరించడం జరిగింది.ఈ కార్యక్రమం ప్రజలలో ఆర్థిక అవగాహన పెంచడానికి, ప్రజలను ఆర్థికంగా సాధికారులను చేయడానికి ఎంతో సహాయపడుతుంది.ఈ కార్యక్రమంలో వాలంటరీ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ సొసైటీ టీమ్, యస్ బి ఐ కియోస్క్ టీమ్, బెల్లంకొండ రామారావు, నర్స శ్రీ మరియు గ్రామ ప్రజలు పాల్గొని ఈ అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించారు.

# ఇసుక అక్రమ రవాణా నియంత్రణకు కఠిన చర్యలు

- రాష్ట్ర,జిల్లా సరిహద్దుల్లో 15 చెక్ పోస్టుల ఏర్పాటు నిరంతర పర్యవేక్షణ
- పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఆంధ్రప్రదేశ్ నుండి ఇసుక అక్రమ రవాణా నియంత్రించేందుకు జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.నిబంధనలు విరుద్ధంగా జరిగే ఇసుక రవాణాను



పూర్తిస్థాయిలో నిర్మూలించేందుకు ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ద్వారా పోలీస్,మైనింగ్,తదితర శాఖల సమన్వయంతో నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని అధికారులకు ఆదేశించారు.చెక్ పోస్టులలో సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఆంధ్ర నుంచి ఇసుక రవాణా చేసిన వాహనాలపై కేసులు నమోదు చేయడం,వాహనాలను జప్తు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాపై స్థానిక పోలీసుల పెట్రోలింగ్ తో పాటు స్పెషల్ బ్రాంచ్ అధికారుల నిరంతరం నిఘాతో పూర్తిస్థాయిలో సమాచారం సేకరించాలని సూచించారు.జిల్లా,రాష్ట్ర సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన 15 చెక్ పోస్టులలో సిబ్బంది 3 షిఫ్టులలో 24 గంటలు పనిచేస్తాయని పోలీస్ కమిషనర్ వివరించారు.

# టీకాలు మంచి ఆరోగ్యానికి భరోసా

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి. కళావతి బాయి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

శనివారం ఉదయం 11.00 గంటలకు ఖమ్మం అర్బన్ మంచుకొండ పి.హెచ్.సి. పరిధిలోని రస్తోగినగర్ ఆంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన సార్వత్రిక టీకాల కార్యక్రమం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి ఆకస్మికగా



లబ్ధిదారుల డ్యూ లిస్ట్ ను పరిశీలించి అర్హులైన పిల్లలు మరియు తల్లులు టీకాలు పొందుతున్నారా అనే అంశాన్ని సమీక్షించారు. అనంతరం పి.హెచ్.సి. వ్యాక్సిన్ రిఫ్రిజిరేటర్లను పరిశీలించారు. ఐస్ ప్యాక్స్ నాణ్యతను పరిశీలించి, టీకాలు భద్రంగా నిల్వ చేయబడుతున్నాయా అనే విషయంపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. సిబ్బంది టీకాలు ఇవ్వడంలో చూపుతున్న నైపుణ్యాన్ని గమనించారు. ఏ నెలలో ఏ యే టీకాలు పిల్లలకు ఇస్తున్నారో వాటి గురించి, తద్వారా ప్రాణాంతకమైన వ్యాధుల నుండి టీకాలు పిల్లల్ని ఎలా కాపాడుతున్నాయో, రోగ నిరోధక శక్తిని ఎలా పెంపొందిస్తున్నాయో అన్ని విషయాలను తల్లిదండ్రులకు తప్పక చెప్పాలని తెలియజేశారు.జిల్లాలో సమగ్ర టీకా కవరేజీ వంద శాతం కవర్ చేయాలనీ సూచించారు. సిబ్బంది సమయపాలన, క్రమశిక్షణతో పాటు రికార్డుల నిర్వహణ చురుగ్గా చేయాలనీ, సమాజంతో మమేకమై వైద్య ఆరోగ్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.

# విద్యాభివృద్ధికి జియావుద్దీన్ సేవలు చిరస్మరణీయం

## ఆల్ పెన్షనర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు బందు

భద్రాచలం టౌన్ ,సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:
ఏజెన్సీలో విద్యాభివృద్ధికి మరపురాని సేవలు అందించిన ఉపాధ్యాయ నాయకుడు ఎస్.డి. జియావుద్దీన్ అని ఆల్ పెన్షనర్ల సంఘం డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక పాత ఎల్ఐసి ఆఫీస్ ఎదురుగా ఉన్న ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కార్యాలయంలో నిర్వహించిన జియావుద్దీన్ సంస్మరణ సభలో ఆయన పాల్గొని ముందుగా జియావుద్దీన్ చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో



ఆయన మాట్లాడుతూ జియావుద్దీన్ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతాల్లో విద్యారంగ అభివృద్ధికి నిరంతరం పోరాటం చేసిన నాయకుడని పేర్కొన్నారు. కొత్తూరు నారాయణపురం ఆశ్రమ పాఠశాలలో పనిచేసే రోజులలో విద్యార్థులకు ఆటస్థలం లేకపోవడం గమనించి గ్రామస్తులు, ఉపాధ్యాయుల నుంచి చందాలు సేకరించి అర ఎకరం పొలాన్ని కొనుగోలు చేసి పాఠశాలకు అందజేయడం ఆయన సేవలోని విశిష్టత అని గుర్తు చేశారు. ఆ స్థలమే తరువాత ఆశ్రమ హైస్కూల్‌గా అభివృద్ధి చెందిందని వివరించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో యూటీఎఫ్ కార్యకలాపాల లోనూ జియావుద్దీన్ కీలక పాత్ర పోషించి విద్యా రంగానికి ఆదర్శప్రాయమైన సేవలు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిరెడ్డి రామ్మోహనరావు, డి. కృష్ణమూర్తి, చంద్ర సుబ్బయ్య చౌదరి, ఎస్. రాజబాబు, టి. శివప్రసాద్, విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీల్లో పోషణ మాసోత్సవాలు

టేకులపల్లి,సెప్టెంబర్20,ప్రజాజ్యోతి: పోషణ మహోత్సవాలు గంగారం సెక్టర్ పరిధిలోని కిష్టారం జిపి లెవెల్ కార్యక్రమాన్ని సూపర్వైజర్ జి.లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి అని వారు అన్నారు. గర్భిణులు, బాలింతలు, పిల్లల ఎదుగుదల కోసం ప్రభుత్వం కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందిస్తోంది. అయినప్పటికీ క్షేత్రస్థాయిలో రక్తహీనత, బరువు లోపాలు బయటపడుతూనే ఉన్నాయి. వీటికి చెక్‌పెట్టి, పోషకాహారంపై అవగాహన కల్పించేందుకు మహిళా,శిశు సంక్షేమ శాఖ సెప్టెంబరు నెలను పోషణ మాసోత్సవంగా నిర్వహిస్తోంది అని వారు అన్నారు. ఫ్రీ స్కూల్ కార్యక్రమాన్ని వివరిస్తూ గ్రామంలోని చిన్నపిల్లలను అంగన్వాడి సెంటర్ కు పంపించాలని వారన్నారు. ప్రీస్కూల్లో పిల్లలను చక్కగా చూసుకొని, చదువులో ఆది నుంచి పునాదులు వేసే విధంగా తీర్చిదిద్దుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మానస, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్స్, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్దారుల పెంపు నిర్లక్ష్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోవాల్సిందే

భద్రాచలం టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:
చేయూత పింఛన్దారుల పెన్షన్ పెంపుపై కాంగ్రెస్ ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తే నేలకూలుతుందని ఎమ్మార్పీఎస్ భద్రాచలం మండల అధ్యక్షుడు బొక్క వినేష్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. శనివారం భద్రాచలం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. తొలుత గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేయగా, స్పందించిన ఆయన ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.
అనంతరం జరిగిన సభలో బొక్క వినేష్ మాట్లాడుతూ ఎన్నికల ముందు చేయూత పింఛన్ పెంపును హామీ ఇచ్చి ఇప్పుడు మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పింఛన్దారులను ఆదుకోవడం బదులు వంచించటం నేరమని వ్యాఖ్యానించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పింఛన్ పెంపు జరగకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు తప్పవని, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో పోరాట జ్వాలలు రగులుతాయని స్పష్టం చేశారు. పింఛన్దారుల జీవన విధానం అరణ్యరోదనగా మారిందని, ప్రభుత్వం పట్టించుకోకపోతే కాంగ్రెస్ పాలన ప్రజల కళ్ల ముందే కూలిపోవడం ఖాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ మహిళా సమాఖ్య



మండల అధ్యక్షురాలు గుండే సుహాసిని మాదిగ, మంద నవీన్ మాదిగ, తిప్పనపల్లి సమత మాదిగ, సముద్రాల బుజ్జి మాదిగ, షేక్ బేగం, ఆదిలక్ష్మి, చేయూత పింఛన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు భవిష్యత్తు కోసం లక్ష్యంతో చదవాలి ఎమ్మెల్యే రాగమయి

### ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ యూనిఫాం పంపిణీ

### బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే

సత్తుపల్లి సెప్టెంబర్20(ప్రజా జ్యోతి)
బంగారు భవిష్యత్తు కోసం విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకునే విధంగా ప్రతి ఒక్కరు ఉండాలని,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పట్టణంలోని శ్రీ బండి శోభనాచలం జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే





వేడుకలను శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శాసన సభ్యురాలు విశిష్ట అతిథిగా హాజరైనారు. విద్యార్థులకు ఆశా స్వచ్ఛంద సంస్థ ద్వారానోటు పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు. అనంతరం బతుకమ్మ వేడుకలను ఏర్పాటు చేయగా, విద్యార్థులు అధ్యాపకులతో కలిపి బతుకమ్మ వేడుకలను పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో, చదువుకోవాలని, చెడును పూర్తిగా వదిలి వేసి,బంగారు భవిష్యత్తు కోసం చదివి స్థిరపడాలని, మీకు అండగా ప్రిన్సిపల్,శాసనసభ్యురాలు నేను ఉన్నానని అధైర్య పడవద్దు,ప్రతి ఒక్కరికి సహాయం చేసే బాధ్యత నాదేనని,విద్యార్థులకు అభయమిచ్చారు. ఇప్పుడే గోల్ పెట్టుకుంటేనే భవిష్యత్తు బాగుంటుందని, లేదంటే జీవితాంతం కూలి పనులు చేసుకుని భార్య, పిల్లలను పోషించే పరిస్థితి వస్తుందని, చెడు వ్యసనాలకు పోయి జీవితాన్నే అంధకారంలోకి తీసుకెళ్లవద్దు అని, తాత్కాలికమైన సంతోషాలను వదిలివేయాలని, ఉద్యోగ సంపాదిస్తే తల్లిదండ్రులకు, సమాజానికి,కళాశాలకు మంచి పేరు వస్తుందని, ప్రస్తుతం ఉన్న రోజులు చాలా చెడ్డ రోజులు, విద్యార్థుల జీవితాలు పాడు అవ్వాలి అంటే క్షణాలలో పాడవుతాయి, ప్రతి ఒక్కరు భవిష్యత్తుపై ఆలోచన పెట్టుకొని జీవితంలో స్థిరపడాలి అని విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంగన్వాడిలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

కల్లూరు సెప్టెంబర్20(ప్రజా జ్యోతి):
సంస్కృతి, సాంప్రదాయాన్ని తెలియజేసే విధంగా అంగన్వాడీ కేంద్రాల్లో



బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నామని కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి శనివారం అన్నారు. కల్లూరు 5 అంగన్వాడి కేంద్రంలో టీచర్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సంధ్యారాణి మాట్లాడుతూ అన్ని పండగలకు భగవంతుని పువ్వులతో పూజిస్తామని , పువ్వుల్ని ఆరాధించే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేస్తున్నామని, సంస్కృతి సాంప్రదాయాలు తెలియజేసే విధంగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. చిన్నారులు తల్లులతో సహకారంతో బతుకమ్మలు అలంకరించి ఆటపాటతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి చిన్నారులు ఉన్నారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో బతుకమ్మ సంబరాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్ళగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి .ఈ కార్యక్రమంలో పిల్లలందరూ సాంప్రదాయ దుస్తులను ధరించి,చక్కగా పూల తోటి బతుకమ్మను పేర్చి అమ్మవారికి పూజ చేసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ కోలాటం వేస్తూ ఆనందంతో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు .తెలంగాణ పండుగైన బతుకమ్మ పండుగ విశిష్టతను ఉపాధ్యాయులు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీ విద్య , ఏ.జి.ఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ , డీన్ ఉమా, ప్రైమరీ కోఆర్డినేటర్ పార్వతీ ,పిపిటి కోఆర్డినేటర్ గౌతమి , ప్రైమరీ ఇన్చార్జి రేణుక ,పిపిటి ఇంచార్జి గీత మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# డాక్టర్ కావాలనే కళ నెరవేరుతోంది

## ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు .. ప్రియా ఏంజెల్ కు అభినందనల వెల్లువ

మహబూబ్ నగర్ సెప్టెంబర్ 20 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )



చిన్ననాటి నుంచి డాక్టర్ కావాలనే కళ ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభం కానుందని తెలంగాణ రాష్ట్ర మెడికల్ కాలేజ్ వికారాబాద్ లో ఏ కేటగిరి సీటు సాధించిన ప్రియా ఏంజెల్ సంతోషం వ్యక్తం చేస్తుంది. నీట్ పరీక్ష కోసం కష్టపడి, చదివిన కష్టానికి ఫలితం దక్కిందని అన్నారు. కల్వకుర్తి మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్, కాలేజ్ విద్యార్థిని గవర్నమెంటు మెడికల్ సీటు వచ్చిందని చెప్పారు. మహబూబ్ నగర్ జిల్లా మిడ్జిల్ మండల కేంద్రానికి చెందిన ప్రియా ఏంజెల్ అరుదైన విజయం సాధించటం పట్ల గద్వాల్ అడిషనల్ కలెక్టర్ వి లక్ష్మీనారాయణ తో పాటు పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు. కల్వకుర్తి మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజ్‌లో విద్యనభ్యసించిన ఆమె, జాతీయస్థాయి నీట్ పరీక్షలో ప్రతిభ కనబర్చి ఎంబిబిఎస్ గవర్నమెంట్ సీటు సాధించింది. కుటుంబ సభ్యుల ప్రోత్సాహమే విజయానికి బాట పడిందని ఆమె తెలిపారు. ప్రియా ఏంజెల్ తండ్రి శామ్యూల్ సుందర్ చారి (జర్నలిస్ట్), తల్లి పార్వతి ప్రసన్న చిన్ననాటి నుంచే వైద్యురాలిగా మారి పేదలకు సేవ చేయాలనే సంకల్పంతో చదువుకున్న ప్రియకు తల్లిదండ్రుల ప్రోత్సాహం, మార్గనిర్దేశం ప్రధానంగా బలమయ్యాయి.

### ప్రియా ఏంజెల్ సంకల్పం:

“నా కల వైద్యరంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పేదలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యం అందించడం. నా విజయానికి కారణమైన నా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్కూల్



యాజమాన్యానికి కృతజ్ఞతలు” అని ప్రియా ఏంజెల్ భావోద్వేగంతో తెలిపారు.

### అభినందనలు వెల్లువ..

ప్రియా ఏంజెల్ సాధించిన విజయంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు, సహవిద్యార్థులు, ప్రజా ప్రతినిదులు నాయకులు స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.“ప్రియా మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షిస్తు అందరూ అభినందనలు తెలిపారు.

### విజయ రహస్యం - ప్రియా ఏంజెల్

చిన్ననాటి నుంచే వైద్యురాలిగా మారాలి అన్న సంకల్పం తల్లిదండ్రుల నిరంతర ప్రోత్సాహం, మార్గనిర్దేశం, కల్వకుర్తి మైనారిటి రెసిడెన్షియల్ స్కూల్ , కాలేజ్లో బలమైన విద్యా పునాది పడింది. క్రమశిక్షణ, కష్టపడి చదవడం, సమయపాలన గురువుల మార్గదర్శకత్వం, ఆత్మవిశ్వాసం విజయానికి మూలాలు,1 5వ ఎస్టి



మేరీస్, 6 నుంచి 12 వరకు మైనారిటీ రెసిడెన్షియల్ కల్వకుర్తిలో విద్యాభ్యాసం చేశారు అదేవిదంగా జహీరాబాద్ లో నీ కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్లోస్ లో ఇంటర్ చదివింది, 2025 నీట్ ఫలితాల్లో 235043 ఆల్ ఇండియా ర్యాంకు వచ్చింది.

## పౌష్టికాహారం తోనే తల్లి బిడ్డల ఆరోగ్య పరిపూర్ణం ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి సెప్టెంబర్20(ప్రజా జ్యోతి)
పౌష్టికాహారంతోనే తల్లి బిడ్డల ఆరోగ్య పరిపూర్ణం గా ఉంటుందని సత్తుపల్లి



శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం పోషణ మాస కార్యక్రమంను మండల పరిధిలోని కొత్తూరు గ్రామంలో గల రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా శాసన సభ్యురాలు హాజరైనారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. గర్భిణీ స్త్రీలకు,చిన్నారులకు అన్నప్రాసన చేసినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ దగ్గర నుంచి పౌష్టికాహారం తీసుకోవడం వలన తల్లి బిడ్డల ఆరోగ్యం క్షేమంగా ఉంటుందని, ఐసిడిఎస్ ద్వారా వారికి పౌష్టికాహారం అందుతుందని, షామ్,మామ్ పిల్లల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని అన్నారు. ఎత్తుకు తగ్గ బరువు, వారికి అందించే ఆహారం ద్వారా ఎంతో



అభివృద్ధి చెందుతున్నారని, అంగన్వాడీల ద్వారా పిల్లలకు ఆయాలు టీచర్లు తల్లివలె వ్యవహరిస్తూ, వారి ఆలనా పాలనా చూసుకోవడం అభినందనీయమని అన్నారు. అంగన్వాడీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రకాల వంటలను పరిశీలించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న వంటకాలు తయారు చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అనేక సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నారని,రాష్ట్ర అభివృద్ధి ప్రధాన ధ్యేయంగా పరిపాలన అందిస్తున్నారని అన్నారు. అనంతరం బతుకమ్మ సంబరాలను ఏర్పాటు చేయగా వారితో సంబరాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు,సిడిపిఓ మెహర్రోన్నిసా బేగం, సూపర్వైజర్లు మహాలక్ష్మి,గంగా జలం,భవాని, వసంత,సుజాత,రజిని, రమాదేవి,కమల,వైద్యులు డాక్టర్ నరసింహారావు,హెల్త్ సూపర్వైజర్ శారా రాణి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, ఆయాలు,చిన్నారులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## కవిత కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :
విద్యార్థుల జీవితంలో డిగ్రీ దశ అత్యంత కీలకమని ఈ దశలోనే విద్యార్థులు తమ జీవితాన్ని నిర్మించుకోవాలని కవిత కళాశాలల






కరస్పాండెంట్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ పేర్కొన్నారు.నగరంలోని స్థానిక గట్టయ్య సెంటర్ ఉపేంద్ర నగర్ లో గల కవిత డిగ్రీ మరియు పీజీ కళాశాలలో ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘనంగా ఫ్రెషర్స్ దేని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధి కల్పన అధికారి కొండపల్లి శ్రీరామ్ విద్యార్థులకు జీవితంలో ఎలాంటి ఆటుపోట్లు ఎదురైనా ధైర్యంగా ముందుకు సాగాలని మరియు ఖచ్చితమైన ప్రణాళిక సమయస్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కవిత డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే తమ నైపుణ్యాలను మరింతగా మెరుగుపరుచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో కవిత కళాశాల చైర్మన్ యాలముడి రవీందర్ , కవిత కళాశాల కోశాధికారి బుచ్చి రామయ్య, కవిత పిజి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పారుపల్లి రోజా రాణి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీసా ధరలు విపరీతంగా పెంపు

మొదటిపేజీ తరువాయి..

సందర్భంగా ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్ అని ఖర్గే అభివర్ణించారు. 'మీరందుకున్న రిటర్న్ గిఫ్టలతో భారతీయులు బాధపడుతున్నారు. మీ అబ్కి బార్ ట్రంప్ సర్కార్ ప్రభుత్వం నుండి ట్రంప్ ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్. హెచ్ 1- బి వీసా లక్ష డాలర్ల పెంపు వల్ల భారతీయ టెక్ కార్మికులను తీవ్రంగా దెబ్బతీసింది. అమెరికాలో హెచ్ -1బి వీసా హోల్డర్లలో 70 శాతం మంది భారతీయులే' అని ఖర్గే శనివారం తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. భారత జాతీయ ప్రయోజనాలే అత్యున్నతమైనవి. బేర్ హగ్స్, హలో నినాదాలు, మోడీ.. మోడీ అని జపించేలా చేయడం విదేశాంగ విధానం కాదు. విదేశాంగ విధానం అంటే.. మన జాతీయ ప్రయోజనాలను కాపాడడం. భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచడం. జ్ఞానం, సమతుల్యతతో స్నేహాలను నడిపించడం. దీనిని మన దీర్ఘకాలిక స్థితిని దెబ్బతీసే ప్రమాదం ఉన్న ఉపరితల ధైర్యసాహసాలకు తగ్గించలేము' అని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. పెహల్గామ్ దాడి సందర్భంగా భారత్ తలపెట్టిన ఆపరేషన్ సింధూర్ సమయంలో.. భారత్ - పాకిస్తాన్‌ల మధ్య యుద్ధాన్ని తానే ఆపినట్లు- ట్రంప్ పదేపదే చెబుతున్నారు. భారత్ ఎగుమతులపై 50 శాతం సుంకాలు విధించారు. దీంతో దాదాపు పది రంగాల్లో భారత్ 2.17 లక్షల కోట్ల డాలర్లు నష్టపోయినట్లు- అంచనా వేయబడిందని ఖర్గే పోస్టులో పేర్కొన్నారు. భారతీయ అవుట్‌సోర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకుని చాబహార్ పోర్టు మినహాయింపు ఎత్తివేయడతో మన వ్యూహాత్మక ప్రయోజనాలకు నష్టం వాటిల్లింది. భారతీయ వస్తువులపై వందశాతం సుంకం విధించాలని ఇయు ఇచ్చిన పిలుపు కూడా అంతే అని ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.

## కేజీబీవీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.

కారేపల్లి సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో గల కస్తూర్బా గాంధీ మహిళ కళాశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఎస్ ఓ ఝాన్సీ సౌజన్య




ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తరగతుల వారీగా విద్యార్థులు రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ ను త్యాలు చేస్తూ బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయలక్ష్మి, ఝాన్సీ, అన్నపూర్ణ, విజయ, మమత, కవిత, స్వాతి, సుల్తానా, శ్రీలత, కృష్ణవేణి, వసంత, సమీనా, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967